జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 06 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 241 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:12 AM , సూర్యాస్తమయం : 05:53 PM. దిన ఆనందాది యోగము : గదా యోగము , ఫలితము: కార్య నాశనము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## బీహార్‌లో నేడు తొలిదశ పోలింగ్

**భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం**

**18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో తొలిదశ ఓటింగ్**

**ఉదయం 7నుంచి సాయంత్రి 6 వరకు పోలింగ్**

పాట్నా,నవంబర్5(ప్రజాజ్యోతి): బిహార్ అసెంబ్లీ ఎన్నికల సమరం కీలక ఘట్టానికి చేరుకుంది. నేటి తొలివడత పోలింగ్‌కు ఇసి పక్కాగా ఏర్పాట్లు చేసింది. ఎన్నికల సిబ్బంది

మిగతా1 2లో..

## బండి సంయ్ మరో సంచలన నిర్ణయం

**ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ సూల్ పిల్లలకు అండ**

**టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లించాలని నిర్ణయం**

**ఆయా జిల్లా కలెక్టర్లకు లేఖ ద్వారా వెల్లడి**

కరీంనగర్,నవంబర్5(ప్రజాజ్యోతి): కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ

మిగతా 2లో..

# కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మరింతగా అభివృద్ధి

## అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ఎందుకు నొప్పి

**కాంగ్రెస్ అంటే ముస్లింలు..ముస్లింలు అంటే కాంగ్రెస్**

**మైఆనర్టీల మద్దతుతోనే తాను కొడంగల్‌లో గెలిచా**

**జూబ్లీహిల్స్‌లో మరోమారు సీఎం రేవంత్ ప్రచారం**

**బీజేపీలో త్వరలోనే బీఆర్ఎస్ విలీనం**

**ఈ రెండు పార్టీలు ఒక్కటే అని రుజువయ్యింది**

**గత పార్లమెంట్ ఎన్నికల్లో వీరి బంధం బట్టబయలు**

**మైనార్టీలకు కాంగ్రెస్ అండగా ఉంటుందన్న సీఎం**

**రేవంత్‌తో భేటీ అయిన క్రైస్తవ సంఘాల నేతలు**





హైదరాబాద్,నవంబర్5(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేస్తాం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రూ.400 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నాం. నాలుగు వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తాం అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా షేక్‌పేట్‌లో బుధవారం సాయంత్రం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. భారత రాష్ట్ర సమితి పేరుతో భాజపా ఓట్లు అడుగుతోందని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ ఎందుకు కట్టకూడదో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే మిగతా 2లో..

## డొనాల్డ్ ట్రంప్ పార్టీకి గట్టి షాక్

**న్యూయార్క్ మేయర్‌గా జోహ్రాన్ మమ్దానీ**

**వర్జీనియాలో లెఫ్టినెంట్ గవర్నర్‌గా గజాలా హాష్మీ**

**న్యూయార్క్, వర్జీనియా మేయర్లుగా డెమోక్రటిక్ అభ్యర్థులు**

**ఇద్దరూ భారతీయ మూలాలు ఉన్న వ్యక్తులే..**



న్యూయార్క్,నవంబర్5(ప్రజాజ్యోతి): అమెరికాలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. అగ్రరాజ్యం అమెరికాలో పలు పదవులకు జరిగిన ఎన్నికల్లో భారతతి సంతతికి చెందిన వ్యక్తులు, డెమోక్రాట్లు తమ హవా కొనసాగించారు. యూఎస్ ఆర్థిక రాజధాని న్యూయార్క్, వర్జీనియాలో జరిగిన తాజా ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థులు, భారత సంతతికి చెందిన వ్యక్తులు విజయం సాధించారు.న్యూయార్క్ మేయర్ ఎన్నికల్లో భారత సంతతికి చెందిన జోహ్రాన్ మమ్దానీ విజయం సాధించారు. ఈ ఘనత సాధించిన తొలి ముస్లిం, భారత సంతతి, ఆఫ్రికన్ సంతతికి చెందిన తొలి మేయర్‌గా ఆయన రికార్డు సృష్టించారు. 34 ఏండ్ల మమ్దానీ జూన్‌లో జరిగిన డెమోక్రాటిక్ ప్రైమరీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి మేయర్ మిగతా 12లో..

## బాటిల్ ధర 100 రూపాయలా!?

**మినిమం టికెట్ ధర 200రూ. పైనే..**

**కాఫీ ధర 700 రూపాయలు ఉంటోంది**

**ఇలా అయితే థియేటర్ల మూతతప్పదు**

**మల్టీప్లెక్సుల్లో మండుతున్న ధరలు**

**మల్టీప్లెక్స్‌లపై సుప్రీంకోర్టు ఆగ్రహం**



న్యూఢిల్లీ,నవంబర్5 (ప్రజాజ్యోతి): దేశంలోసింగిల్ స్క్రీన్ థియేటర్లు బాగా తగ్గిపోయాయి. మల్టీప్లెక్స్‌ల హవా నడుస్తోంది. అయితే, టికెట్ రేట్ల దగ్గరి నుంచి తినే వస్తువుల వరకు మల్టీప్లెక్స్‌లో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మినిమం టికెట్ ధర 200 రూపాయలు పైనే ఉంటోంది. కొన్ని మల్టీప్లెక్స్‌లలో వాటర్ బాటిల్ ధర 100 రూపాయలు..

మిగతా 12లో..



## మహిళా క్రికెట్ జట్టుకు మోడీ ఆతిథ్యం

న్యూఢిల్లీ,నవంబర్5(ప్రజాజ్యోతి): మహిళల వన్డే ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత క్రికెట్ జట్టును ప్రధాని మోడీ అభినందించారు. మీరు భారత పతాకను ఎగరేసారని ప్రశంసలు కురిపించారు. అసమాన ప్రతిభను పరదర్శించారని ప్రశంసించారు. బుధవారం ప్రధాని నరేంద్ర మోదీని మహిళా క్రికెట్ జట్టు కలిసింది. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో టీమ్ఇండియాకు మోదీ ఆతిథ్యం ఇచ్చారు. కెప్టెన్ మిగతా 2లో..

## ఫీజు బకాయిలు చెల్లించాల్సిందే

**8న కళాశాలల అధ్యాపకులతో సభ**

**ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య వెల్లడి**

హైదరాబాద్,నవంబర్5 (ప్రజాజ్యోతి): ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించే వరకు తమ ఆందోళన క ఒనసాగుతుందని ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య వెల్లడించింది. బకాయిలు చెల్లించకుండా బెదరింపులకు దిగడం మిగతా 2లో..

## కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదు

ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కిషన్ రెడ్డి



హైదరాబాద్,నవంబర్5(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి కాంగ్రెస్ ఏం చేస్తుందో చెప్పకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రెండేళ్లలో ఏం చెప్పారో.. ఏం జరిగిందో ప్రజలకు తెలిసిపోయిందని, కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్తితి లేదన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా మిగతా 2లో..

## దమ్ముంటే అభివృద్ధిపై చర్చిద్దాం

ఎవరి హయాంలో ఏం చేశామో వివరిద్దాం

సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్



హైదరాబాద్,నవంబరు5 (ప్రజాజ్యోతి): హైదరాబాద్ అభివృద్ధి పై తనతో చర్చకు రావాలని సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ సవాల్ విసిరారు. హైదరాబాద్ అభివృద్ధి ఎవరి హయాంలో ఏం జరిగిందో వివరిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీ, సచివాలయం, గాంధీ భవన్ ఎక్కడైనా సరే.. రేవంత్‌తో చర్చకు రెడీ అని మిగతా 2లో..

## పోక్సో కోర్టు సంచలన తీర్పు

**మైనార్ బాలికపై పదేపదే అత్యాచారం**

**నిందితుడికి సహకరించిన బాలిక తల్లి**

**ఇద్దిరికి 180ఏళ్ల జైలుశిక్ష విధింపు**

తిరువనంతపురం, నవంబర్5(ప్రజాజ్యోతి): కేరళలోని మంజేరిలోని ప్రత్యేక లైంగిక నేరాల నుంచి బాలల పరిరక్షణ కోర్టు సంచలన

మిగతా 2లో..




# సంపాదకీయం

## అభినందనలు కాదు...ప్రోత్సాహం అందించండి !

మనదేశంలో క్రీడల్లో గెలిచాకనే అభినందనలు, ప్రశంసలు వెల్లువెత్తుతాయి. కానీ ఆడుకోవడానికి పాఠశాల స్థాయిలో లేదా కాలేజీ స్థాయిలో ప్రోత్సాహం మాత్రం అంతంత మాత్రమే. ఏ ప్రభుత్వం వచ్చినా క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యం అంటుందే తప్ప..ఆచరించి చూపడం లేదు. ఈ విధానం మారలి. క్రీడలకు ప్రత్యేక పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయాలి. ఆర్థికంగా వారికి అండగా నిలవాలి. క్రీడ ఏదైనా నేర్చుకునేం దుకు అవసరమైన వసతులు కల్పించాలి. అప్పుడే భారత్ ప్రపంచస్థాయిలో సగర్వంగా నిలబడగలుగు తుంది. క్రీడాకరులు అందుకు సిద్దంగా ఉన్నారు. ఇటీవలి మహిళా క్రికెట్ కప్ విజేతల ప్రయాణమే ఇందుకు ఉదాహరణ. ఇందులో ఆడిన వారంతా దేశం కోసం చెమటోడ్చారు. తాము పడ్డ కష్టాన్ని మరచిపోయి, దేశ కీర్తిపతాకను రెపరెపలాడించారు. ఈ క్రమంలో ఐదు దశాబ్దాల కలను భారత మహిళలు సాకారం చేశారు. ఆకాశమే హద్దుగా అద్భుత ప్రదర్శనతో హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలోని అమ్మాయిల జట్టు ప్రపంచకప్ ఛాంపియన్‌గా నిలిచింది. అడ్డంకులన్నీ అధిగమించి, బలమైన దక్షిణాఫ్రికా జట్టును 52 పరుగులతో ఓడించడం ద్వారా భారత క్రికెట్ చరిత్రలో సువర్ణాధ్యాయాన్ని లిఖించింది. దీంతో దేశం గర్వించింది. అయితే దీని వెనక ఒక్కో అమ్మాయి వ్యథాభరిత జీవితం ఉంది. క్రికెట్‌లో తాము రాణించడానికి వ్యక్తిగతం గా ఎంతో శ్రమించారు. ఎన్నో ఆర్థిక ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. 1973లో మనదేశంలో మహిళా క్రికెట్ సంఘం ఏర్పడిన తర్వాత అంతర్జాతీయ పోటీల్లో భారత మహిళల ప్రస్థానం మొదలైంది. తొలితరం క్రికెటర్లు సొంత బ్యాటు, కిట్టు లేకపోయినా, జనరల్ బోగీల్లో ప్రయాణిస్తూ సొంత డబ్బులపైనో, చందాల పైనో ఆధారపడి దేశం తరపున ఆడారు. ఆ తరువాత స్పాన్సర్లు ముందుకు రావడం, 2005లో బిసిసిఐ పరిధిలోకి రావడం జరిగాయి. 2022లో పురుషుల, మహిళల జట్ల మధ్య వేతన సమానత్వాన్ని, మహిళల ప్రీమియర్ లీగ్‌ను ప్రవేశపెట్టడం,అంతర్జాతీయ క్రికెటర్లతో ఆడే అవకాశం లభించడం, ప్రతిభావంతులైన క్రికెటర్లు వెలుగులోకి రావడం వంటి పరిణామాలతో మహిళల క్రికెట్‌ను ముందుకు తీసుకెళ్లాయి. ఈ క్రమంలో వారు ఎదుర్కొన్న కష్టనష్టాలు అన్నీ దేశం కోసమే అని చెప్పక తప్పదు. తమ వ్యక్తిగత ప్రతిష్ట కోసమో లేదా డబ్బు సంపాదన కోసమో వారు ఆడలేదు. వారు భారత పతకాను ఎగరేయడం వెనక ఉన్న కష్టాలను తెలుసుకుని ప్రోత్సాహానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడుం బిగించాలి. అవసరమైతే కేంద్రమే క్రీడలకు సంబంధించి ప్రోత్సాహక కమిటీని ఏర్పాటు చేసి ఇలాంటి కష్టాలను అధిగమించేలా చేయాలి. ఇకపోతే వరుసగా రెండుసార్లు అండర్- 19 అమ్మాయిల జట్టు ప్రపంచకప్ నెగ్గడం, తాజాగా సీనియర్ జట్టు విజయం సాధించడం మహిళా క్రికెట్‌లో ఉజ్వల భవితకు పునాది. ప్రపంచకప్‌లో వరుసగా మూడు పరాజయాలతో డీలాపడిన జట్టులో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో అమోల్ మజుందార్ కోచ్‌గా, మెంటార్‌గా అందించిన ప్రోత్సాహం ఆటగాళ్లలో మానసిక దృఢత్వాన్ని తీసుకొచ్చింది. వన్డే ప్రపంచకప్ టైటిల్ కొట్టడం లో ఆటగాళ్ల పాత్ర ఎంత కీలకమో.. తెర వెనుక కోచ్ పాత్ర అంతకుమించి ఉంటుంది. క్రీడాకారిణుల ఫిట్‌నెస్, జట్టు ఎంపిక, కెప్టెన్, ఆటగాళ్లకు దిశా నిర్దేశం, డ్రింక్స్‌బ్రేక్ సమయంలో కెప్టెన్‌కు ఎత్తుగడలను చేరవేయడం.. ఇలా ప్రతి విభాగంలో కోచ్ పాత్ర మరువలేనిది. ఇందుకు నిదర్శనమే వన్డే ప్రపంచకప్‌ను సాధించిన వెంటనే టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ పరిగెత్తుకొని వెళ్లి ఒక వ్యక్తి కాళ్లకు నమస్క రించి, ఆలింగనం చేసుకొని కన్నీళ్లు పెట్టుకోవడం. అతడు మరోవరో కాదు.. టీమిండియా హెడ్ కోచ్ అమోల్ మజుందార్. క్రికెటర్‌గా 21ఏళ్ల ప్రొఫెషనల్ కెరీర్‌లో ఏనాడూ జాతీయ జట్టుకు ఎంపకవ్వని ఆయన, ఇప్పుడు కోచ్‌గా మహిళా జట్టుకు దిశానిర్దేశం చేస్తున్న తీరు అభినందనీయం. ఈ విజయంలో అతనిదీ ప్రత్యేక పాత్ర అని చెప్పక తప్పదు. మజుందార్ దేశవాళీ క్రికెట్ ఆడే క్రమంలో భారత క్రికెట్ జట్టులో మరో సచిన్ అవుతాడని భావించారు. దేశవాళీ క్రికెట్లో ముంబయి తరపున పరుగుల వరద పారించాడు. 'ది వాల్'గా పేరు తెచ్చుకున్నాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో 171 మ్యాచుల్లో 11,167పరుగులు చేశాడు. ఇందులో 30సెంచరీల, 60అర్ధసెంచరీలు ఉన్నాయి. ఇక 113 లిస్ట్-ఎ క్రికెట్ మ్యాచుల్లో 3,286 పరుగులు కొట్టాడు. 3సెంచరీలు, 26అర్ధసెంచరీలు చేశాడు. కానీ ఆయనకు ఒక్కసారి కూడా టీమిండియా తరపున ఆడే అవకాశం దక్కలేదు. అయినా నిరుత్సాహానికి గురికాలేదు. భారత మహిళలజట్టుకు కోచ్‌గా బాధ్యతలు స్వీకరించాక తన పూర్వ వైభవాన్ని రంగరించి క్రీడాకారిణులను మెరికల్లా తీర్చిదిద్దాడు. దీంతో భారత మహిళల జట్టు వన్డే వరల్డ్ కప్ గెలవడంలో కోచ్‌గా కీలక పాత్ర పోషించాడు. భారత జట్టు కప్ గెలవడం వెనుక ఆయన కృషి, పట్టుదల ఎంత ఉందో అర్థం అవుతుంది. భారత జట్టుకు ఆడలేక పోయినప్పటికీ.. కోచ్‌గా తన కలను సాకారం చేసుకుని సంతృప్తిని పొందాడు. డిఫెండింగ్ ఛాంపియన్, అప్పటికే ఓసారి ఓడించిన ఆస్ట్రేలియా సెమీ ఫైనల్స్‌లో 338 రన్స్ చేయడంతో భారత్ ఓడిపోతుందని క్రీడా పండితులు అంచనా వేశారు. ప్రత్యర్థులంతా చుట్టుముడుతున్నా సహచరులు ఒక్కొక్కరు అవుటవుతున్నా అవరోధాల కు ఎదురొడ్డి ఆస్ట్రేలియాపై అజేయంగా 127 పరుగులుచేసి భారత్‌ను విజేతగా నిలపడంలో కీలక పాత్ర జెమిమా రోడ్రిగ్స్‌దే. 'ఐ వుడ్ లైక్ టు థాంక్ జీసస్' అన్న ఆమె మాటలను బట్టి ఆమె దైవబలంతో ముందుకు సాగారని గుర్తించాలి. కడపజిల్లా గ్రామీణ ప్రాంతానికి చెందిన 21 ఏళ్ల నల్లపురెడ్డి శ్రీచరణి లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్‌గా 9 మ్యాచ్‌లు ఆడి, 14 వికెట్లు తీయడం ద్వారా ప్రపంచకప్‌లో నాలుగో స్థానంలో నిలవడం ద్వారా రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది. టాప్ ఆర్డర్ బ్యాటర్లుసైతం ఆమె బౌలింగ్‌ను ఎదుర్కోవ డానికి ఆపసోపాలు పడటం ఆమె నైపుణ్యానికి నిదర్శనం. 22 వికెట్లతో మన దేశానికే చెందిన దీప్తిశర్మ మొదటిస్థానాన్ని దక్కించుకుని, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌ను సొంతం చేసుకుంది. అత్యధిక పరుగులు చేసిన క్రీడాకారిణిగా వైస్ కెప్టెన్ స్మృతి మందాన నిలిచింది. గ్రూప్ దశలో బ్యాటింగ్‌లో స్మృతీ మంధాన, ప్రతీకా రావల్, అమన్‌జోత్, రిచా ఘోష్, బౌలింగ్‌లో దీప్తి శర్మ, క్రాంతిగౌడ్, రేణుకాసింగ్ సత్తా చాటారు. ఫైనల్స్ లో షఫాలీ వర్మ సూపర్ ఇన్నింగ్స్, దీప్తి శర్మ ఆల్‌రౌండ్ షో, హర్మన్ ప్రీత్‌కౌర్ కెప్టెన్సీ ఇలా అందరి సమిష్టి కృషే జగజ్జేతగా నిలిపింది. జట్టులోని చాలామంది దిగువ మధ్యతరగతివారే. శ్రీచరణి తండ్రి రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులో చిన్న ఉద్యోగి. గ్రామీణ నేపథ్యం నుంచి కెప్టెన్‌గా హర్మన్ ప్రీత్ ఎదిగారు. మూడేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయి, ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొన్న రేణుక, పోలీస్ కానిస్టేబుల్ కుమార్తె క్రాంతిగౌడ్, తన తండ్రి చెక్కిన బ్యాట్‌తో కెరీర్ మొదలు పెట్టిన అమన్‌జోత్ లాంటి వారంతా అనేక కష్టాలను ఎదురొడ్డి నిలిచిన వారే. ఇన్ని కష్టాల మధ్య కుటుంబ సభ్యులు, కోచ్‌లు లేదా ఇంకెవరైనా ప్రోత్సాహంతో రాణిస్తున్నారే తప్ప ప్రభుత్వ తోడ్పాటు, ప్రోత్సాహం కరువవుతున్నాయి. క్రీడలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటు, క్రీడాకారులు రాణించడానికి కావలసిన ప్రోత్సాహం ప్రభుత్వాల నుంచి రావాలి. వారిని రంగం మీద నిలిపి గెలుపుగుర్రాలుగా మలచాలి.

## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే
# మరింతగా అభివృద్ధి



మొదటిపేజీ తరువాయి..

ఎందుకు బాధో చెప్పాలన్నారు. కిషన్‌రెడ్డికి సవాల్ విసిరితే ఎందుకు స్పందించడం లేదు. నిన్న నేను మాట్లాడిన మాటలను వక్రీకరించారు. మొదటి నుంచి నేను సెక్యులర్ భావాలు ఉన్న వ్యక్తిని. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీలకు అనేక అవకాశాలు కల్పించింది. కొడంగల్‌లో నేను 3 సార్లు గెలవడానికి మైనార్టీల సహకారం ఉంది. 20 నెలల కాంగ్రెస్ పాలనలో మైనార్టీలకు ఇబ్బందులు లేకుండా చూశాం. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఎలా ఇచ్చారని కిషన్‌రెడ్డి అడుగుతున్నారు. ఎందుకు ఇవ్వొద్దో.. కిషన్‌రెడ్డి చెప్పాలన్నారు.. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే కిషన్‌రెడ్డికి ఏం ఇబ్బంది. ప్రధాని మోదీ, మాజీ సీఎం కేసీఆర్ ఒక్కటేనన్నారు. ముస్లింలను భారత రాష్ట్ర సమితి మోసం చేస్తోంది. సవాల్ విసిరి పారిపోవడం కేటీఆర్‌కు అలవాటుగా ఉంది. కేసీఆర్ పదేళ్లలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారా అని సీఎం ప్రశ్నించారు. కాళేశ్వరం కేసులో సీబీఐ విచారణ ఎందుకు జరిపించడం లేదని రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. మాజీ మంత్రి కేటీఆర్ హైదరాబాద్ అభివృద్ధిపై చర్చలకు రావాలని సవాల్ విసిరారని.. ఆయనకు సవాల్ విసరడం పారిపోవడం అలవాటేనని సెటైర్లు గుప్పించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి తాను సవాల్ విసిరితే ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదో ఢిల్లీలో తేల్చుకోవాలని ఛాలెంజ్ చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ ఎందుకు కట్టకూడదో కిషన్‌రెడ్డి చెప్పాలని నిలదీశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బరిలో అసలు బీజేపీనే లేదని దెప్పిపొడిచారు. ఇక్కడ బీఆర్ఎస్ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోందని పేర్కొన్నారు. ముస్లింలను బీఆర్ఎస్ మోసం చేస్తోందని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సెంటిమెంట్ పనికి రాదని విమర్శించారు. ఒకవేళ సెంటిమెంట్ అయితే పీజేఆర్‌పై పోటీ పెట్టింది బీఆర్ఎస్ కాదా..? అని అన్నారు. పదేళ్లుగా బీఆర్ఎస్ జూబ్లీహిల్స్‌కి ఏం ఇచ్చిందని నిలదీశారు. కాంగ్రెస్ అంటే ముస్లిం.. ముస్లిం అంటే కాంగ్రెస్ అని అభివర్ణించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ పార్టీని బీజేపీకి మాజీ సీఎం కేసీఆర్ తాకట్టు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులకు ఎనిమిది చోట్ల డిపాజిట్ కూడా రాకపోవడానికి కుమ్మక్కు రాజకీయాలే కారణమని విమర్శించారు. బిజెపిలో బిఆర్ఎస్ విలీనం ఎంతోదూరం లేదన్నారు. ఈ మేరకు ఈ రెండు పార్టీలు ఒక్కటే అంటూ బీఆర్ఎస్ బీజేపీ లపై రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధామంత్రి నరేంద్రమోదీకి మద్దతు ఇస్తున్న కేసీఆర్ తెలంగాణకి అత్యంత ప్రమాదకరమని ఆక్షేపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కారు గుర్తుకు ఓటేస్తే కమలం గుర్తుకు వేసినట్లేనని ఆరోపించారు. జూబ్సీహిల్స్ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్స్ సీఎం రేవంత్‌రెడ్డిని బుధవారం కలిశారు. ఈ క్రమంలో సీఎంతో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్స్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు. అలాగే, తమ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వారి సమస్యలపై సానుకూలంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. వారి సమస్యలని వెంటనే పరిష్కారిస్తానని మాటిచ్చారు. భారత్ జోడో పాదయాత్ర ద్వారా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశంలోని మైనార్టీలకు ఒక భరోసా ఇచ్చారని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్‌లో మైనార్టీలను మభ్యపెట్టడానికి కుట్ర జరుగుతోందని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేసీఆర్ ఒక వైపు ఉన్నారని.. రాహుల్ గాంధీ, తాను మరోవైపు నిలబడ్డామని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి కేసును సీబీఐకి అప్పగించి మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు కేందప్రభుత్వం ఎందుకు స్పందించలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

# దమ్ముంటే అభివృద్ధిపై చర్చిద్దాం

మొదటిపేజీ తరువాయి..

ఛాలెంజ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరాశ, నిస్పృహతో ఉన్నారని విమర్శించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓటమి ఖాయమని రేవంత్‌కు అర్థమైందని సెటైర్లు గుప్పించారు. అందుకే తనపై రేవంత్‌రెడ్డి వ్యక్తిగత దూషణలకు దిగారని ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తప్పదని భావించి.. రేవంత్‌రెడ్డి తనపై విమర్శలు చేస్తున్నారని ÷ర్ అయ్యారు. ఆయన కంటే గట్టిగా తాను మాట్లాడగలనని... రేవంత్‌రెడ్డికి సమాధానం చెప్పే సత్తా తనకు ఉందని స్పష్టం చేశారు. కానీ తమ అధినేత కేసీఆర్ సూచనల తోనే రేవంత్‌రెడ్డిపై వ్యక్తిగత దూషణలకు తాను దిగటం లేదని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు చెప్పాలని కేసీఆర్ తనకు చెప్పారని పేర్కొన్నారు. తనను వ్యక్తిగతంగా విమర్శించిన.. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కాబట్టి రేవంత్‌రెడ్డిని తాను గౌరవిస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్, జూబ్లీహిల్స్ అభివృద్ధిపై రేవంత్‌రెడ్డి చర్చకు రావాలని సవాల్ విసిరారు. హోంశాఖను పర్యవేక్షిస్తున్న రేవంత్‌రెడ్డి హయాంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఫైర్ అయ్యారు. హైదరాబాద్‌లో గన్, డ్రగ్ కల్చర్ పెరిగిందని ఆరోపించారు.

# కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదు



మొదటిపేజీ తరువాయి..

యూసఫ్‌గూడ డివిజన్ వెంకటగిరిలో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ భాజపా అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమకు, భారత రాష్ట్ర సమితికి మధ్య ఎలాంటి అవగాహనా ఒప్పందం జరగలేదని తేల్చిచెప్పారు. కేసీఆర్ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా పనిచేశారని.. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి మధ్యనే అవగాహన కుదిరిందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంతో పాటు జూబ్లీహిల్స్‌లోనూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని చెప్పారు.

## పోక్సో కోర్టు సంచలన తీర్పు

మొదటిపేజీ తరువాయి..

తీర్పునిచ్చింది. మైనర్ బాలికపై పదేపదే లైంగిక దాడికి పాల్పడినందుకు ఒక జంటకు చెరో 180 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. 2019 నుంచి 2021 మధ్యకాలంలో నిందితులైన మహిళ, ఆమె భర్త కలిసి దారుణానికి పాల్పడ్డారు. మొదటగా బాధితురాలి తల్లి తన భర్తను విడిచిపెట్టిన తర్వాత ఈ దారుణమైన కేసు వెలుగులోకి వచ్చింది. తిరువనంతపురంలో ఉన్నప్పుడు నిందితురాలు ఆమె భర్తతో పరిచయం పెంచుకుని ఆ తర్వాత తన చిన్న కుమార్తెతో సహా అతనితో పారిపోయింది.ఆ తర్వాత డిసెంబర్ 2019 -అక్టోబర్ 2021 మధ్య ఈ ముగ్గురూ పాలక్కాడ్, మలప్పురం జిల్లాల్లో అద్దె ఇళ్లలో నివసించారు. ఈ సమయంలోనే ఆ వ్యక్తి బాలికపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. తల్లి కేవలం ప్రేక్షకురాలుగా ఉండటమే కాకుండా.. ఈ నేరాలకు సహకరించినట్లు నిర్ధారణ అయింది.

## ఫీజు బకాయిలు చెల్లించాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

సరికాదని, తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేవరకు బంద్ కొనసాగిస్తామని సమాఖ్య అధ్యక్షుడు రమేశ్‌బాబు అన్నారు. గత నాలుగు రోజులుగా బంద్ చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫీజు బకాయిల్లో 50 శాతం చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం. మా డిమాండ్‌లను పరిష్కరించే వరకు బంద్ కొనసాగిస్తాం. ఎల్బీ స్టేడియంలో ఈనెల 8న కళాశాలల అధ్యాపకుల సభ నిర్వహిస్తాం. సుమారు 70వేల మంది దీనికి హాజరవుతారు. ప్రభుత్వం చర్చలకు పిలిచిందని చెప్పారు. జేఎన్‌టీయూ, ఉస్మానియా పరిధిలో నిర్వహిస్తున్న పరీక్షలను కళాశాలలు బహిష్కరించాయి. కళాశాల విద్య కమిషనర్ దేవసేన ఎంతగానో వేధిస్తున్నా భరిస్తూ వచ్చాం. ఆమెను ఆ విభాగం నుంచి బదిలీ చేయాలని ఇప్పటికే ప్రభుత్వాన్ని కోరాం

## బండి సంయ్ మరో సంచలన నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

పాఠశాలల్లో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ కేంద్రమంత్రి బండి సంజయ్ శుభవార్త అందించారు. ఈ ఏడాది టెన్త్ ఎగ్జామ్ ఫీజును పూర్తిగా చెల్లించేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముందుకొచ్చారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు కేంద్ర మంత్రి లేఖ రాశారు. అధికార వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో 12,292 మంది విద్యార్థినీ, విద్యార్థులు పదో తరగతి చదువుకుంటున్నారు. వీరిలో కరీంనగర్ జిల్లాలో 4,847, సిరిసిల్ల జిల్లాలో 4059, సిద్దిపేట జిల్లాలో 1118, జగిత్యాల జిల్లాలో 1135, హన్మకొండ జిల్లాలో 1133 మంది విద్యార్థులున్నారు. వీరందరికీ పరీక్ష ఫీజు చెల్లించాలంటే రూ.15 లక్షలకుపైగా ఖర్చవుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా దారిద్య్ర రేఖకు దిగువన ఉన్నవారే. వారిలో చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు కూలీ పని చేసి బతికేటోళ్లు. పిల్లలకు పరీక్ష ఫీజు కూడా చెల్లించే పరిస్థితి లేదని తెలుసుకున్న బండి సంజయ్ తన నియోజకవర్గ పరిధిలోని ఆయా స్కూళ్లలో చదివే విద్యార్థుల ఫీజు మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించు కున్నారు. ఆ మొత్తాన్ని తన వేతనం నుండి చెల్లించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖలు పంపారు. వాస్తవానికి బండి సంజయ్ కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులతోపాటు సరస్వతి శిశు మందిరాల్లో చదువుకునే విద్యార్థులుసహా దాదాపు 20 వేల మందికి 'మోడీ గిఫ్ట్' పేరుతో బ్రాండెడ్ సైకిళ్లను పంపిణీ చేశారు. అతి త్వరలోనే సర్కారీ స్కూళ్లలో 9వ తరగతి చదువుకునే విద్యార్థులకు సైతం సైకిళ్లను పంపిణీ చేస్తామని ప్రకటించారు.

## బీహార్‌లో నేడు తొలిదశ పోలింగ్

మొదటిపేజీ తరువాయి..

తమ సరంజామాతో కేటాయించిన పోలింగ్ కేంద్రాకు ప్రత్యేక వాహనాల్లో చేరుకున్నారు. రెండు విడతల పోలింగ్‌లో భాగంగా తొలి విడత పోలింగ్ 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో గురువారం జరుగనుంది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 6 గంటలతో ముగుస్తుంది. కొన్ని నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో మాత్రం ముందస్తు జాగ్రత్తగా సాయంత్రం 5 గంటలకే పోలింగ్ ముగుస్తుంది. తొలి విడత పోలింగ్ జరుగనున్న నియోజకవర్గాల్లో అందరి దృష్టి ప్రధానంగా వైశాలి జిల్లాలోని రఘోపూర్ అసెంబ్లీ నియోజకవర్గంపై ఉంది. ఇక్కడి నుంచి ఆర్జేడీ నుంచి 'మహాగఠ్‌బంధన్' ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్ పోటీ చేస్తున్నారు. రెండు సార్లు వరుసగా రఘోపూర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన ఆయన హ్యాట్రిక్ విజయం కోసం బరిలో ఉన్నారు. గతంలో ఆ నియోజకర్గానికి తేజస్వి తండ్రి లూలూప్రసాద్ యాదవ్ రెండుసార్లు, తల్లి రబ్రీదేవి మూడుసార్లు ప్రాతినిధ్యం వహించారు. ఇద్దరూ రఘోపూర్ నుంచి గెలిచే ముఖ్యమంత్రులు అయ్యారు. మహూవా నియోజకవర్గం కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. లాలూ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ కొత్తగా ఏర్పాటు చేసిన 'జన్‌శక్తి జనతా దళ్' నుంచి పోటీ చేస్తున్నారు. ఈ ఏడాది మొదట్లో ఆర్జేడీ నుంచి తేజ్ ప్రతాప్ బహిష్కరణకు గురయ్యారు. ఇటీవల జన్‌సురాజ్ కార్యకర్త దులార్ చంద్ యాదవ్ హత్యకు గురైన మొకామా నియోజకవర్గంలోనూ ఓటర్లు ఎవరికి పట్టం కడతారనే ఆసక్తి నెలకొంది. ఈ హత్య కేసులో అరెస్టయిన అనంత్ సింగ్ మొకామా నుంచి జేడీయూ టిక్కెట్‌పై పోటీలో ఉన్నారు. ఆయన తరఫున కేంద్ర మంత్రి లలన్ సింగ్ ప్రచారం చేశారు. కాగా, గురువారంనాడు పోలింగ్ జరుగనున్న తారాపూర్ నియోజకవర్గంపైనా ఆసక్తి నెలకొంది. ఇక్కడి నుంచి ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు సామ్రాట్ చౌదరి పోటీలో ఉన్నారు. గురువారంనాడు పోలింగ్ జరుగనున్న తొలి విడత ఎన్నికల్లో 1,314 మంది అభ్యర్థులు తమ అదృష్టం పరీక్షించుకోనున్నారు. 3.75 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 50,000కు పైగా పోలింగ్ స్టేషన్లను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. మహిళల కోసం 1,000కు పైగా ప్రత్యేక బూత్‌లు ఏర్పాటు చేసింది. ఓటర్ ఐడీ కార్డు లేకపోతే ఆధార్, పాన్, పెన్షన్ కార్డు, డ్రైవర్ లైసెన్స్ వంటి 11 పత్రాలు ఉపయోగించుకునే అవకాశాన్ని కేంద్ర ఎన్నికల సంఘం కల్పించింది. భద్రత కోసం పోలీసులు, కేంద్ర బలగాలతో కలిపి 50,000 వేల మందిని మోహరించింది. డ్రోన్లు, సీసీటీవీల పర్యవేక్షణలో పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు జరిగాయి. అసెంబ్లీ ఎన్నికల పోరు ప్రధానంగా ఎన్డీయే, ఇండియా కూటమి మధ్యనే ఉంటుందనే అంచనా ఉండగా, ప్రశాంత్ కిషోర్ జన్‌సురాజ్ పార్టీ కూడా అన్ని స్థానాల్లోనూ పోటీకి దిగింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 8 సభల్లో పాల్గొనగా, రాహుల్ 14 సభల్లో, నితీష్ 41 సభల్లో, తేజస్వి అత్యధికంగా 96 సభల్లో పాల్గొన్నారు. కాగా, రెండో విడత పోలింగ్ 122 నియోజకవర్గాల్లో నవంబర్ 11న జరుగనుంది. నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.

## మహిళా క్రికెట్ జట్టుకు మోడీ ఆతిథ్యం

మొదటిపేజీ తరువాయి..

హర్మన్‌ప్రీత్ కౌర్‌తో జట్టు సభ్యులు సాయంత్రం ప్రధాని నివాసానికి చేరుకున్నారు. వరల్డ్ కప్ విశేషాలను టీమ్ ఇండియా క్రీడాకారిణులు మోదీతో పంచుకున్నారు. ఈ సందర్భంగా వరల్డ్ కప్ ఛాంపియన్లకు ప్రధాని అభినందనలు తెలిపారు. వరుసగా మూడు ఓటములు, సోషల్ మీడియాలో ఎదురైన ట్రోలింగ్‌ను సైతం ఎదుర్కొని గొప్ప విజేతగా నిలిచారంటూ ప్రశంసించారు. 2017 వరల్డ్ కప్ ÷నైల్‌లో భారత్ చివరి వరకు పోరాడినా విజయం సాధించకలేక రన్నరప్‌తో సరిపెట్టుకుంది. అప్పుడు మిథాలీ రాజ్ నేతృత్వంలోని జట్టు నరేంద్ర మోదీని కలిసింది. తాజాగా ఆ విషయాన్ని ప్రధాని గుర్తు చేసుకున్నారు. అనంతరం భారత ప్లేయర్లు ప్రధానికి వరల్డ్ కప్ ట్రోఫీతోపాటు 'నమో 1' జెర్సీని అందజేశారు.

**LOST OF PASSPORT**

I, **Vignesh Buiyankar** S/o. **Krishna Buiyankar**, R/o. 10-94/1/A, Nr. Durgamatha Temple, Vinayaknagar, Balanagar, Medchal District. This notice is hereby given to caution the general public that the above said has lost his orginal passport bearing no.R0639165, issued on 13th June 2017 at Hyderabad, while travelling towards Balanagar. A complaint pertaining to lost documents have been registered at Cyberabad Commissionerate Office. If anyone found, may handover the documents to the undermentioned.

**From: Vignesh Buiyankar**
**Mobile No: 9390564026**




# అక్రమ పట్టాల మాఫియా బహిర్గతం

• తహసీల్దార్‌పై ప్రజల ఆగ్రహం! • "వెంటనే సస్పెండ్ చేయాలి!"
• ఆగ్రహంతో కదిలిన కమన గ్రామ ప్రజలు • ఆసిఫాబాద్, కొమురం భీం జిల్లా

**క్రైమ్ రిపోర్టర్, నవంబర్ 05. ప్రజాజ్యోతి :** కొమురం భీం జిల్లా వాంకిడి మండలంలో అక్రమ పట్టాల వ్యవహారం పెద్ద వివాదంగా మారింది. మండలంలోని కమన గ్రామానికి చెందిన లోబడే విమల మరియు ఆమె భర్త పెంటు తమ స్వంత భూమిని స్థానిక తహసీల్దార్ అనుమతితో వేరే వ్యక్తుల పేర్లకు అక్రమంగా పట్టా చేసి ఇచ్చారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో స్థానిక ప్రజల్లో ఆగ్రహం చెలరేగింది. ప్రజలు పెద్ద ఎత్తున తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని తహసీల్దార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని గళమెత్తారు. "ఇంత బహిరంగంగా అవినీతి జరిగితే, ప్రజలు ఎవరిని నమ్మాలి?" అంటూ బాధితులు మండిపడ్డారు. బాధితురాలు విమల మాట్లాడుతూ, "మా భూమి రికార్డులు మాకు తెలియకుండానే మార్చబడ్డాయి. దీనికి వెనుక పెద్ద లంచాలు, ముడుపుల వ్యవహారం స్పష్టంగా ఉంది. పేదల కష్టం మీద అధికారులు అక్రమాలు చేయడం సిగ్గుచేటు. ఇది పరిపాలన కాదు, ప్రజల ఆస్తి దోపిడీ!" అని తీవ్రంగా విమర్శించారు. బాధితులకు మద్దతుగా మాజీ ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ప్రజలు నినాదాలతో ఆవేశం వ్యక్తం చేస్తూ "అవినీతి అధికారిని సస్పెండ్ చేయాలి", "మా భూమి మాకు ఇవ్వాలి", "పట్టాల మాఫియాకు చెక్ పెట్టాలి" అంటూ ఆందోళన కొనసాగించారు. గ్రామ ప్రజల ప్రకారం, తహసీల్దార్ కార్యాలయంలో చాలాకాలంగా అవినీతి బహిరంగంగా జరుగుతోందని, పేదలకు న్యాయం చేయాల్సిన అధికారి పైనే ఫిర్యాదులు రావడం సిగ్గుచేటు అని అన్నారు. కొంతమంది స్థానికులు మాట్లాడుతూ – "ఇది ఒక కుటుంబం సమస్య కాదు, ఇది పల్లె ప్రజల హక్కులపై దాడి. ఎవరు చెప్పినా, అధికార యంత్రాంగం స్పందించకపోవడం ప్రజాస్వామ్యానికి అవమానం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ఆవేశం పెరుగుతుండడంతో అధికారులు కార్యాలయ పరిసరాల్లో అదనపు సిబ్బందిని నియమించారు. అయినా కూడా ఆగ్రహితులు తహసీల్దార్‌పై విచారణ సరిపోదు, తక్షణ సస్పెన్షన్ తప్ప మరో మార్గం లేదని పట్టుబడుతున్నారు. ఈ ఘటనపై స్పందించిన వాంకిడి తహసీల్దార్, "ఫిర్యాదు అందింది. ప్రాథమిక విచారణ ప్రారంభించాం. తప్పు నిర్ధారణ అయితే కఠిన చర్యలు తీసుకుంటాం" అని మాత్రమే స్పందించారు. అయితే ప్రజలు ఈ వ్యాఖ్యలను తప్పించుకునే ప్రయత్నంగా భావిస్తున్నారు. జిల్లా కలెక్టర్‌ను వెంటనే సంఘటనపై దృష్టి సారించి, తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలని, అక్రమంగా జారీ చేసిన పట్టాలను రద్దు చేయాలని ప్రజలు డిమాండ్ చేశారు. ప్రజలు స్పష్టం చేశారు. "విచారణలు కాదు, చర్యలు కావాలి! పేదల భూమిని కాపాడండి!" స్థానిక వర్గాల అభిప్రాయం ప్రకారం, ఈ ఘటన జిల్లాలో పెరుగుతున్న భూకబ్జా మాఫియాకు ఒక ఉదాహరణ అని పేర్కొంటున్నారు. అధికారులు ఇలాంటి అవినీతి చర్యలపై వెంటనే కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రజా నమ్మకం పూర్తిగా దెబ్బతింటుందని హెచ్చరిస్తున్నారు. తహసీల్దార్‌పై కేసు నమోదు చేయాలని, అక్రమ లావాదేవీల వెనుక ఉన్న అధికార–మధ్యవర్తి నెక్సస్‌ను విచారణలోకి తీసుకోవాలని గ్రామస్థులు జిల్లా స్థాయిలో పిటిషన్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు. మొత్తానికి, పేదల హక్కులపై జరిగిన ఈ దాడి వాంకిడి మండల ప్రజలలో తీవ్ర ఆవేశాన్ని రగిలించింది. అధికార యంత్రాంగం నిజమైన విచారణ జరిపి న్యాయం చేయకుంటే, ప్రజలు పెద్ద ఎత్తున నిరసనలకు దిగేందుకు సిద్ధంగా ఉన్నరు.

## మహిళలు, యువతులు మౌనంగా ఉండొద్దు..

# ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటాం

### మహిళ రక్షణ కై షీ టీమ్స్ ఎల్లప్పుడూ సిద్ధం



### పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్

**మంచిర్యాల, 5, నవంబర్ (ప్రజాజ్యోతి) :** మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చునని, మహిళల రక్షణ కోసమే షీ టీమ్స్ పనిచేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో రెండు షీ టీం బృందాలు పని చేస్తున్నాయని షీ టీం ఆధ్వర్యంలో వివిధ ప్రదేశాలలో, స్కూల్స్ , కాలేజీ లలో ర్యాగింగ్,ఈవ్ టీజింగ్,పోక్సో, గుడ్ టచ్ బ్యాడ్ టచ్,ఆత్మహత్యలు,డ్రగ్స్ ,బాల్య వివాహాలు,వరకట్నం చట్టాలపై, నూతన మహిళా చట్టాలపై, డయాల్ 100, టి- సేఫ్ యాప్ మహిళ భద్రత, రక్షణ చర్యలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తునట్లు తెలిపారు. టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, ఆన్లైన్, క్యు ఆర్ కోడ్, వాట్సప్ ద్వారా కూడా స్వీకరిస్తారని, మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే వారు, సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. మహిళలు బాలికలు విద్యార్థులు షీటీం సేవలను ఉపయోగించుకోవాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన, అసభ్యకరంగా ప్రవర్తించిన, మాట్లాడిన విద్యార్థినిలు, మహిళలు అత్యవసర పరిస్థితులలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీటీం నెంబర్ 6303923700, మంచిర్యాల జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386కి, పెద్దపల్లి జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 కాల్ చేసి వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సీపీ సూచించారు. అక్టోబర్ - 2025 నెలలో రామగుండం కమిషనరేట్ షీ టీమ్స్ కార్యకలాపాల వివరాలను వివరించారు. షీ టీమ్‌కు అందిన మొత్తం ఫిర్యాదులు - 69 రాగా, వీటిలో 12 ఫిర్యాదులు నేరుగా షీ టీమ్స్ రామగుండం కార్యాలయాలకు పెద్దపల్లి జిల్లా , మంచిర్యాల జిల్లా నుంచి కూడా అందాయన్నారు .57 కేసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన దాంట్లో ఫిర్యాదులు - 12, రెడ్ హ్యాండెడ్ - 57 ఉన్నాయని, ఈ 12 ఫిర్యాదులలో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసినవి - 04, చిన్న కేసులు (పెట్టి కేసులు) - 03, కౌన్సిలింగ్ ఇచ్చినవి - 01 అని, కౌన్సిలింగ్ నిర్వహించి హెచ్చరించి విడిచిపెట్టినవి - 02, సంబంధిత పోలీస్ స్టేషన్‌కి పంపినవి - 01, విచారణలో ఉన్నవి -01 అని తెలిపారు . షీ టీమ్స్ మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో పబ్లిక్ ప్రదేశాలు, పార్కులు, షాపింగ్ మాల్ ప్రాంతాల్లో డేకాయ్ ఆపరేషన్స్ నిర్వహించి, మొత్తం 60 మంది నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని, వారిపై పెట్టి కేసులు నమోదు చేసి, కౌన్సిలింగ్ ఇవ్వడం, తల్లిదండ్రుల సమక్షంలో హెచ్చరించడం జరిగిందన్నారు. ఈ 57 రెడ్ హ్యాండెడ్ కేసుల్లో పెట్టి కేసులు - 06, కౌన్సిలింగ్ - 08, హెచ్చరించి పంపించిన వారు - 43 అని తెలిపారు. అక్టోబర్ - నెలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో మంచిర్యాల జోన్ - 25, పెద్దపల్లి జోన్ - 28, మొత్తం - 53 అన్నారు. అక్టోబర్ - నెలలో సందర్శించిన హాట్ స్పాట్ ప్రాంతాలు మంచిర్యాల జోన్ - 126, పెద్దపల్లి జోన్ - 117, మొత్తం - 243 అని వివరించారు.

## డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు....



**వాంకిడి, నవంబర్ 05(ప్రజాజ్యోతి) :** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ)ఆవిర్భావ వేడుకలు రెబ్బెన మండలం రాంపూర్ గ్రామంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి డివైఎఫ్ఐ జెండాను జిల్లా ఉపాధ్యక్షుడు చాపిడి పురుషోత్తం జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ప్రజాతంత్ర యువజన సమైక్య, (డివైఎఫ్ఐ)1980 పంజాబ్ రాష్ట్రంలోని లుథియానా నగరంలో నవంబర్ 1 2 3 తేదీలలో మహాసభలలో ఏర్పడిందన్నారు. నాటి నుంచి నేటి వరకు నిరంతరం యువత సమస్యలపై పనిచేస్తూ విద్య వైద్యం ఉద్యోగం ఉపాధి సామాజిక సమస్యలపై ఉద్యమిస్తూ దేశ ఐక్యతకు కృషి చేస్తూ దేహం ముక్కలైన దేశాన్ని ముక్కలు కానివ్వమంటూ దేశంలో అతిపెద్ద యువజన సంఘంగా ఎదిగిందన్నారు దేశంలో బిజెపి ప్రభుత్వం యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి యువతను మోసం చేసింది అన్నారు. రెండు కోట్ల ఉద్యోగాల ఊసే లేదన్నారు. జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు అన్నారు.అలాగే పత్తికి తేమ పేరుతో సంబంధం లేకుండా గిట్టుబాటు ధరను రైతులకు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న నిరుద్యోగులకు ఇచ్చినటువంటి హామీలు నిరుద్యోగ భృతి జాబ్ క్యాలెండర్ ని విడుదల చేయలేదన్నారు. వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని నిరుద్యోగ భృతిని అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆత్మకూరీ సతీష్ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చాపిడి శివ గ్రామ కార్యదర్శి దోంగ్రి గజానంద్, ఉపాధ్యక్షులు క్రిష్ణ, అశోక్ నాయకులు పాల్గొన్నారు.

## కవ్వాల్ టైగర్ జోన్‌లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు



**జన్నారం, నవంబర్ 5 (ప్రజాజ్యోతి) :** కవ్వాల్ టైగర్ జోన్‌లోని జన్నారం డివిజన్లోని అటవీ ప్రాంతంలో అక్రమాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని జన్నారం ఎఫ్‌డిఓ రామ్మోహన్ హెచ్చరించారు. బుధవారం రోజ్న జన్నారం మండలంలోని కామనపల్లి గ్రామంలో కవ్వాల్ స్మగ్లింగ్ దారిలో అటవీశాఖ చెక్ పోస్ట్‌ను ఎఫ్డివో రామ్మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అడవులు వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు. అక్రమ కలప రవాణా చేసిన, వన్యప్రాణులను వేటాడిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడును హెచ్చరించారు. అటవీశాఖ చట్టాలు చాలా కఠినంగా ఉంటాయని,అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ వో లు మమత, లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముజాఫర్ అలీఖాన్, మాజీ ఎంపీటీసీ రియాజుద్దీన్, మాజీ సర్పంచ్ పేరం మానస శ్రీనివాస్,అటవీశాఖ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హత్య కేసులో అరెస్ట్ అయిన నిందితుడు కస్టడీ నుండి పరార్!



**ఆసిఫాబాద్ నవంబర్ 05 ప్రజాజ్యోతి :** మంత్రాలు చేస్తున్నాడన్న అనుమానంతో ఓ వృద్ధుడిని దారుణంగా హత్య చేసిన నిందితుడు పోలీసుల కళ్ల ముందే కస్టడీ నుండి పారిపోయిన ఘటన కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే మంత్రాలు చేస్తున్నాడన్న అనుమానంతో ఓ వ్యక్తి ఓ వృద్ధుడిపై దాడి చేసి హత్య చేశాడు. ఘటన అనంతరం నిందితుడు అడవిలోకి పారిపోయాడు. పోలీసులు దాడి చేసి గంటల వ్యవధిలోనే అతడిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే స్టేషన్ వద్ద కస్టడీలో ఉండగానే నిందితుడు అప్రమత్తంగా ఉన్న పోలీసులను మోసం చేసి పారిపోయాడు.

ఈ సంఘటనతో పోలీసులలో అలజడి నెలకొంది. నిందితుడి కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ప్రారంభించినట్టు సమాచారం. ఘటనపై ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు.

## అమరవీరుల ఆశయ సాధనకై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

### నంది రామయ్య సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ రాష్ట్ర సభ్యులు





**ఖానాపూర్ నవంబర్ 5(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పార్టీ కార్యాలయంలో భారత విప్లవ ఉద్యమంలో అమరులైన వీరులకు జోహార్లు అర్పిస్తూ సంస్మరణ సభ ఖానాపూర్ మండల అధ్యక్షుడు మాడవి అంకుష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సభ ప్రారంభానికి ముందు అమరులను స్మరిస్తూ 2నిమిషాలు మౌనం పాటించారు జరిగింది ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ రాష్ట్ర సెక్రటేట్ సభ్యులు నంది రామయ్యమాట్లాడుతూ 100 సంవత్సరాల కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో ప్రత్యేకించి 58 ఏళ్ల భారత కమ్యూనిస్టు విప్లవోద్యమంలో ప్రజల కోసం ఈ దేశ మార్పు కోసం ప్రజాతంత్ర సోషలిస్టు విప్లవం కోసం పోరాడి ఎంతోమంది తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారని అన్నారు. నవంబరు 1నుండి 7 వరకు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అమరవీరుల ఆశయ సాధన కోసం సభలు సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కులతత్వ మతతత్వ రాజకీయాలను రెచ్చగొడుతూ పేద ప్రజల పైన దళితుల పైన మైనార్టీల పైన దాడులు చేస్తుంది వారి హక్కుల కోసం పోరాడుతున్న విప్లవ పార్టీ నాయకులను ఎన్కౌంటర్ పేరుతోని చంపుతున్నారు. ఆపరేషన్ కగార్ పేరుతోటి అడవిలో ఉన్న సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధంగా అడివి అక్కలు చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఆదివాసుల గిరిజనుల పైన తీవ్రమైన నిర్బంధాన్ని పెట్టింది బూటకపు ఎన్కౌంటర్ చేస్తూ వందల మందిని చంపుతున్నారని ఆరోపించారు.

అకాల వర్షాలతోటి రైతులు తీవ్రంగా నష్టపోతుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు నష్ట పరిహారం అందించడం లేదు. బిజెపి మోడీ ప్రభుత్వం కుల మత దేవుడు పేరుతో ప్రజలు విభజిస్తూ పాలన చేస్తున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకుండా కాలయాపన చేస్తున్నారు వీరికి బుద్ధి చెప్పే విధంగా హామీలు అమలు కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచారు అమరుల ఆశయాల వెలుగులు ప్రతి ఒక్కరు ప్రయాణించాలి అని అదే నిజమైన నీవాళ్ళి అవుతుంది అన్నారు. ఇంకా ఈ అమరవీరుల సంస్మరణ సభలో పార్టీ నాయకులు జక్కుల రాజన్న దాసండ్ల సుదర్శన్ లక్ష్మణ్ వర్మ కూర్మ రాజన్న భీంరావ్ సోనే రావు గోనె లచ్చన్న మధు జైతు మారుతి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల పట్టివేత



**జన్నారం, నవంబర్ 5 (ప్రజాజ్యోతి) :** జన్నారం డివిజన్లోని కలమడుగు బీట్ పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని ముందస్తు సమాచారం అందుకున్న ఎఫ్.డి.ఓ రామ్మోహన్ ఆదేశాల మేరకు ఇంధనపెల్లి ఎఫ్ఆర్వో లక్ష్మీనారాయణ అక్కడికి వెళ్లి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని అటవీశాఖ కార్యాలయానికి పంపించారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న మురిమడుగు గ్రామానికి చెందిన కోవ నవీన్, ఆడాయి మాణిక్ రావు లపై చట్టరీత్యా కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎఫ్.డి.ఓ రామ్మోహన్ మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అంతేకాకుండా అక్రమ కలప రవాణా, చేసిన మన్యప్రాణులను వేటాడిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంధనపెల్లి ఎఫ్ఎస్ఓ రవి, కలమడుగు బీట్ ఆఫీసర్ రాజేశ్వర్ బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా గురునానక్ 556వ జయంతి



**వాంకిడి, నవంబర్ 05(ప్రజాజ్యోతి) :** వాంకిడి మండలం లోని మొదటి సిక్కు మత గురు గురునాయక్ 556వ జయంతి వేడుకలను బుధవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో ఘనంగా నిర్వహించారు. సిక్కు మతం స్థాపించి ప్రజలను ఏకం చేశారని,మనుషులందరూ సమానమని ప్రబోధించారని, అమాయక ప్రజలకు జ్ఞానం బోధించిన చైతన్య పరిచినారని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు. 1469 సంవత్సరంలో పాకిస్తాన్ లోని తల్వాండి గ్రామంలో జన్మించారని, ఈ రోజుని సిక్కు మతంలో పవిత్రమైన పండుగ భావించి ప్రతి కార్తీక పౌర్ణమి రోజున ఘనంగా నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్,భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి,సమాజ అధ్యక్షులు శ్యామరావు లహుజి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, ఉపాసకులు శ్యామ్ రావు దొండుజి దుర్గే,నాయకులు కోబ్రగడే చంద్రమణి, జైపాల్, మహేష్, అన్నారావు, జాడే వెంకటి, కోబ్రగడే సురేష్, తిరుపతి, చునార్కర్ బాలు, కార్తీక్, సంతోష్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## వాంకిడి సమూహిక సత్యనారాయణ పూజలు....





**వాంకిడి, నవంబర్ 5 (ప్రజాజ్యోతి) :** కార్తిక పౌర్ణమి పర్వదినం సందర్భంగా వాంకిడి మండల కేంద్రంలోని శివకేశవా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. బుధవారం తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తిక మాసంలో అత్యంత పవిత్రమైనదిగా భావించే కార్తీక పౌర్ణమి రోజున శివ దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. వేకువజామునే ఆలయానికి చేరుకున్న భక్తులు కార్తిక దీపాలు వెలిగించి, సాముహిక సత్యనారాణ పూజలు నిర్వహించూకొని భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణాన్నీ శివనామస్మరణతో, 'హర హర మహాదేవ శంభో శంకర' నినాదాలతో మార్మోగిపోయింది. కార్తిక పౌర్ణమి సందర్భంగా ఆలయం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా ఇంటింటా తులసిమాత కళ్యాణాలు

– ప్రతి ఇంట పందిళ్లు దీప కాంతులు





**ఖానాపూర్ నవంబర్ 5 (ప్రజాజ్యోతి) :** హైందవ సాంప్రదాయాల్లో అత్యంత పవిత్రమైన శివ కేశవుల ఇష్ట మైన కార్తీక మాసంలో జరిగే తులసి కళ్యాణాలు నిర్మల్ జిల్లాతో పాటు ఖానాపూర్ ప్రాంతంలో ఇంటింటా ఘనంగా కార్తిక పౌర్ణమి బుధవారం జరుపుకున్నారు ఈ సందర్భంగా ప్రాథ కాలంలోనే ఇంటి ఆడపడుచులు నిద్రలేచి శుభ్రపరచుకొని ఇంటి ముందు రంగవల్లులు వేసి ఉదయపు దీపాలను,ధర్వజలకు ఇరువైపులా వెలిగించారు అనంతరం నిత్యం పవిత్రంగా పూజించే తులసి గద్దెకు రంగులద్ది పందిరి వేసి మామిడాకులు బంతిపూలతో సహా రకరకాల పూలతో అలంకరించి తులసి చెట్టు పక్కన ఉసిరి కొమ్మను లేదా ఉసిరి చెట్టును ఉంచి కళ్యాణం జరపడం జరిగింది కాగా ఈ మేరకు ఆడపడుచులు నూతన వస్త్రాలు ధరించి భార్య భర్తలతో సహా పిల్ల పాపలు కలిసి శ్రీకృష్ణ తులసి ఆరాధనలు చేసి పత్తితో చేసిన 365 వత్తులు ఒక మట్టి చిప్పలో నెయ్యి పల్లి, నువ్వుల నూనె లలో తడిపి వెలిగించి కాల్చడం వల్ల గత సంవత్సరం పాటు జరిగిన అవరోధాలు చెడులు తొలగి మంచికి స్వాగతం పలికేందుకు అగ్నికి ఆహుతి ఇస్తారని నానుడి సత్యం. ఈ వత్తులు ఆడవాళ్లే వెలిగించుకోగా మోహిని వత్తులని ప్రత్యేకంగా మగవాళ్లు సైతం సాంప్రదాయంగా కాల్చడం వల్ల వారిలో ఉన్న కామ క్రోధ మద మశ్చర్యాలు తొలగిపోతాయని నమ్మకం. ఇక ఇంటి పసి పాపలు పిల్లలు వత్తులు వెలిగించడం వల్ల వాళ్ళకి శాంతి ఆయురారోగ్యాలతో పాటు మంచి విద్య లభిస్తుందన్న నమ్మకం తో అత్యంత భక్తిశ్రద్ధలతో తులసి మాత ముందు కళ్యాణ అనంతరం ఈ వత్తులు వెలిగిస్తారు తదుపరి పెళ్లయిన మహిళలు ఒక పాత్రలో బియ్యం పోసి దానిపై ఉసిరికాయ ఆపై కొవ్వత్తి వెలిగించి భర్తలకు లేదా పురోహితులకు పండితులకు యధాశక్తిగా దక్షిణ సమర్పించి దానం చేయడం వల్ల ఇంట్లో శాంతి సౌభాగ్యాలు కలుతాయని సనాతనంగా పూర్వికులు పండితులు చెప్పిన విధానాన్ని పాటించి భక్తి శ్రద్ధలతో కళ్యాణం జరుపుకున్నారు. అనంతరం శ్రీకృష్ణునికి ఇష్ట మైన ఆహారం పాలు పెరుగులో అటుకులతో పాటు జామ కాయ వప్పులు నువ్వులు చక్కరి ప్రసాదాన్ని నైవేద్యంగా పెట్టి స్వీకరిస్తారు. ఈ విధంగా హిందూ హైందవ సాంప్రదాయంలో రకరకాల పండుగల్లో ప్రాచీనంగా ఒక మంచిసూక్తి తో పాటు ఆధ్యాత్మిక చింతనను పెంపొందో విధంగా భగవంతుని తలుచుకుంటూ పండగలు రావడం సంతోషంతో పాటు ఆనందాన్ని ఇస్తాయని పలు కుటుంబాలు "ప్రజాజ్యోతి"తో వ్యాఖ్యానించారు.





# ప్రమాదకరంగా ఉన్న బీటీ రోడ్డును బాగు చేయండి



- రోడ్డు బాగా లేకనే ఆర్టీసీ బస్సు ప్రమాదాలు జరుగుతున్నాయి
- ఎంతోమంది కుటుంబాలకు కన్నీటి ఘోషలు పెడుతున్న ఆర్టీసీ రవాణా
- సామాజిక కార్యకర్త ఆకుమోని చంద్రయ్య యాదవ్



**కొల్లాపూర్ నవంబర్ 5 ప్రజా జ్యోతి.** కొల్లాపూర్ నుండి పెబ్బేరు వెళ్లే దారిలో రామాపురం గ్రామ బస్టాండ్ కూడలి మరియు జమ్మి చెట్టు దగ్గర బీటీ రోడ్డు గుంతలు పడి నిత్యం రోడ్డు మీద ప్రయాణం చేసే ప్రయాణికులకు ప్రమాదకరంగా పొంచి ఉంది కావున స్థానిక ఆర్ అండ్ బి అధికారులు, రవాణా శాఖ అధికారులు మరియు స్థానిక ఎమ్మెల్యే మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు. ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతినిత్యం గుంతలు పడుతున్న ఈ బీటి రోడ్డు స్థానంలో సీసీ రోడ్డు వేయించి ఈ రోడ్డుపై నిత్యం తిరిగే ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా చూడాలని ఆకునమోని చంద్రయ్య యాదవ్ సామాజిక నాయకులు రోడ్డుపై ఉన్న గుంతలను చూపిస్తూ స్థానిక అధికారులు స్థానిక ఎమ్మెల్యే మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావుకి గ్రామ ప్రజల తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆకునమోని చంద్రయ్య యాదవ్ సామాజిక నాయకులు మాట్లాడుతూ. రాష్ట్రంలో ప్రతిరోజు ప్రతినిత్యం రోడ్డు ప్రమాదాల వలన ఎంతోమంది ప్రమాదాలకు గురి అవుతూ మృత్యువాత పడుతున్న సంఘటనలు ప్రతినిత్యం మనకు కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నప్పటికీ అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం ఆ పూటకి పక్షతాపం వ్యక్తం చేసి మృతుల కుటుంబాలకు నాలుగు ఐదులక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటిస్తూ చేతులు దులుపుకుంటున్నారే గాని ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు కావలసిన ముందు జాగ్రత్తలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారు అనేది వాస్తవం అని మాట్లాడడం జరిగింది ఇదే సందర్భంగా ఆకునమోని చంద్రయ్య యాదవ్ మాట్లాడుతూ. మంత్రి జూపల్లి కృష్ణారావు క్యాంపు కార్యాలయానికి కూతబెట్టి దూరంలో పట్టుమని మూడు కిలోమీటర్ల దూరంలో రామాపురం గ్రామ బస్టాండ్ కూడలి మరియు జమ్మి చెట్టు దగ్గర బీటీ రోడ్డుపై ఉన్న ఈ గుంతలను ప్రతినిత్యం వారు ఇటుక వెళుతున్నప్పుడు గమనిస్తున్నప్పటికీ ఈ బీటీ రోడ్డు గుంతలు పడి ఉన్న స్థానంలో సీసీ రోడ్డు నిర్మాణం చేసి ప్రమాదాలను అరికట్టాలని ఆలోచన మంత్రికి రాకపోవడం శోచనీయం దురదృష్టకరం అందుకే ఇప్పటికైనా స్థానిక ఆర్ అండ్ బి అధికారులు రవాణా శాఖ అధికారులు ముఖ్యంగా స్థానిక శాసనసభ్యులు మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు వెంటనే స్పందించి గుంతలు పడి ఉన్న ఈ బీటి రోడ్డు స్థానంలో సీసీ రోడ్డు నిర్మాణం చేసి ఈ రోడ్డుపై ప్రయాణం చేసే ప్రయాణికుల ప్రమాదాలను అరికట్టాలని ఆకునమోని చంద్రయ్య యాదవ్ సామాజిక నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు

## మద్దూరు మండల కేంద్రంలో భారీగా జనసేన పార్టీలో చేరికలు: డాక్టర్ మణికంఠ గౌడ్




**నారాయణపేట జిల్లా ప్రజల మీద ప్రజా జ్యోతి నవంబర్05:** నారాయణపేట జిల్లా మద్దూరు మండలంలోని వివిధ గ్రామ యువకులు మక్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం రోజు జనసేన పార్టీలో చేరారు. తెలంగాణ జనసేన పార్టీ నాయకత్వం ఆదేశాల మేరకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో పార్టీలో వివిధ గ్రామాలకు చెందిన యువకులు జనసేన పార్టీ కోసం తమవంతుగా కొడంగల్ నియోజకవర్గం లో కూడా పార్టీ బలోపేతం కోసం పనిచేస్తామని జనసేన పార్టీలో చేరడం జరిగింది పార్టీలో చేరిన వారు ఆంజనేయులు,అజయ్ కుమార్, గుండురాజ్, సదానంద్, నరేష్, పరమేశ్, రాఘవులు, అంజి, నాగేష్,రమేష్, చిన్న, కృష్ణ, శివరాజ్, రాజ్ తదితరులు. డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రజా సమస్యల కోసం ప్రశ్నించడం కోసం ఎంత దూరమైన వస్తాం అని చెప్పారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మక్తల్ నియోజవర్గ ముఖ్య నాయకులు గౌడి బాల్ రెడ్డి, శివ ప్రసాద్, భీమేష్ ముదిరాజ్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీదలకు అన్నదానం చేసిన హన్మంతు రెడ్డి



**అడ్డాకుల. నవంబర్ 05 (ప్రజా జ్యోతి)** కార్తీకమాసం పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం రిటైర్డ్ డి. ఆర్. ఓ హన్మంత్ రెడ్డి, రజిత దంపతులు జాతీయ రహదారి పై ఉన్న చక్రాపూర్ రోడ్ దగ్గర ఉచిత అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. గణపతి సచ్చిదానంద స్వామీజీ, దత్త విజయానంద తీర్థ స్వామీజీ ఆశీస్సులతో గత నాలుగు సంవత్సరముల నుండి ప్రతి పౌర్ణమికి అన్నదానం చేస్తున్నట్టు హనుమంతు రెడ్డి తెలిపారు. పక్కనే ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులు, చక్రాపూర్ గ్రామానికి వెళ్లే ప్రజలు, జాతీయ రహదారిపై వెళ్లే ప్రయాణికులు తమ వాహనాలను ఆపి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో జానంపేట మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## కార్తీక దీపాల కాంతులలో శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి దేవాలయం





**మల్దకల్ నవంబర్ 05(ప్రజా జ్యోతి డివిజన్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వెలసిన ఆది శిలాక్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పవిత్ర కార్తీక పౌర్ణమి సందర్భంగా కార్తీకదీప కాంతులతో వెలిగిపోయింది. అలాగే శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా పండితులు రమేష్ చారి, మధుసూదనాచారి, రవి నిర్వహించారు. కొండపల్లి గ్రామానికి చెందిన ఎం నరసింహులు దంపతులు కళ్యాణం జరిపించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. మల్దకల్ గ్రామానికి చెందిన భక్తుడు స్వామి వారికి 500గ్రాముల వెండి బహుకరించారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు దేవాలయం నుండి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా పలువురు అన్నదానంలో పాల్గొన్నారు. మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని గద్వాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నేరెళ్ల వెంకట హైమా పూజిత దంపతుల సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ నిర్వాహకులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి అర్చనలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రం బహుకరించారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు, ధీరేంద్రధాస్, శశాంక్ దాస్, పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

# గంగా మాతకు ప్రత్యేక పూజలు..నది ఒడ్డు తీరాన తల స్నానాలు..

- ప్రత్యేక దీపాలు హిందూ సాంప్రదాయం
- ముక్కోటి దేవతల అనుగ్రహాన్ని పొందడానికి
- కార్తీక పౌర్ణమి రోజు మహిళలు దీపారాధనలు
- కార్తీక పౌర్ణమి రోజు 365 వత్తులతో దీపాలు వెలిగిస్తే
- ఏడాది పాటు శుభం కలుగుతుందని నమ్మకం
- కార్తీక పౌర్ణమి రోజు ఉపవాసము ఉంటే
- కోటి పూజలతో సమానమైన ఫలితం కలుగుతుందని మహిళల నమ్మకం
- అరటి ఆకుల దుప్ప పడవలో దీపాలు పెట్టి
- కృష్ణానదిలో వదులుతున్న భర్త జనాలు







**కొల్లాపూర్ నవంబర్ 5 ప్రజా జ్యోతి.** సోమశిల గ్రామంలో పురాతనముగా వెలసిన లలితా సోమేశ్వర ఆలయం ఉన్నది. పక్కన పుష్కరాల ఘాటు దగ్గరనె స్నానాలు చేస్తున్న భక్తులు స్నానాలు ముగించుకొని దగ్గర్లో ఉన్న గంగమ్మ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ దీపారాధనలతో మొక్కుబడులు తీర్చుకుంటున్న భక్తజనాలు. అనంతరం అక్కడి నుండి శివాలయము ఆవరణలో గరుడ స్తంభం ఓంకారం దగ్గర ఉసిరికాయల దీపాలతో భక్తిశ్రద్ధలతో భక్తులు శివపార్వతుల దర్శనం కొరకు అధిక సంఖ్యలో భక్తులు. అనంతరం అక్కడే దగ్గర్లో ఉన్న తులసి చెట్టు దగ్గర పసుపు గంధంతో గంగా నీటితో అలికి ముగ్గులు వేసి ముగ్గుల లోపల దీపాలను పెట్టి వెలిగించి మొక్కుబడులు తీర్చుకుంటున్న భక్తులు. లలిత సోమేశ్వర స్వామి దేవాలయంలో శివలింగ రూపంలో ఉన్న శివయ్యను దర్శించుకోవడానికి క్యూలో శివపార్వతి దర్శనం కొరకు నిలబడి భక్తులు. కొందరు భక్తులు కృష్ణానది ఒడ్డున స్నానా జపాలు చేసుకుని అరటి ఆకుల డొప్పలతో దీపాలను వెలిగించి కృష్ణానదిలో వదిలి గంగాదేవి దర్శనం చేసుకోవడానికి వచ్చిన భక్తులు. సోమశిల ప్రాంతము పర్యటక కేంద్రముగా ఉన్నందున ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి శివపార్వతుల దర్శనం చేసుకుంటున్న భక్తు జనాలు. కార్తీక పౌర్ణమి సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి జిల్లాల నుండి మండలాల నుండి వస్తున్న భక్తులకు అక్కడ ఏర్పాటు ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు ఆలయ కమిటీ మరియు కొల్లాపూర్ పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షులు కేతూరి నారాయణ పరిశీలించారు. రెండు గట్ల మధ్యలో ఉన్న సముద్రం అలలను చూడడానికి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి సెల్ఫీలతో ఫోటోలు దిగుతున్న కుటుంబ సభ్యులు, మరియు ఆలయానికి వచ్చే భక్తులకు మిఠాయి జిలేబి కారా పళ్ళు పూలు టెంకాయలు దేవునికి సమర్పించడానికి భక్తులకు ఏర్పాట్లు ఆలయ ఆవరణలో చేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా అక్కడే భక్తులు వంటావార్పులతో కుటుంబ సభ్యులతో భోజనాలు ఏర్పాట్లు కూడా వచ్చిన భక్తులు చేసుకున్నారు. లలితా సోమేశ్వర స్వామి ఆలయానికి పురాణ చరిత్రగా ఉన్న శివపార్వతుల దేవాలయానికి మరియు పక్కలో ఉన్న గంగమ్మ దేవి దేవాలయము అదేవిధంగా పుష్కర ఘాట్లు దగ్గర స్నానాలు సోమశిల పర్యటక కేంద్రంలో ఉన్న అందాలను కుటుంబ సభ్యులతో తిలకిస్తూ భక్త జనాలు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సోమశిల పర్యట కేంద్రంలో ఉన్న అందాలను చూడడానికి మరియు కార్తీక పౌర్ణమి సందర్భంగా హైదరాబాదు నుండి వస్తున్న భక్తులు. సోమశిల పుణ్యక్షేత్రంలో నెల రోజులుగా కార్తీక పౌర్ణమి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు అక్కడికి వచ్చి శివపార్వతుల దర్శనం తీసుకొని పర్యట కేంద్రంలో ఉన్న అందాలను తిలకిస్తే ఆనందాలు వ్యక్తం చేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా కొల్లాపూర్ ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులు భక్తజనాలకు ఏర్పాట్లు చేసిన రవాణా సంస్థ ఆర్టీసీ. కార్తీక పౌర్ణమి రోజు శివపార్వతులను దర్శనం చేసుకున్న తర్వాత అక్కడి నుండి ప్రకృతి అందాలను కుటుంబ సభ్యులతో తిలకిస్తున్నారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి నాడు కార్తీక పౌర్ణమి యావత్ ప్రజానీకం మహిళలు జరుపుకుంటారు. ఈ సంవత్సరం కార్తీక పౌర్ణమి నవంబర్ ఐదు బుధవారం వచ్చింది కాబట్టి ఆడపడుచులు కార్తీక పౌర్ణమి నాడు పూజలు ఉపవాసాలు దీపారాధన నది స్నా నా ఇలా భక్తులు శివుని అనుగ్రహం పొందడానికి పాటిస్తూ ఉంటారు. కొంతమంది రకరకాల పరిహారాలు కూడా పాటిస్తూ ఉంటారు. అదేవిధంగా కార్తీక పౌర్ణమి రోజు 365 దీపాలు వెలిగించే విధానము ఆడపడుచులు ముఖ్యంగా కార్తీక పౌర్ణమి రోజున పాటిస్తారు. తెల్లవారుజామున నిద్ర లేచి దీపారాధన చేస్తారు మహిళలు నదిలో స్నానం ముఖ్యంగా అలా చేయడం వలన. చేసిన పాపాలన్నీ వైదలిగి పోతాయని ఆడపడుచులకు నమ్మకం మరియు అఖండ భగీరథుడు శివపార్వతులను దర్శనం లభిస్తుంది అన్న ఓ నమ్మకం మహిళలకు. ఒకవేళ నదిలో స్నానం చేయలేని వారు గంగాజలం లేదా పసుపు స్నానం చేసే నీళ్లలో కలుపుకొని పుణ్య నదుల పేర్లు మదిలో తలుచుకొని స్నానం చేస్తారు అదేవిధంగా గడపలకు పసుపు రాసి బొట్టు పెట్టి బియ్యం పిండితో ఇంటి ముందు నువ్వు వేసి ఇంటికి మామిడి తోరణాలు కట్టి గుమ్మం గుమ్మం ముందు అందంగా ఉండే ముగ్గులు దీపారాధనలో అష్ట ఐశ్వర్యాలు కలగాలని మహిళలు కార్తీక పౌర్ణమిని జరుపుకుంటారు. పౌర్ణమి వచ్చేస్తోంది. ఆ రోజు చేసే పూజలకు, ఉపవాసాలకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. ఆ రోజు ఉపవాసము ఉంటే కోటి పూజలతో సమానమైన పుణ్య ఫలితం కలుగుతుంది. కార్తీక పౌర్ణమి నాడు నది స్నానం ఆచరించినా, వన భోజనాలు చేసినా, ఉసిరి దీపాన్ని వెలిగించినా ఎన్నో రెట్లు ఫలితం ఉంటుంది అని మహిళల నమ్మకం.

# ఎమ్మెల్యే కృషి వల్లే రూ.824 కోట్లు మంజూరు

- సీఎం, ఎమ్మెల్యేకు కృతజ్ఞత తెలిపేలా నేడు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ
- డీసీసీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ




**మహబూబ్ నగర్ నవంబర్ 05 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కృషి వల్లే మహబూబ్ నగరంలో అందర్ డ్రెయినేజీకి రూ.603 కోట్లు, తాగునీటి పైపులైన్ వ్యవస్థ కోసం రూ.221 కోట్లు మంజూరైనట్లు డీసీసీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో ఎన్నడూ ఇంతస్థాయిలో పట్టణ అభివృద్ధి కోసం నిధులు మంజూరుకాలేదన్నారు. మహబూబ్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే కృతనిశ్చయంతో ఉన్నారని అన్నారు. ఇంతభారీ స్థాయిలో నిధులు మంజూరైనందుకు గురువారం సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిలకు కృతజ్ఞత తెలిపేలా పట్టణంలో భారీ మోటార్ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని అన్ని వార్డుల నుంచి కాంగ్రెస్, అనుబంధసంఘాల నాయకులు, కార్యకర్తలు ఉదయం 10.30 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకోవాలని, అక్కడి నుంచి మోటార్ బైక్ లతో అంబేద్కర్ చౌరస్తా, ఆర్టీసీ బస్టాండ్, న్యూటౌన్, మెట్టుగడ్డ మీదుగా శ్రీనివాసకాలనీ వరకు వెళ్లి అక్కడనుంచి తిరిగి క్లాక్ టవర్ వరకు ర్యాలీ ఉంటుందని తెలిపారు. అనంతరం కృతజ్ఞతసభ నిర్వహిస్తామని అన్నారు. ఈ బైక్ ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, జిల్లా మత్స్యసహకార సంఘం పర్సన్ ఇన్చార్జ్ గోనెల శ్రీనివాసులు, ఐఎన్టీయుసి జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్, కాంగ్రెస్ మైనార్టీ విభాగం అసెంబ్లీ అధ్యక్షులు ఫకృద్దీన్ ఖురేషి తదితరులు పాల్గొన్నారు.

# గుంతలుగా మారిన ఖాజీపూర్ రహదారి

- వాహనదారులకు ప్రజలకు ఇబ్బందులు - ప్రభుత్వం పనులు మొదలుపెట్టారు..?వదిలేశారు..!
- రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలని ప్రజల ఆవేదన



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి నవంబర్05:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామానికి వెళ్లే రహదారి గుంతలుగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కోట్ల రూపాయలతో ఖాజీపూర్ గ్రామానికి ప్రభుత్వం రోడ్డు మంజూరు చేయడం అయిన కూడా ఖాజీపూర్ రోడ్డు ప్రక్కల మట్టి తీసి వదిలేయడం జరిగింది. ఖాజాపూర్ గ్రామ రోడ్డును తొందరగా పూర్తి చేయాలని వాహనదారులు కోరుతున్నారు. మద్దూర్ మండలంలోని వివిధ గ్రామాల అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయలతో గ్రామాలకు బీటీ, సీసీరోడ్ల వేయాలని ఆదేశాలున్న ఆచరణలో లేదు అని ప్రజలు ఆరోపిస్తున్నారు. మద్దూర్ మండల కేంద్రం నుంచి ఖాజీపూర్ వరకు కోట్ల రూపాయలతో గతంలో బీటీరోడ్డు నిర్మాణం ప్రారంభించారు కానీ పనులు జరగడం లేదు. రోడ్లు గుంతలమయంగా కావడంతో ప్రజలు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రోడ్డు మార్గం ద్వారా కర్ణాటక పరిసర ప్రాంతమైన యానగుంది వరకు ద్విచక్ర వాహనలు,కార్లు,బస్సులలో ప్రజలు ఎక్కవగా ప్రయాణాలు సాగిస్తుంటారు. అధ్వానంగా మారిన రోడ్లను అధికారులు స్పందించి వెంబడే బాగు చేయించాలని వాహనదారులు కోరుకుంటున్నారు. నడిరోడ్డుపై కల్వర్టు శిథిలా వ్యవస్థకు చేరి గుంతగా మారింది. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది కావున అధికారులు ప్రభుత్వం స్పందించి తొందరగా రోడ్డు పనులు పూర్తి చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి
- నూతన ఇందిరమ్మ ఇండ్లను ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
- లబ్ధిదారులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ నవంబర్ 05 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అనే కలను సాకారం చేయడం ప్రభుత్వం యొక్క లక్ష్యం అని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. రాజాపూర్ మండలంలోని రంగారెడ్డి గూడ గ్రామంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను బుధవారం జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు గౌరవప్రదమైన నివాసం లభిస్తోందనీ తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రతి అర్హత గలకుటుంబం కు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం జరిగేలా కృషి చేస్తాం" అన్నారు. తరువాత ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, కలెక్టర్ విజయేందిర బోయి లబ్ధిదారులతో కలిసి భోజనం చేశారు. గ్రామ ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ పేదల సొంతింటి కల నిజం చేయాలనే లక్ష్యం తో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం కు లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. లబ్ధిదారులు మంజూరు చేసిన ఇండ్లను నిర్మాణం చేసుకోవాలని, ప్రభుత్వం సూచించిన డిజైన్ ప్రకారం నిర్మాణం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో పంచామృత సహిత మహా రుద్రాభిషేకం

## ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో కార్తీకపౌర్ణమి సహస్ర బిల్వార్చన కార్యక్రమం

**ఎల్కతుర్తి నవంబర్ 05 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామంలోని శ్రీ పశుపతినాథ్ దేవాలయం(శివాలయం)లో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తిశ్రద్ధలతో పంచామృత సహిత సామూహిక మహా రుద్రాభిషేకం, సహస్ర బిల్వార్చన దూప దీపార్చనా కార్యక్రమం బుధవారం ఉదయం ఘనంగా నిర్వహించబడింది. ఉదయం బ్రహ్మముహూర్తం నుంచే వేదపండితులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి బిల్వదళాలతో ప్రత్యేక అర్చన జరగగా, ఆలయ పరిసరాలు "ఓం నమః శివాయ" ఓం శ్రీ పశుపతినాథయ నమః నినాదాలతో మార్మోగాయి. మహిళా భక్తులు దీపాలు వెలిగించి స్వామిదర్శనం కోసం తరలి వచ్చారు.సాయంత్రం 6 గంటలకు ఆకాశదీప ప్రజ్వలన తోపాటు ఈశ్వరలింగ దీపార్చన అష్టోత్తర శతనామార్చన నిర్వహించారు. భక్తులు ఆలయ అర్చకులకు దీపదానములు సమర్పించి స్వామివారి ఆశీస్సులు పొందగా, అనంతరం తీర్థప్రసాద వితరణ నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ సదా నిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ,కార్తీక పౌర్ణమి రోజున శ్రీ గౌరీ సమేత పశుపతినాథ్ స్వామికి పంచామృత సహిత సామూహిక రుద్రాభిషేకం, సహస్ర బిల్వార్చన చేయడం మహాపుణ్యప్రదమని, దీపదానం ఆత్మశాంతి కుటుంబ సౌభాగ్యాన్ని ఆయురారోగ్యాలను ప్రసాదిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ చైర్మన్ గంజి భావనబుషి, కమిటీ సభ్యులు,యువకులు, మహిళా భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు.





# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

**– కార్తీక స్థానం శివ పూజ**
**– శివాలయంలో దీపోత్సవం**

**ఏటూర్ నాగారం నవంబర్ 05 ప్రజాజ్యోతి :** మండలంలో బుధవారం కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్తిక పౌర్ణమి పర్వదినం సందర్భంగా బోలా శంకరుడైన ఆ పరమ శివుడు ప్రజలందరికీ సకల సౌభాగ్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని పార్థిస్తూ మండల ప్రజలు తెల్లవారుజామున పవిత్ర గోదావరి నదిలో తల స్థానాలు ఆచరించి శివాలయంలో దీపాలు వెలిగించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి హిందూ ధార్మికంగా చాలా పవిత్రమైన రోజు. కార్తీక మాసం చివరి రోజు ఇది ఈ రోజున శివుడు, విష్ణువు, కార్తికేయుడు, తులసీదేవి పూజలు విస్తృతంగా నిర్వహించారు అనేక పుణ్యకార్యాలు చేస్తే వాటి ఫలితం అనేక రెట్లు పెరుగుతుందని శాస్త్రాలు చెబుతాయి. కార్తీక పౌర్ణమి రోజున ధార్మిక కార్యక్రమాలు ఉదయం స్నానం (పవిత్ర స్నానం నది, వాగు లేదా ఇల్లు వద్ద సూర్యోదయానికి ముందు స్నానం ఆచరించారు. దీన్ని "కార్తీక స్నానం" అంటారు. స్నానం తర్వాత దీపారాధన చేసి దేవతలను పూజిస్తారు. దీపారాధన దీపములు వెలిగించడం ఇంటి ముందు, దేవాలయంలో, నదీ తీరంలో, వృక్షాల క్రింద దీపాలు వెలిగించారు. దీన్ని "దీపోత్సవం" అని కూడా అంటారు. ప్రత్యేకంగా శివాలయాలు, విష్ణు ఆలయాలు దీపాలతో అలంకరించబడాయి. శివ పూజ / కేశవ పూజ శివలింగానికి అభిషేకం పాలు, నీరు, తేనెతో "ఓం నమః శివాయ" జపం, "విశ్ణు సహస్రనామం", "శివ సహస్రనామం" పారాయణంతో ఘనంగా అభిషేకాలు నిర్వహించారు. తులసీ పూజ & తులసీ వివాహం తులసీదేవి పూజ చేస్తారు. తులసీ వివాహం విష్ణువుతో లేదా శాలిగ్రామంతో నిర్వహించారు. ఇది పవిత్ర వివాహోత్సవంగా భావిస్తారు. ఉత్సవాలు & సాంస్కృతిక కార్యక్రమాలు దేవాలయాలలో దీపోత్సవంను దేవాలయాలను వేలాది దీపాలతో ఘనంగా అలంకరించారు. భక్తులు హారతులు, సంగీత నృత్య కార్యక్రమాలు నిర్వహించారు. ఆకాశ దీపాలు (దీపాలు వదలడం పుణ్యక్షేత్రాల్లో, గ్రామాల్లో, నదీ తీరంలో దీపాలు వదలడం జరిగింది. ఆధ్యాత్మిక ప్రాముఖ్యత శివుడు కార్తికేయుడికి జ్ఞానం ఇచ్చిన రోజుగా, ప్రజలు భావిస్తారు. అలాగే తులసీదేవి శాలిగ్రాముడిని వివాహం చేసుకున్న రోజుగా భావిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ప్రసాద్ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# నేటి నుంచి రాయపర్తి గురుకుల పాఠశాలలో ప్రారంభంకానున్న 11వ జోనల్ క్రీడలు

**– నేటి నుండి ఈనెల 8వరకు జరగనున్న పోటీలు**



**రాయపర్తి నవంబర్ 5 ప్రజాజ్యోతి :** రాయపర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 11వ జోనల్ స్పోర్ట్స్ టోర్నమెంట్స్ నేటి నుండి ఈనెల 8వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ సరిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, వరంగల్ అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జెడ్ ఓ విద్యా రాణి, డి సి ఓ అపర్ణ ఈ కార్యక్రమంలో పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ జోనల్ పోటీలకు 14 పాఠశాలల నుండి 1190 మంది విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్నట్టు తెలిపారు. అన్ని పాఠశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. క్రీడ పోటీలు నిర్వహించే గ్రౌండ్ తో పాటు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు.ఈ పోటీలలో ఖో ఖో, కబడ్డీ,వాలీబాల్, హ్యాండ్ బాల్, బాల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, చెస్, క్యారం,అథ్లెటిక్స్, లను అండర్ 14,17, 19 ఇయర్స్ విభాగాల్లో క్రీడా పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి కొండ సురేఖ, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,కలెక్టర్ సత్య శారద, జెడ్పో విద్యా రాణి, స్పోర్ట్స్ ఆఫీసర్ రుత్మని పాల్గొననున్నారనీ వారు తెలిపారు.

# మొక్కజొన్న విత్తన కంపెనీలతో జాగ్రత్తలు వహించాలి

**– రైతులు నకిలీ విత్తనాలతో మోసపోవద్దు**
**– కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు**




**ఏటూరు నాగారం నవంబర్ 05 ప్రజాజ్యోతి :** రైతులు మొక్కజొన్న ఏజెంట్లను ఎన్నుకునే విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని వారితో అగ్రిమెంట్ రాయించుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న ఏజెంట్ మొక్కజొన్నకు అనువైన భూమిన కాద అని రైతులతో చర్చించాలని మొక్కజొన్నకు అనువైన భూమి అయితే మొక్కజొన్నను పంట పండించేందుకు అగ్రిమెంట్ చేసుకోవాలని అలా కాక రైతులను మోసం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని మొక్కజొన్న వెయ్యాలని చెప్పే ఏజెంటు అగ్రిమెంట్ రాసిస్తేనే మొక్కజొన్నను వేసుకోవాలని రైతులను చిటమట రఘు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, నాయకులు గంపల శివకుమార్.పోలబోయిన గోపాల్, సాధనపెల్లి లక్ష్మయ్య, తూర్పటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# లెంకలగడ్డలో సుడిగాలి బీబత్సం

**– సుమారు 10 ఎకరాల వరకు పంట నష్టం**
**– అటవీలో చెట్లు పడ్డట్టు సమాచారం**

**పలిమెల నవంబర్ 5 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం లెంకలగడ్డ గ్రామంలో సుడిగాలు బీభత్సం సృష్టించిన సంఘటన మంగళవారం రోజున చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన సమాచారం ప్రకారం పంకెన అటవీ మార్గం నుండి లెంకలగడ్డ పంట పొలాల వైపుగా సాయంత్రం వర్షం పడే ముందు సుడిగాలు ఒక్కసారిగా బీబచ్చం సృష్టించాయని తెలుపుతూ గోదావరి మీదుగా అటవిలో నుండి చెట్లను పడేసుకుంటూ సుడులు తిరుగుతూ పంట చెన్ల వైపుగా వచ్చిందని మొదటగా ఆకుల శ్రీకాంత్ మిర్చిపంట తో పాటు పత్తి పంట వేసిన బండారి భాస్కర్ చెన్ల గుండా పలువురి పంట చెన్లు లోకి వెళ్ళి సుమారు పది ఎకరాల వరకు పంటను నష్టం చేసిందని తెలిపారు. ఒక మహిళ పంట చెన్లో పని చేస్తుండగా గాలికి పైకి ఎగిరి పడ్డది అని తెలిపారు. పంట నష్టాన్ని అధికారులు అంచనావేసి ప్రభుత్వం నుండి రైతులకు నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరాలు.





# రిజర్వేషన్లు అమలు చేసే వరకు ఉద్యమం ఉధృతం చేస్తాం

**– టేకుమట్ల జేఏసీ మండల కన్వీనర్ నేరెళ్ల రామకృష్ణగౌడ్**



**టేకుమట్ల నవంబర్ 5 ప్రజాజ్యోతి :** కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేవరకు ఎస్సీ,ఎస్టీ, బీసీ,సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామని టేకుమట్ల మండల జేఏసీ కన్వీనర్ నేరెళ్ల రామకృష్ణగౌడ్ అన్నారు."మేము ఎంతో మాకు అంత" అనే నినాదంతో బీసీలకు విద్యా,ఉద్యోగ రాజకీయల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాదు ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు తలపెట్టిన నాలుగు రోజుల దీక్ష లోబుధవారం టేకుమట్ల మండల బీసీ రిజర్వేషన్ సాధన సమితి జేఏసీ కన్వీనర్ నేరెళ్ల రామకృష్ణగౌడ్ హాజరై దీక్షలో పాల్గొని మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఉస్మానియా యూనివర్సిటీలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు బిసి వాదాన్ని బలపరుస్తూ తమ తమ ప్రాంతాల్లో ప్రజలను ఏకం చేస్తూ బీసీ రిజర్వేషన్ సాధించేవరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు పాల్గొన్న ప్రతి ఉద్యమం ఫలించిందని నేడు బీసీ రిజర్వేషన్ సాధించేవరకు విద్యార్థి లోకం ఉద్యమాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్,టి. చిరంజీవులు,భీమ్ డ్రం ఓయు ప్రెసిడెంట్ మాదుగుల వెంకట్ సామ్రాట్,కేవీ గౌడ్, రాజారాం యాదవ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ దినోత్సవంపై ప్రచారం

**వరంగల్ సిటీ, నవంబర్ 05(ప్రజాజ్యోతి) :** భారత ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోడీ, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మేరా యువభారత్ డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ మరియు దేవీలాల్ నాయక్ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 'అమ్మ పేరు మీద ఒక మొక్క నాటాలి' అనే కార్యక్రమాన్ని పోలేపాక సందీప్ కళారంజని కళాబృందం ద్వారా వరంగల్ బస్ స్టాండ్ మరియు శంభునిపేట లేబర్ అడ్డాలో ప్రచారం నిర్వహించారు.

కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం, చెట్లను పెంచడంపై పాటలు నాటికలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక రిషి నందు ట్రస్ట్ వ్యవస్థాపకులు ట్రస్ట్ కొల్లూరు కొల్లూరీ యోగానంద్ పాల్గొని చెట్ల వల్లే కలిగే ప్రయోజనాల గురించి వివరిస్తూ ఇంటి చుట్టూ ఆవరణలో పండ్ల, నీడ చెట్లు, ఆయుర్వేద చెట్లు పశుగాసం కొరకు చెట్లు, నేలకోత ఆపు చెట్లు ఇలా ఇంటి చుట్టూ చెట్లు ఉంటే ఒంటికి ఎంతో మంచిది అని, చెట్ల వల్ల సర్వ రోగాలు పోతాయని వివరించారు. కార్యక్రమంలో కళా బృందం సభ్యులు పోలేపాక సందీప్, కరుణాకర్, రమ, లక్ష్మణ్, పీ సరిత మరియు సుమారు 500 మంది యువకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రచార జోరు

**– ఇంటింటి ప్రచారంలో నాయిని, కావ్య, నవీన్ యాదవ్..**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 05,(ప్రజా జ్యోతి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ నవీన్ యాదవ్‌కు మద్దతుగా బుధవారం రోజు బోరబండ డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, ఉప ఎన్నికల ఇంచార్జ్‌గా వ్యవహరిస్తున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శన చేస్తూ ప్రజలతో మమేకమై, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పథకాలను వివరించారు. నవంబర్ 11వ తేదీన జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ "హస్తం" గుర్తుకు ప్రజలు ఐక్యంగా ఓటు వేసి శ్రీ నవీన్ యాదవ్ ను ఘన విజయం సాధింపజేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జనహితమే మా ధ్యేయం. ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పతాకం ఎగరనుంది. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే హస్తం గుర్తుకు ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రేస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**– కండువా కప్పి ఆహ్వానించిన వరంగల్ కుడా చైర్మన్**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 05,(ప్రజాజ్యోతి) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ బిఆర్ఎస్ పార్టీకి చెందిన వార్డు సభ్యులు జి.రాము, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు అంజద్ అలీ, ఎండి జావిద్, ఎండి ఆసిఫ్‌లు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై రమేష్ నాయక్ ఆధ్వర్యంలో వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, విజయ డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా వారికీ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.

# సిరికొండ ఆత్మీయ పరామర్శ,

**శాయంపేట నవంబర్ 5 ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలో సీనియర్ నాయకులు ఉద్యమ నాయకుడు ,తెరాస మాజీ మండల అధ్యక్షుడు బలిజ నరసింహారావును మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి కలిసి ఆత్మీయంగా పలకరించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. నాటి ఉద్యమ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం ఇటీవల ప్రమాదానికి గురైన టిఆర్ఎస్ నాయకుడు రాజమహమ్మద్, భార్య ఫౌజియ ను పరామర్శించారు. కొన్ని రోజుల క్రితం రాజమహమ్మద్ అతని భార్య ఊరికి వెళ్తున్న క్రమంలో మాందారి పేట రంగనాయకుల బోడు దగ్గర హఠాత్తుగా అడవి పంది బైక్ ను తాకడంతో ఇద్దరు కింద పడటంతో ఫౌజియాకు తీవ్ర గాయాలయ్యాయి. పక్కటెముకలు విరిగి తలకు రక్తస్రావం కావడంతో హుటాహుటిన హనుమకొండ లో ని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. వారిని పరామర్శించిన సందర్భంలో ధైర్యంగా ఉండాలని అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. వారి వెంట మాజీ మండల అధ్యక్షుడు గుర్రం రవీందర్, బగ్గి రమేష్, పొడిశెట్టి గణేష్, నిమ్మల మహేందర్, దుంపల మహేందర్,పల్లెబోయిన సారయ్య, కరుణాకర్, అరికిల్ల విజయ్, ప్రభాకర్, శంకర్, శ్రీనివాస్, అశోక్, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించిన ఎస్సై అక్కినేపల్లి ప్రవీణ్ కుమార్

**ముఖ్య అతిథులుగా సీఐ పులి రమేష్**



**ఎల్కతుర్తి నవంబర్ 05 (ప్రజాజ్యోతి) :** విద్యార్థులకు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కార్యక్రమం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సిఐ పులి రమేష్ మాట్లాడుతూ, విద్యార్థులు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు ఉదయం ఐదు గంటల నుండి బ్రహ్మ ముహూర్తంలో లేచి ఏడు గంటల వరకు చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. రోజు ఉదయం దినపత్రికలను చదివి లోకజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ బుచ్చి లింగం, పోలీస్ సిబ్బంది భాస్కర్ రెడ్డి,రాజు, స్వరూప, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ గొప్ప ప్రారంభం..

**హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 5 (ప్రజాజ్యోతి) :** ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్‌ను చారిత్రక నగరం అయిన వరంగల్‌లో నెలకొల్పారు. వరంగల్ స్టేషన్ రోడ్‌లోని సునిల్ థియేటర్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఈ ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్‌ను గురువారం ప్రముఖ సినీ నటీ కుమారి శ్రీలీల ప్రారంభించనున్నట్లు షాపింగ్ మాల్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కానున్నట్లు వారు తెలిపారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**– ది రైతుసేవా సహకార సంఘం చైర్మన్ తోట రమేష్.**



**మంగపేట, నవంబర్ 05 ప్రజాజ్యోతి :** దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని రైతు సేవా సహకార సంఘం చైర్మన్ తోట రమేష్ అన్నారు. ది రైతు సేవా సహకార రైతు సహకార సంఘం అధ్యర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సోమవారం సహకార సంఘం చైర్మన్ తోట రమేష్ ప్రారంభించారు. ఈ సందర్బంగా సహకార సంఘం చైర్మన్ తోట రమేష్ మాట్లాడుతూ మండలంలోని రైతుల అవసరాలకు అనుగుణంగా బోర్ నర్సాపురం, వాడగూడెం, బుచ్చంపేట, మల్లూరు, నర్సింహాసాగర్ గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సహకార సంఘం అధ్యర్యంలో ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన విధంగా మద్దతు ధర చేలించనున్నట్లు తెలిపారు.కావున రైతులు తాము పండించిన ధాన్యాన్ని రైతు సహకార సంఘ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మెన్ కాడబోయిన నరేందర్, డైరెక్టర్ లు దేగల అధినారాయణ, నర్రా శ్రీధర్, రైతులు మైల జయరాం రెడ్డి, కొత్త సత్యనారాయణ, పూసాల కనకం, మైల శ్రీనివాస్, పూజరి సమ్మయ్య, గంట మహేష్, చిట్టి తిరుపతి, కాంద్ర వెంకటేశ్వర్లు, రేసు రమేష్, ఈడ్పుగంటి దేవేందర్, ఉద్గుల శ్రీనివాస్, సెంటర్ల ఇంచార్జ్ లు, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి

## కృష్ణానది తీరంలో కార్తిక శోభ.. పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు
## శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి

**నాగార్జునసాగర్, నవంబర్ 5 (ప్రజా జ్యోతి):** కార్తీక పౌర్ణమి వేడుకలను భక్తులు భక్తి శ్రద్ధలతో బుధవారం ఘనంగా జరుపుకు న్నారు,ఉదయమే పుణ్య స్నానాలు ఆచరించి ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేపట్టారు,నాగార్జున సాగర్ నందికొండ పట్టణం లోని పైలన్ కాలనీ,హిల్ కాలనీలలో ఉన్న శివాలయాలకు భక్తులు పోటెత్తారు,పైలన్ శివాలయం విజపి పుష్కర ఘాట్ వద్ద భక్తులు తెల్లవారు జామునుంచే భక్తిశ్రద్ధలతో కృష్ణానది పుణ్య స్థానాలు ఆచరించి కృష్ణా నదిలో కార్తీక దీపోత్సవం చేపట్టారు,భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ జూనూతల సుధాకర్ శాస్త్రి,వేద పండితులుజూనూతుల త్రివేది,తెల్లవారుజాము నుంచే భక్తులకు, అయ్యప్పస్వాములకు,ఆంజనేయ స్వాములకు,ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే కన్యకా పరమేశ్వరి,మార్కండేయ ఆలయలో భక్తుల భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు, హిల్ కాలనీ,లోని మల్లయ్య స్వామి,శివాలయం,సత్యనారాయణ స్వామి దేవాలయాలకు భక్తులకు బారులు తీరారు ఆలయాల అర్చకులు భక్తులకు ప్రత్యేకపూజలు నిర్వహించారు దీంతో ఆలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి,కార్తీక మాసం సందర్భంగా సత్యనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు,పైలన్ కాలనీ విజపి పుష్కర ఘాట్ కృష్ణా నదిలో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ స్పెషల్ ప్రొడక్షన్ ఫోర్స్ ఆర్ఐ శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా కృష్ణ నది పుణ్యస్నానాన్ని ఆచరించారు,అలాగే నాగార్జునసాగర్ ప్రధాన జల విద్యుత్ కేంద్రం ప్రాజెక్ట్ స్పెషల్ ప్రొడక్షన్ ఫోర్స్ ఆర్ఐ ప్రతాప్ నాయుడు కుటుంబ సమేతంగా కృష్ణా నదిలో పుణ్య స్నానం ఆచరించి కృష్ణ నదిలో కార్తీక దీపోత్సవం,చేశారు,కార్తీక పౌర్ణమి సందర్భంగా పట్టణ ఎస్ఐ ముత్తయ్య ఆలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు,

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**గుండాల నవంబర్ 05( ప్రజా జ్యోతి) :** మండలంలో ఉన్న రైతులందరూ పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోని సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని





పశువుల ఆరోగ్యాన్నీ పరిరక్షించుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ యాకుబ్ అన్నారు,గుండాల మండలంలోని తుర్కల షాపురం,వంగాల గ్రామాల్లో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీకాలు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు కార్యక్రమంలో భాగంగా సుమారు 496 పశువులకు టీకాలు వేయడం జరిగింది అని తెలిపారు ఈకార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ రాజు గోపాలమిత్రలు గోవిందు, కిష్టయ్య ,శ్రీను,నరేష్,శేఖర్ సోమశేఖర్ మరియు రైతులు పాల్గొన్నారు.

## చిట్టి చేతులతో పచ్చని సందేశం
### తండ్రి ప్రేరణతో బాలల చేతుల్లో మొక్కలు

**కోదాడ టౌన్,నవంబర్ 05 (ప్రజా జ్యోతి):** కోదాడ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వాకర్స్ ట్రాక్ ఏరియాలో పచ్చదనానికి నాంది పలుకుతూ మైదాన సుందరీకరణ కోసం మొక్కలు నాటారు. బుధవారం పాఠశాల ఆవరణంలో చిన్నారుల చిట్టి చేతులతో మొక్కలు నాటించడం ద్వారా





పర్యావరణ పరిరక్షణకు తండ్రులు, ఉపాధ్యాయులు చక్కని సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టీజీ ఆర్ఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి ఆర్. జానకిరామ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, “ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటి, దానిని సంరక్షిస్తేనే పచ్చని కోదాడ సాధ్యమవుతుంది” అన్నారు. వాకర్స్ ట్రాక్ సుందరీకరణకు తాను తోడ్పాటున అందిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. హైస్కూల్ ఉపాధ్యాయులు బడుగుల సైదులు, వ్యాయామ ఉపాధ్యాయుడు జి. రవి, వాలీబాల్ క్రీడాకారుడు పాముల భాస్కర్, సాయి శ్యామ్ సైదులు, వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. చిన్నారుల చేతుల్లో పచ్చని మొక్కలు నాటడం చూసి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.

## రైతులకు ఎలాంటి నిబంధనలు కొర్రీలు లేకుండా పత్తి కొనుగోలు చేయాలి

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం**

**రామన్నపేట నవంబర్ 5 ప్రజా జ్యోతి**
రామన్నపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పత్తి పంట సాగు చేస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి రైతులను చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి పకృతి వాతావరణం సహకరించక నెల రోజుల నుండి ఎడతెరిపిలేని వర్షాలకు రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది ఇప్పటికే పత్తి సాగుకు పెట్టుబడి పెరిగి కూలీలు దొరకక నిండా మునిగిన రైతులకుతాజాగా ప్రభుత్వాలు తీసుకొచ్చిన కొత్త నిబంధనలతో స్లాట్ విధానంలో పత్తి



అమ్మకానికి ముందే స్లాట్ బుక్ చేసుకోవడం ఓటీపీ సమస్యలు ఒక ఎకరంకు 7 ఏడు క్వింటాళ్ల పత్తి దిగుబడిని మాత్రమే కొనుగోలు చేస్తామని తేమశాతం 8 నుండి 12 శాతం వరకు ఉంటే మాత్రమే దిగుబడి చేసుకుంటామని పత్తి కేంద్రం వద్ద అధికారులు చెప్పుతుండడంతో తేమ శాతం ఎక్కువ రావడం వల్ల పత్తి కొనుగోలు చేయడం లేదు ఏమి చేయాలో అర్థం కాక రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో దళారుల వద్ద తక్కువ ధరలకు క్వింటాకు5000 నుండి6000 అమ్ముకొని రైతులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుంది కావున రైతులుగత సంవత్సరం మాదిరిగానే రైతులకు ఎకరంకు 12 క్వింటాళ్ల పత్తిని సిసిఐ కొనుగోలు చేయాలని తేమ శాతం ఎక్కువగా ఉన్న కొనుగోలు చేయాలని పత్తి అమ్మకానికి స్లాట్ విధానాన్ని రద్దు చేసి రైతు ఇష్టమున్న కాటన్ మిల్లు వద్ద పత్తి అమ్ముకోవడానికి అవకాశం కల్పియాలని ఈ సంవత్సరం తీసుకొచ్చిన కొత్త నిబంధనలను వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాలను కోరడం జరిగింది

# అమ్మా నాన్నా లేరు.. నడవలేను!!

**కానీ బతకాలి అని పోరాడుతున్న చింటూ!**

**అక్షరాలు దిద్దాల్సిన చేతులే బతుకుదెవరు కోసం అడుక్కోవాల్సి వస్తుంది**


**ఈ అనాథ పసి బాలుడికి దిక్కెవరు?**

**చిన్నారి చింటూ కళ్లలో నిండిన కన్నీరు ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూస్తున్న చింటూ**

**దేవరకొండ, నవంబర్ 5 (ప్రజాజ్యోతి):** జీవితం చిన్నదే అయినా బాధలు పెద్దవిగా



మారాయి. నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలోని కొండమల్లేపల్లి మండలం కోల్ ముంతల్ పహాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని మంత్రియా తండాకు చెందిన చిన్నారి చింటూ జీవితం



చూసిన వారంతా కళ్లలో నీళ్లు తెచ్చుకుంటున్నారు. పిల్లలతో కలిసి తండాలో ఆడుకుంటూ పడ్డ ప్రమాదం అతని జీవితాన్ని చీకటిలోకి నెట్టింది. చిన్న వయసులోనే వెన్నెముక విరిగిపోవడంతో గాంధీ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించగా అది విజయవంతం కాలేదు. అప్పటి నుంచి వెన్నెముకలో రాడ్ అమర్చారు. కింద భాగం కంతి అయిపోయింది. తల్లిదండ్రులు లేని ఈ చిన్నారి, తన నాయనమ్మ కూలీ పనితో బతుకును సాగిస్తోంది. కడుపు నిండా భోజనం చేయడం కూడా సవాలుగా మారింది. “స్కూలుకెళ్తావా?” అని అడిగితే చింటూ బాధతో, “నన్ను స్కూల్లో వద్దంటున్నారు%౯% నడవలేను కదా%౯%” అని చెబుతాడు. ఆ మాట వినగానే కళ్లలో తడి తప్పదు. ఇప్పుడు కొండమల్లేపల్లి చౌరస్తాలో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న చింటూ %–% “నేను కూడా చదివి మంచివాడిని కావాలి” అంటున్నాడు. వెన్నెముక వంగిపోయినా, ఆశ మాత్రం నిటారుగా నిలిచింది.


**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ముందుకు వచ్చి చింటూకు ఆర్థిక సాయం, మెరుగైన వైద్య చికిత్స, అలాగే మంచి పాఠశాలలో చేర్పించే చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము. అలాగే ఎవరైనా దాతలు పెద్ద మనసుతో ముందుకొచ్చి ఈ బాలుడిని సహాయం చేయవలసిందిగా కోరుకుంటున్నాము.**



**సంప్రదించాల్సిన వ్యక్తి**
**-రామావత్ రవి నాయక్**
**కోల్ ముంతాల్ పహాడ్ మాజీ సర్పంచ్**

## చెరువుగట్టు ఆలయంలో కనీస సౌకర్యాలు కరువు

**నార్కట్ పల్లి, నవంబర్ 5( ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వా




మి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా భక్తులకు కనీస సౌకర్యాలు లేవని, తడి బట్టలతో స్నానం చేసి స్వామివారిని దర్శించుకోవడానికి సరైన ఏర్పాట్లు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని జోగిని క్రాంతి సంచలన ఆరోపణ చేశారు. ఎన్నో ఏళ్లుగా మొరపెట్టుకున్న చెరువు గట్టు కు ఆదాయం గణం, అభివృద్ధి మాత్రం శూన్యం అన్నారు.

## జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఏర్పాట్లు పూర్తి
### ప్రిన్సిపల్ రవికుమార్

**నాగార్జునసాగర్ నవంబర్ 5 ప్రజా జ్యోతి**
నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాలలో జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఏర్పాటను పూర్తి చేసినట్లు బుధవారం పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు,ఆయన తెలిపిన వివరాల ప్రకారం నాగార్జునసాగర్ లోని బీసీ గురుకుల పాఠశాలలో ఎం జె పి





సొసైటీ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రిడాపోటీలను నిర్వహిస్తున్నామన్నారు,ఈనెల 6వ తేదీ నుంచి 13వ తేదీ వరకు అండర్ 14 అండర్ 17విభాగాలలోని జిల్లా స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు,ఈ క్రీడా పోటీలకు సంబంధించి కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్టు పేర్కొన్నారు అండర్ 17 విభాగానికి చెందిన క్రీడా పోటీలు ఆరవ తేదీ నుంచి 8వ తేదీ వరకు అండర్ 14 విభాగానికి చెందిన క్రీడా పోటీలు 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు, ఈ క్రీడా పోటీలలో జిల్లాలోని 16పాఠశాలలకు చెందిన నాలుగు వందల మంది విద్యార్థులు వివిధ క్రీడా పోటీలు కబడ్డీ,వాలీబాల్,కోకో,లాంగ్ జంప్,ఐయ్ జంప్,రన్నింగ్,తదితర క్రీడలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు,గురువారం నిర్వహించే క్రీడ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయ సంస్థ కార్యదర్శి సైదులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

# వైభవంగా కార్తీక పౌర్ణమి

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు
## అన్న ప్రసాద వితరణ కార్యక్రమం.. ఘనంగా జ్వాలాతోరణం

**నాగార్జునసాగర్, నవంబర్ 5 (ప్రజా జ్యోతి):** నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్



లో బుధవారం కార్తీక మాసం కార్తీక పౌర్ణమి పండుగను వైభవంగా నిర్వహించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా స్థానిక భక్తులు శివాలయాలలో కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించారు. పవిత్ర కృష్ణా నదిలో కార్తీకదీపాలు వదిలారు. కార్తీక మాసం కార్తీక పౌర్ణమి సందర్భముగా హిల్ కాలనీసత్యనారాయణ స్వామి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు రాధాకృష్ణమాచార్యులు, రామాంజనేయచార్యులు,వెంకటాచార్యులు ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. సుమారు 300 మంది పైగా పుణ్య దంపతులు ఈ సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలలో పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని స్థానిక ఎస్ ఐ ముత్తయ్య దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఆలయ



అభివృద్ధి కమిటీ చైర్మన్ మంచి కంటి కిషోర్,నిర్వహణ కార్యదర్శి కృష్ణ, సీతారాములు తదితరులు పాల్గొన్నారు. హిల్ కాలనీలోని కాత్యాయని సమేత ఏలేశ్వరం మల్లికార్జున స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం రాత్రి ఆలయ పూజారి పవన్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన జ్వాలాతోరణం కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరైనారు.

## కోదాడలో ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు
### కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయాలకు పోటెత్తిన భక్తులు

**కోదాడ టౌన్,నవంబర్ 05 (ప్రజా జ్యోతి):** కార్తీక పౌర్ణమి సందర్భంగా కొదాడ పట్టణంలోని



వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం, రామాలయం, రఘునాథ స్వామి దేవాలయం, అయ్యప్ప స్వామి దేవాలయంతో పాటు పట్టణంలోని అన్ని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించి, శివలింగానికి అభిషేకాలు జరిపి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం ప్రాధాన్యతను పురస్కరించుకుని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల రాక దృష్ట్యా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## సదాశివ ఆలయం నందు కార్తీకదీపం

**రామన్నపేట నవంబర్ 5 ప్రజా జ్యోతి**
రామన్నపేట పట్టణ కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన సదాశివ దేవాలయం





నందు కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని శివలింగానికి సూర్యోదయానికి ముందు నుండి అభిషేకాలు జోడి నాగులకు ప్రత్యేక పూజలు ఆంజనేయునికి ఆకు పూజలు . పూజారి నిర్వహించినారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్తిక దీపాలను వెలిగించి శివనామ కీర్తనలు చేస్తూ భక్తిని చాటుకున్నారు.

# ఆశయ సాధన సేవా సంఘం వ్యవస్థాపకుడు సందుల గంగారాం





**బాన్సువాడ ఆర్‌సి నవంబర్ 5 (ప్రజా జ్యోతి)** సమాజం పట్ల బాధ్యత, పేద ప్రజల పట్ల సానుభూతి, సేవ పట్ల ఆసక్తి ు ఇవన్నీ కలిపి "సందుల గంగారాం" అనే పేరుని ఒక ఉదాహరణగా నిలిపాయి. ఆయన స్థాపించిన "ఆశయ సాధన సేవ సంఘం" ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజంలో మానవతా విలువలను నిలబెట్టారు. పేద విద్యార్థులకు ఉచిత విద్యా సహాయం, హాస్టల్ విద్యార్థులకు శీతాకాలంలో దుప్పట్లు, అవసరమైన బెడ్‌షీట్లు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలను గంగారాం గారు నిరంతరం నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో పాటు, తన స్వంత ఖర్చుతో కుట్టు మిషన్లు అందించి పేద మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారు. ఆయన సేవల్లో ప్రదర్శన కంటే పరమార్థం ఎక్కువ. ఎక్కడా ప్రచారం లేకుండా, నిశ్శబ్దంగా అవసరమైన చోట సహాయం చేస్తూ సామాజిక సేవలో ఒక మానవతా దీపంలా వెలుగుతున్నారు. తన సొంత ప్రయోజనాలకంటే సమాజ ప్రయోజనమే ప్రధానం అన్న ఆలోచనతో ఆయన ప్రతి కార్యక్రమాన్ని మానవతా స్పర్శతో కొనసాగిస్తున్నారు. ఇలాంటివారే సమాజానికి ఆదర్శం. గంగారాం గారి "ఆశయ సాధన సేవ సంఘం" ప్రస్తుతం అనేక గ్రామాల్లో సేవా కార్యక్రమాలను విస్తరించుకుంటూ పేద ప్రజల ఆశాకిరణంగా మారుతోంది. "సేవే నా ధర్మం, సహాయం చేయడమే నా సంతోషం" అని గంగారాం గారు తరచూ చెప్పే ఈ మాటలు, ఆయన జీవిత తత్వాన్ని ప్రతిబింబిస్తాయి.

# దక్షిణ కాశీలో కార్తీక శోభ

**భిక్కనూరు నవంబర్ 5 (ప్రజా జ్యోతి)** భిక్కనూరు పట్టణంలోని సుప్రసిద్ధ స్వయంభు మహాలింగ క్షేత్రం దక్షిణ కాశీగా విరజిల్లుతున్నటువంటి శ్రీ సిద్ధ రామేశ్వరాలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధానార్చకులు సిద్ధగిరి శర్మ మాట్లాడుతూ.. 600 శతాబ్దాల ఘన చరిత్ర కలిగిన స్వయంభు లింగ మహా క్షేత్రంలో ఏటేటా కార్తిక మాసంలో ఉత్సవాలు అంబరాన్ని అంటుతాయని, ఆలయానికి వచ్చే వివిధ రాష్ట్రాల, జిల్లాల భక్తులకు ఎటువంటి ఆటంకం కలుగకుండా అన్ని ఏర్పాట్లు తీసుకోవడం జరిగిందని, ఈ ఆలయంలో మూలభావి యొక్క నీరు ప్రశస్తమైనదని, గంగా నదిలో స్నానం చేయలేని భక్తులు ఈ భావి నీరుతో స్నానం చేస్తే సకల పాపాలు పోతాయని ప్రతీతి అని తెలిపారు. బుధవారం పౌర్ణమిని పురస్కరించుకొని భక్తులు భారీ సంఖ్యలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై,స్వామివారిని భక్తిశ్రద్ధలతో సేవించి, దీప, దూప, నైవేద్యాలు సమర్పించి, అన్నా ప్రసాదాలు స్వీకరించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీధర్ మాట్లాడుతూ.. భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, సాయంకాలం కోనేరులో లక్షదీ దీపాలంకరణ జరుగుతుందని తెలిపారు. అలాగే ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ లింబాద్రి మాట్లాడుతూ... గత ఎన్నో సంవత్సరాలుగా ఆలయానికి ప్రశస్తమైన పేరు ప్రఖ్యాతలు ఉండడంతో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరుగుతుందని, అదేవిధంగా ఇటీవల ఆలయ పునరుద్ధీకరణ చర్యల్లో భాగంగా కోనేరును పునరుద్ధరించడంతో ఆలయానికి కొత్త శోభ సంతరించుకుందని, భక్తులు, దాతలు ఎవరైనా ఉంటే ఆలయ అభివృద్ధికి సహకరించవలసిందిగా ఆయన తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుడిసె చిన్నయాదగిరి మాట్లాడుతూ.. వేములవాడ రాజన్న ఆలయానికి ఎంతటి ప్రశస్తి ఉందో అంతే దేటైనా గొప్ప దేవుడు సిద్ధ రామేశ్వరుడని ఆయన తెలిపారు.

## శివాలయంలో కార్తీక
# దీపాలు వెలిగించిన మహిళలు
### భక్తులను ఆకట్టుకున్న తీరు





**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 5. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని శివరాంమందిరి ఆలయంతో పాటు ,మార్కండేయ శివాలయంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రతి ఏటా కార్తీక్ పౌర్ణమి రోజు వందలాది దీపాలను వెలిగించి ఆలయాన్ని అలంకరించడం ఆనవాయితీగా వస్తుంది అందులో భాగంగా బుధవారం సాయంత్రం భక్తులు మహిళలు చిన్నలు, పెద్దలు అందరూ వేలాది భక్తులు నువ్వుల నూనెతో దీపాలను వెలిగించి ఆలయాన్ని అందంగా ముస్తాబు చేశారు. దీపాల అలంకరణ భక్తులను యువకులను విశేషంగా ఆకట్టుకుంది కార్తీక దీపాలు చూడడానికి వందలాది మంది భక్తులు ఆలయానికి చేరుకున్నారు. ఆలయానికి చేరుకున్న పలువురు కార్తీకదీపం వెలిగించిన భక్తులను ఆలయ కమిటీ ప్రతినిధులను ప్రశంసించారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆధ్యాత్మిక శోభ
### – భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు




**గాంధారి, నవంబర్ 5 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం అలుముకుంది. తెల్లవారుజామునే మహిళలు పవిత్ర కార్తీక స్నానాలు ఆచరించి, అనంతరం తమ ఇళ్లలో తులసి కోట వద్ద, దేవాలయాల్లో దీపాలు వెలిగించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. తులసి మాతకు, శివ కేశవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉసిరికాయలపై దీపాలు వెలిగించి, వత్తులు ఉంచి నమస్కరించిన భక్తులు కుటుంబ సుఖసంతోషాలు, ఐశ్వర్యం కలగాలని దేవతలను ప్రార్థించారు. మండలంలోని గుడిమేట్ గ్రామంలోని శివాలయం, బుగ్గ రామేశ్వర ఆలయం, గాంధారి మండల కేంద్రంలోని భోగేశ్వర ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సాయంత్రం సమయానికి దీపాల కాంతులతో గ్రామాలన్నీ ప్రకాశవంతంగా మారి ఆధ్యాత్మిక వాతావరణంలో తేలియాడాయి. మహిళలు కొత్త గాజులు ధరించి, ఒకరి చేతికి మరొకరు వేసుకుని స్నేహభావాన్ని పంచుకున్నారు. పండుగ ఉత్సాహంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, "హర హర మహాదేవ్" నినాదాలతో ఆలయాలు మార్మోగించారని భక్తులు తెలిపారు. ఈ వేళ ఆలయాల ప్రాంగణాలు దీపాల వెలుగుతో, భజనల ధ్వనులతో నిండిపోయి, భక్తి పరవశంతో గాంధారి ప్రాంతం దేవాలయ క్షేత్రంగా మారింది.

# శ్రీ వేణుగోపాల స్వామి రథోత్సవ వేడుకలు



**బీబీపేట మండల్ ప్రజా జ్యోతి అక్టోబర్ 5** బిబిపేట మండల కేంద్రంలో త్రేతాయుగంలో నిర్మితమైన అతి పురాతన శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ వేణుగోపాల స్వామికి అభిషేకం మరియు తులసి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించడం జరిగింది. అనంతరం శ్రీ వేణుగోపాలస్వామి సమేత భూదేవి లక్ష్మీ అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రధాన వీధుల గుండా డప్పు మేళాలతో భాజా భజంత్రీలతో అంగరంగ వైభవంగా ఊరేగించడం జరిపించారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పుర ప్రముఖులు గ్రామ పెద్దలు వివిధ కులాల సంఘ సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెల్లవారుజామునే ఆలయాలకు పోటెత్తిన భక్తులు




**నిజామాబాద్ రూరల్: నవంబర్, 5 (ప్రజా జ్యోతి)** కార్తిక మాసంలోని అత్యంత పవిత్రమైన రోజు అయిన కార్తిక పౌర్ణమి. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ లో శివాలయాలని భక్తులతో కిటకిటలాడాయి. బుధవారం తెల్లవారుజాము నుంచే వేలాది మంది భక్తులు ఆలయాలకు తరలి వచ్చి శ్రీ శివపరమాత్మకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కార్తిక దీపారాధనలు నిర్వహించారు. వేకువజామునే భక్తులు గంగాస్నానం చేసి, శివాలయాలకు చేరుకుని దీపాలు వెలిగించి, బిల్వదళార్చన చేసి, రుద్రాభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణాలన్నీ "హర హర మహాదేవా, శంభో శంకరా" నినాదాలతో మార్మోగినాయి. కార్తిక దీపాలతో ప్రకాశవంతమైన వాతావరణం నెలకొని ఆధ్యాత్మికత నిండిన దృశ్యాలు కనువిందు కనువిందు చేశాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అభివృద్ధి కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శ్రీలొంక రామలింగేశ్వర ఆలయం వద్ద భక్తులు సౌకర్యంగా దర్శనం చేసుకునేందుకు క్యూలైన్లు, నీటి సదుపాయం వంటి చర్యలు చేపట్టారు. భక్తులు కార్తిక పౌర్ణమి రోజున శివదర్శనం పొందితే పాపాలు నశిస్తాయని, పుణ్యం లభిస్తుందని విశ్వసిస్తూ భక్తిశ్రద్ధలతో పూజలు, హోమాలు, వ్రతాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకుడు దండాల నాగరాజు పంతులు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# ఉచిత చేప పిల్లలను విడుదల చేసిన శాసన సభ్యులు
### – పోచారం శ్రీనివాస రెడ్డి




**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 5. (ప్రజాజ్యోతి)** బుధవారం బాన్సువాడ లో కల్కి చెరువులో 25,549 (80 నుండి 100 మీ.మీ) చేప పిల్లలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వచ్చిన అన్ని పథకాలు సక్రమముగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. చెరువులు మధ్య దళారులకు ఇవ్వకుండా సహకార సంఘాల సభ్యులు మాత్రమే చేపలు పెట్టుబడి చేసుకొని మార్కెటింగ్ చేసుకొని ఆర్థికంగా బలపడాలని అన్నారు. ఈ కార్యక్రమములో అడిషనల్ కలెక్టర్, విక్టర్, డిప్యూటి కలెక్టర్ రవితేజ, జిల్లా మత్స్య శాఖ అధికారి, పి. శ్రీపతి, మత్స్య అభివృద్ధి అధికారి, నిజాం సాగర్ కే.డోలిసింగ్, మత్స్య క్షేత్ర అధికారి ఏ.ప్రవీణ, మత్స్య శాఖ సహాయకులు, సురేష్, జయరాం , జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, సత్య నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు, పసుపుల సాయిలు, ఉమ్మడి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ అధ్యకులు పల్లికొండ సాయిబాబా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి కుటుంబాన్ని
# పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్



**మాచారెడ్డి నవంబర్ 5.(ప్రజా జ్యోతి)** మాచారెడ్డి మండలోని సోమార్పేట్ గ్రామంలోని మాజీ ఎంపీటీసీ మరెపు లక్ష్మి నారాయణ మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పరామర్శించారు. మీ కుటుంబానికి బిఆర్ఎస్ ప్రభుత్వ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మినుకూరి రాంరెడ్డి మాజీ రైతుబంధు కన్వీనర్ భూక్యా నర్సింలు, మాజీ గజ్యా నాయక్ తండా సర్పంచ్ హంజి నాయక్, మాజీ కో అప్షన్ అబ్దుల్, ఉప్పసర్పంచ్ తొాకల కిషన్, మల్లేష్, శ్రీనివాస్,దేవరాజు, రాజేశ్వర్, హేమ్లా నాయక్,సోషల్ మీడియా ఇంచార్జ్ ఎజాజ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లివర్ కాన్సర్ నివారణ అంశంలో అశోక్‌కు పేటెంట్ హక్కులు




**మోర్తాడ్ నవంబర్ 5( ప్రజా జ్యోతి )** మండలంలోని హాసకొత్తూరు గ్రామానికి చెందిన బాస అశోక్ కు ప్రయోగ శాలలో లివర్ కాన్సర్ నివారణ కు రూపొందించిన నానో కంపొసిట్ ల పై రెండు దేశాలలో పేటెంట్ హక్కులు లభించాయి. యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగంలో గడిచిన వంద సంవత్సరాలలో ఎవరికీ పేటెంట్ హక్కులు రాలేదు. ఆశ కొత్తూరు కు చెందిన అశోక్ ఆ ఘనత సాధించిన తొలి వ్యక్తి గా గుర్తింపు పొందడం తో ప్రశంశలు అందుతున్నాయి. గతంలోనే తాయిలాండ్ దేశం లో పేటెంట్ హక్కులు పొందిన అశోక్ ను తాజగా మన భారత దేశం లోను పేటెంట్ హక్కులు పొందడం తో ఉస్మానియా యూనివర్సిటీ లో వివిధ విభాగల అధిపతులు ప్రొఫెసర్లు ఆయన ను సన్మానించి అభినందించారు. యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ ఫిజిక్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న అశోక్ నూతన పరిశోదనలు అంటే అమిత ఆసక్తి. ఉస్మానియా యూనివర్సిటీ లోనే ఎమ్మెసి ఫిజిక్స్ చేసిన అక్కడే పి హెచ్ డి చేసారు ప్రేపరషన్ అండ్ క్యారెక్టరిజషన్ ఆఫ్ సమ్ పాలిమర్ గ్రీన్ కాంపొసైట్స్ యూసింగ్ బయోఫిలర్స్ అనే అంశం లో గౌరవ డాక్టరేట్ పట్టా పొందారు. దేశం లో కాలేయా కాన్సర్ ఎక్కువగా ఇబ్బందులు గురి చేస్తున్న నేపథ్యంలో దాని నివరించడానికి అశోక్ నానో కాంపొసిట్ టర్మరిక్ పౌడర్ విత్ ఇన్ ఎస్ ఐ టీ యూ జనరేటెడ్ మెటల్ నానోపార్టికల్స్ అనే అంశం పై పరిశోదన చేసారు. ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశం లేబరటరీ సెల్ లైన్ స్టడీస్ ఇండికేటెడ్ ఇట్స్ ఏఫిసైన్సీ ఇన్ ఇంచిబిటింగ్ మరియు అపోపీతోసిస్ ఆఫ్ హేపీజీ 2 కాన్సర్ సెల్స్ అని, లివర్ కాన్సర్ ని నివారించేందుకు ఏంతో ఉపయోగం పడుతుందని బాస అశోక్ తెలిపారు. ఈ అంశం విషయంలో ఇప్పటికె తాయిలాండ్ దేశం లో పేటెంట్ పొందిన అశోక్ మన దేశం లో కూడ పేటెంట్ పొందారు. రెండు దేశాలలో పేటెంట్ హక్కులు పొందడంతో యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ లు సిబ్బంది అశోక్ ను ఘనంగా సన్మానించారు. చిన్ననాటి నుండి చదువు అంటే ఆసక్తి చూపిన అశోక్ హాస కొత్తూరు ఉన్నత పాఠశాల లో పిల్లలకు విద్యా వాలంటీర్ గా ఫిజిక్స్ పాఠాలు చెప్పారు. ఉన్నత చదువులు చదివిన అశోక్ వివిధ అంశాలలో రాసిన ఆర్టికల్ లు అంతర్జాతీయ జర్నల్ లలో ప్రచూరణకు ఎంపికయ్యాయి. ఎందరో ఉన్నత విద్యావంతులు ఉన్నత శ్రేణి అధికారులు ఉన్న ఈ గ్రామం లోనే జన్మించిన బాస అశోక్ అదే స్థాయిలో పరిశోదనలు చేస్తూ ప్రశంశలు పొందడం పట్ల గ్రామస్తులు హార్షం వ్యక్తం చేశారు.

## శ్రీ లక్ష్మీ నరసింహా స్వామిని
# దర్శించుకున్న డాక్టర్ మధు శేఖర్



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి నవంబర్ 5**

నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో జాతర సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని భీమ్గల్ వాసుడైనటువంటి ఎంజే హాస్పిటల్ అధిపతి డాక్టర్ మధు శేఖర్ తన సిబ్బందితో ఎంజి అశోక్ మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి దర్శించుకోవడం జరిగింది. పాల్గొన్నవారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బద్రి స్వామి మరియు పట్టణ అధ్యక్షులు జయ జయ నరసయ్య ఎస్సీసీ అధ్యక్షులు పర్స్ అనంతరావు సర్వ సమాజ్ అధ్యక్షుడు నీలం రవి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఇద్దరు ఎంపిక




**మోర్తాడ్ నవంబర్5( ప్రజా జ్యోతి)** మండలంలోని హాస కొత్తూరు ఉన్నత పాఠశాల చెందిన ప్రతిభ ఆశ్రీత అనే ఇద్దరు విద్యార్థినీలు రాష్ట్ర స్థాయి హాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు అరుణశ్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో మంచి ప్రతిభ కనబర్చడంతో సెలెక్టర్ లు ఇద్దరు విద్యార్థినీలను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసారని తెలిపారు. సంగారెడ్డి లో ఈ నెల ఏడు నుండి మూడు రోజుల పాటు జరిగే హాండ్ బాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థినీలతో పాటు శిక్షణ ఇచ్చిన పాఠశాల పి డి మాధురిని హెచ్ఎం తో ఉపాధ్యాయులు అభినందించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార



**ప్రజాజ్యోతి నవంబర్ 5 నిజామాబాద్ జిల్లా** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచార సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు 364 బూత్ నంబర్ గౌతంపురి కాలనీ లో ఉమ్మాజీ నరేష్ చె ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. లిప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి, మరియు యువ నాయకుడు నవీన్ యాదవ్ గెలుస్తే చేసే అభివృద్ధి పనుల గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో నిజాంబాద్ రూరల్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సొప్పరీ వినోద్ వినోద్ నట్టా తిరుపతి మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో నేటి వరకు
# 34,520 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

– ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి
– సన్న దొడ్డు రకం పై అవగాహనా కలిగి ఉండాలి
– సంగాయి పేట కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**కొల్చారం (ప్రజాజ్యోతి ) నవంబర్ 05:** జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోల్చారం మండల పరిధిలోని సంగాయిపేట గ్రామా పరిధిలో ఏర్పాటు చేసిన పిఏసిఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. జిల్లాలో ఇప్పటివరకు 34,520 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్దేశించిన రిజిస్టర్లు నిర్వహిస్తున్నారా లేదా అని పరిశీలించారు. అదేవిధంగా కలెక్టర్ స్వయంగా తేమశాతాన్ని పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన వెంటనే సీరియల్ నెంబర్ల వారీగా ఎంత దాన్యం తెచ్చారు, ధాన్యం తేమ తెచ్చిన రోజు ఎంత ఉంది అనే వివరాలు రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని తెలిపారు. నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే కేటాయించిన మిల్లుకు ధాన్యాన్ని వెంటనే లోడ్ చేసి పంపించేయాలని సూచించారు. ఇక వరి కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సన్న రకం వరి ధాన్యాన్ని, దొడ్డు రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గతంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇచ్చిన శిక్షణ కార్యక్రమానికి హాజరైన వారు మాత్రమే కొనుగోళ్ళ ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మంజీరా రైతు సంఘం చైర్మన్ వెంకట్ రెడ్డి, డైరెక్టర్ లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# క్రీడల్లో పాల్గొనాలంటే ఆర్టీసీతో పోటి పడాలి

– కరువైన బస్సు సౌకర్యం – మహాలక్ష్మి పతకాన్ని సద్వినియోగం చేసుకోవాలి
– అధికారుల ఆదేశాలు.. ప్రిన్సిపాల్ సత్యకుమారి




**కొల్చారం (ప్రజాజ్యోతి ) నవంబర్ 05:** క్రీడా పోటీలలో పాల్గొనాలంటే ముందు ఆర్టీసీ బస్సు ఎక్కి వెళ్లేందుకు పోటి పడాల్సి వస్తుందని విద్యార్థినీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్ర మైన కొల్చారం నుండి సాంఘిక సంక్షేమ ఎస్సీ గురుకుల పాఠశాల విద్యార్థినిలు బుధవారం మెదక్ లో నిర్వహిస్తున్న ఆటల పోటీలలో పాల్గొనడానికి వెళ్లేందుకు మహాలక్ష్మి బస్సే దిక్కు అవుతుందని దింతో అనేక ఇబ్బందులకు గురవుతున్నామని వాపోయారు. గురుకుల పాఠశాల విద్యార్థినీలకు ఇంతకుముందు వివిధ పోటీల్లో వెళ్లేందుకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి టీచర్ల సంరక్షణలో జాగ్రత్తగా వెళ్లి తీసుకోచ్చేవారు ఇటీవల ప్రభుత్వం నుండి నిధులు రాకపోవడంతో అందరికీ మహాలక్ష్మి ఫ్రీ బస్సు ఎలా వెళ్తున్నారు. మీరు కూడా ఆపతకాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు రావడంతో ఒకేసారి 100 మంది విద్యార్థులు రావడంతో బస్సులు సమయానికి రాకపోవడంతో తీవ్ర ఇబ్బందిగా ఫాలో అవుతున్నారు. 25 మందికి ఒక టీచర్ చొప్పున తరలిస్తున్నట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సత్యకుమారి తెలిపారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు ఇటీవల రాష్ట్రంలో ఎక్కడికక్కడ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అందరిలాగా మహాలక్ష్మి పథకంలో కాకుండా మెదక్ తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు విద్యార్థులకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని పలువురు కోరుకుంటున్నారు.

## ఊట్ల అయ్యప్ప ఆలయంలో
# సామూహిక సత్యనారాయణ వ్రతాలు

– కార్తీక పౌర్ణమి సందర్భంగా 20 జంటలతో ఘనంగా వ్రతాలు



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** జిన్నారం మున్సిపల్ పరిధిలోని ఊట్ల అయ్యప్ప ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఊట్ల, దాదిగూడెం, రామ్‌నగర్ కాలనీల నుంచి వచ్చిన సుమారు 20 జంటలు వ్రతాలలో పాల్గొని శ్రీ సత్యనారాయణ స్వామి ఆశీస్సులు పొందారు. ఆలయ పరిసరాలు భక్తి వాతావరణంతో మార్మోగాయి. వ్రతాల అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు శివరాజ్, ఆంజనేయులు, వెంకట్ రామ్‌రెడ్డి, గోవింద్‌రాజు, ఆధ్యాత్మికవేత్త జహంగీర్ రెడ్డి, వీరయ్య గురుస్వామి, జింకల శ్రీనివాస్, యాదగిరి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను
# రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**అందోలు, నవంబర్05, (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కన్సాన్ పల్లిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా పిఎసిఎస్ నిర్వాహకులు నర్సింలు అన్నారు. బుధవారం ఆందోల్ మండలం లోని కన్సాన్ పల్లి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ సిబ్బంది నర్సింలు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్, మాజీ ఎంపిటిసి బాలయ్య లతో కలిసి ప్రారంభించారు. అనంతరం రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు పండించిన ధాన్యాన్ని తేమ శాతం 17 వచ్చేవరకు ఆరబెట్టాలని, తాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఇలా చేయడం ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కే రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవచ్చు అన్నారు. గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటైన వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రైవేట్ వ్యక్తులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో రైతులు జాను, దర్శనం, దుర్గయ్య, రమేష్, మానయ్య, నర్సింలు, సాయిలు, అర్జున్, శంకర్, మల్లేశం, పోచయ్య, తదితర రైతులు పాల్గొన్నారు.

# ఎర్రగడ్డలో మైనంపల్లి ఇంటింటా ప్రచారం

– నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి
– జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో మైనంపల్లి ముమ్మర ప్రచారం





**మెదక్ ప్రతినిధి(ప్రజాజ్యోతి) నవంబర్ 05:** జూబ్లీ హిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి లు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనం పల్లి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రాబోయే ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించి ప్రజలు అదే నమ్మకాన్ని మరోసారి చాటాలని కోరారు. గత పది సంవత్సరాలుగా ఈ నియోజకవర్గం అభివృద్ధి అంధకారంలో నెట్టివేయబడిందని, ప్రజలు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారని తెలిపారు. ఇప్పుడు ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఆ మార్పుకు ప్రతీకగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తక్కువ కాలంలోనే రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని, అందులో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని వారు వివరించారు..జూబ్లీహిల్స్ ప్రజలు సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి దిశను విశ్వసించి, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, “చేతి గుర్తుకు” ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మహిపాల్ రెడ్డి, సుధీర్ కుమార్ గౌడ్,కార్పొరేటర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనారు.

# అయ్యప్ప స్వాముల శబరిమల మహా పాదయాత్ర

– బాన్సువాడ నుండి వందలాదిగా బయలుదేరిన అయ్యప్ప స్వాములు – 1500 కి.మీల దూరం 42 రోజుల్లో
– 16సం.లుగా నిర్విఘ్నంగా కొనసాగుతున్న మహా పాదయాత్ర – వినయ్ గురు స్వామి ఆధ్వర్యంలో కాలినడకన శబరిమలకు





**అందోలు, నవంబర్05, (ప్రజాజ్యోతి):** వందలాది అయ్యప్ప స్వాములు బాన్సువాడ నుండి బయలుదేరి సువర్ణభూమి శభరిమలకు ‘మహా పాదయాత్ర’గా బయలుదేరి బుధవారానికి 100 కి.మీ పాదయాత్ర ముగించుకుని అందోలుకు చేరుకున్నారు. అందోలు మండలం రాంసాన్ పల్లి వద్ద హైవేపై పాదయాత్రగా వెళు తున్న అయ్యప్ప స్వాములు ప్రజాజ్యోతి కి తారసపడితే స్వామి శరణం అంటూ స్వాములను పలకరించి యాత్ర విశేషాలు అడగగా వినయ్ గురుస్వామి, వసంత్ గురు స్వాములు శబరిమల మహా పాదయాత్ర గురించి స్పందిస్తూ.. మహా పాదయాత్ర ప్రారంభించి నేటికీ ఐదు రోజులు అవుతుందని, సుమారు 1500 కిలోమీటర్ల పాదయాత్ర 42 రోజుల్లో పూర్తి చేసుకునేలా ప్రణాళికలు వేసుకున్నామని తెలిపారు. రోజువారి పూజా కార్యక్రమంలో భాగంగా సంగుపేట వద్ద పూజా కార్యక్రమం అనంతరం సాయంత్రం చౌటకూర్ వరకు చేరుకుంటామని తెలిపారు. రాత్రి అక్కడే బస్సు చేసి ఉదయం అయ్యప్ప సన్నిధి చేరేందుకు తమ ప్రయాణం కొనసాగిస్తామన్నారు. గత 16 సంవత్సరాలుగా అయ్యప్ప స్వాములందరం కలిసి బాన్సువాడ నుండి – శబరిమలకు మహాపాదయాత్రగా వెళుతున్నట్లు తెలిపారు. 100 మందితో మొదలైన మా యాత్రా మార్గంలో మరికొంతమంది స్వాములు ఈ మహా పాదయాత్ర లో చేరుతారని, మొత్తం 300 లకు పైగా స్వాములంతా కలిసి కాలినడకననే శబరిమలకు చేరుకుంటామన్నారు. రాంసాన్ పల్లి మీదుగా సంగుపేట వద్దకు చేరుకున్న స్వాములు పాదయాత్రలో స్వల్పవిరామం తీసుకొన్న తర్వాత నిత్య పూజలో భాగంగా లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాలులో పడిపూజ నిర్వహించారు. స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పడిపూజలో పాల్గొన్నారు. స్వామి శరణం.. అయ్యప్ప శరణం.. శరణంపొన్ను అయ్యప్ప అంటూ అయ్యప్పను వేడుతూ గానాలాపన చేస్తూ స్వాములు పడిపూజ ఘనంగా చేశారు. అనంతరం బిక్ష ముగించుకుని స్వాములు అయ్యప్ప సన్నిధికై తమ ప్రయాణాన్ని కొనసాగించారు.

# “మొంథా తుఫాను”ను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

– సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్



**బెజ్జంకి అక్టోబర్ 05(ప్రజాజ్యోతి):** “మొంథా” తుఫానును జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం రోజు మాట్లాడుతూ, మొంథా తుఫాను ప్రభావంతో రైతులు చాలా నష్టపోయారని, వరి ధాన్యం తడిసి ముద్దయిందని, కొన్ని వరిధాన్యం కేంద్రాలలో మొలక కూడా వచ్చి రైతులు నష్టపోయారని తెలిపారు. పత్తి, మొక్కజొన్న పంటలు తీవ్ర స్థాయిలో దెబ్బ తిన్నాయన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో కొనుగోలు ప్రక్రియలో జాప్యం జరగకుండా చూడాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. తుఫానుతో ఇడ్లు కూలిపోయాయని, ఆకస్మాత్తుగా వచ్చిన వరదల్లో పశువులు కూడా కొట్టుకుపోయాయన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే మొంథా తుఫాను ను జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఐ పార్టీ డిమాండ్ చేస్తుందని రూపేష్ పేర్కొన్నారు.

## ఎంజెఎస్ మండల
# అధ్యక్షుడిగా మద్దూరి నరేష్



**సిద్దిపేట రూరల్, నవంబర్ 5, (ప్రజాజ్యోతి) :** సిద్దిపేట రూరల్ మండల మాదిగ జాగృతి సంఘం మండల అధ్యక్షుడిగా బుస్సాపూర్ గ్రామానికి చెందిన మద్దూరి నరేష్ మహారాజ్ నియమితులయ్యారు. ఈ నియామక పత్రాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు రాజన్ మహారాజ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ మహారాజ్ కలిసి నరేష్ మహారాజ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మహారాజ్ మాట్లాడుతూ నా పై విశ్వాసం ఉంచి ఈ కీలక బాధ్యతలను అప్పగించిన జిల్లా కమిటీకి హృదయపూర్వక ధన్యవాదాలు, మాదిగ జాగృతి సంఘం పట్ల నిబద్ధతతో పని చేస్తూ, మండలంలోని అన్ని గ్రామాల మాదిగ సోదరులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సంఘబలం పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్
# సాధనలో భాగంగా మౌన దీక్షకు పిలుపు



**మిరుదొడ్డి, నవంబర్ 5, ( ప్రజా జ్యోతి ) :** రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించాలనే డిమాండ్‌తో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మౌన దీక్షలు నిర్వహించనున్నట్లు మండల బీసీ జేఏసీ కన్వీనర్ తుమ్మల బాలరాజు తెలిపారు. బుధవారం జేఏసీ నాయకులతో కలిసి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ సమాజానికి సరైన న్యాయం చేయాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా బీసీ జేఏసీ ఈ దీక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో భాగంగా మిరుదొడ్డి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నేడు ఉదయం 9:30 గంటలకు మౌన దీక్ష ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. బీసీ సమాజం ఐక్యంగా ముందుకు సాగి, తమ హక్కుల సాధన కోసం కట్టుబడి ఉందని అన్నారు. రాష్ట్రంలో బీసీలు సామాజిక, రాజకీయ, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని, వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించడం సమయావసరమని తుమ్మల బాలరాజు అభిప్రాయపడ్డారు. ఈ దీక్ష ద్వారా ప్రభుత్వం దృష్టి సారించి బీసీలకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు. మిరుదొడ్డి మండలంలోని అన్ని గ్రామాల బీసీలు, జేఏసీ సభ్యులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై ఈ మౌన దీక్షను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు కానుగంటి శ్రీనివాస్, మహేష్ తో పాటు తదితరులు ఉన్నారు.

## బీడీ కార్మికుల
# సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**మిడిదొడ్డి, నవంబర్ 5, ( ప్రజా జ్యోతి ) :** బీడీ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ బీడీ కార్మిక సంఘ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లాల చంద్రమౌళి డిమాండ్ చేశారు. బుధవారం మిడిదొడ్డిలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ బీడీ కార్మికులు ఎంతో కష్టపడుతున్నప్పటికీ తగిన వేతనాలు అందడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీడీ కార్మికులకు నెలకు రూ.4,000 జీవన భృతి ఇస్తామని హామీ ఇచ్చినా, అది ఇప్పటివరకు అమలు కాలేదని ఆయన విమర్శించారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పెన్షన్, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సదుపాయాలు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులు కుటుంబాలతో కలిసి తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రకరకాల జీ వో లు తీసుకువచ్చి బీడీ కార్మికుల పై చిన్న చూపు చూస్తున్నారన్నారు. బీడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 7న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టడం జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి బీడీ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లు వెంటనే విడుదల చేయాలి

ఏబీవీపీ పరిగి నగర కార్యదర్శి
ఎన్.గణేష్ నాయక్







**పరిగి, నవంబర్ 05 (ప్రజాజ్యోతి) :** తెలంగాణా రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలు బంద్ లకు పిలుపు నిచ్చిన కూడా ప్రభుత్వం స్పందించడం లేదని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పరిగి నగర కార్యదర్శి ఎన్.గణేష్ నాయక్ అన్నారు. విద్యార్థుల 8500కోట్ల స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ రాష్ట్ర ప్రభుత్వ వెంటనే విడుదల చేయకపోవడంతో "తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ క్షీణిస్తోం దని తెలిపారు. విద్యా శాఖకు మంత్రి లేకపోవడం, పర్యవేక్షణ లోపిం చడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, స్కాల ర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్లు విడుదల కాకపోవడం వల్ల అనేక మంది విద్యార్థులు మధ్యలోనే చదువు ఆపాల్సిన పరిస్థితి ఏర్ప డిందని అన్నారు. ప్రైవేట్ కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడింది. స్కాలర్షిప్ అనేది ప్రభుత్వ భిక్ష కాదు, విద్యార్థుల హక్కు. విద్యార్థుల నిధుల విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్లక్ష్య వైఖరిని వెంటనే మార్చుకోవాలని, వీలైనంత తొందరలో విద్యార్థుల అభ్యున్నతి కోసం కేటాయించిన నిధులు వెంటనే విడుదల చేయాలి, లేదంటే ప్రభు త్వం విద్యార్థుల ఆగ్రహాన్ని ఎదుర్కోక తప్పదని అన్నారు. రాష్ట్రవ్యా ప్తంగా నిరసనలు ఉధృతం చేస్తాం" అని ఏబీవీపీ నాయకులు విద్యా వ్యవస్థ క్షీణతను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమని, విద్యా ర్థుల హక్కుల కోసం ఎన్ని పోరాటాలైనా చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోని విద్యార్థుల సమస్యలు చాలా తీవ్రంగా ఉన్నాయి అని, ఈ సమస్యను వెంటనే పరిశీలించి విద్యార్థుల యొక్క 8500 కోట్ల ఫీజు రీయిం బర్స్మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయాలని, లేదంటే విద్యార్థులతో ఉద్యమం చేపట్టుతామని, విద్యార్థులతో తెలంగాణ సెక్రటేరియట్ నీ ముట్టడి చేస్తామని, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ డిమాండ్ చేస్తుంది అని అన్నారు.

# పరిగి అభివృద్ధికి శిలాఫలకాలు తప్ప.. పనులు ప్రారంభం కాలేదు..!

– పూర్తి చేసేది ఎప్పుడో..?– రాష్ట్ర అభివృద్ధి ప్రజల హక్కు ప్రభుత్వాల రాజకీయ పార్టీల బిక్షం కాదు – ముకుంద నాగేశ్వర్, వికారాబాద్ జిల్లా టీజేఏసీ చైర్మన్



**పరిగి, నవంబర్ 05 (ప్రజాజ్యోతి) :** 2008 పరిగికి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ నీళ్లు రాలేదని, 2015 లక్ష్మీదేవిపల్లి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల నీళ్లు రాలేవని వికారాబాద్ జిల్లా టీజేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ అన్నారు. బుధవారం పత్రిక ప్రకటనలో నియోజకవర్గానికి రాలేనివి నిధులు, కాలేని పనులు అని పలు అంశాల ను ప్రస్తావించారు. 2015 పరిగి రైతు బజార్ పనులు ప్రారంభం కాలేదని, 2022 పరిగిలో ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ పూర్తికాలేదని, పదేళ్లయిన హైదరాబాద్ బీజా పూర్ రహదారి పనులు కాలేదని పేర్కొన్నారు. చెట్లన్నీ నరికారు కానీ పరిగి షాద్నగర్ రహదారి విస్తరణ పరిగి వికారాబాద్ రహదారి విస్తరణ, గడిసింగాపూర్ రంగారెడ్డి పల్లి రహదారి విస్తరణ పనులు ప్రారంభించలేదని,, పరిగి మున్సిపల్ భవన నిర్మాణం పనులు ప్రారంభం కాలేదని, ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణ పనులు ప్రారంభించలేదని, పరిగికి అవసరమయిన శిలాఫలకాలు వేయని, మంజూరు కానీ, ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వని పనులు ఇంకెన్నో...

ఎప్పుడు ప్రారంభిస్తారో.... ఎప్పుడు పూర్తి చేస్తారో అని ప్రశ్నించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనము, పరిగి రెవిన్యూ డివిజన్ ఏర్పాటు, నూతన కంకల్, మరికల్, దిర్సంపల్లి, మండలాల ఏర్పాటు, నూతన గ్రామపంచాయతీల ఏర్పాటు, రైతులకు కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు, పరిగిలో పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలలు, మహిళా గురుకుల డిగ్రీ కళాశాల, మహిళా బీసీ,ఎస్సి, గిరిజన, గురుకుల డిగ్రీ కళాశాలల ఏర్పాటు మొదలగునవి వున్నాయని వెల్లడించారు. నాలుగు నియోజకవర్గాల జిల్లా నుండి ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం తప్ప మిగతా మూడు నియోజకవర్గాలకు నిధులు సున్న, మాటల్లో, పేపర్లో, సోషల్ మీడియాలో, పుస్తకాల్లో తప్ప చేతల్లో కనిపించని పరిగి అభివృద్ధి, 23 నెలల పాలన పూర్తయింది ఎన్నికల ఏడాదిలోని ఆరు నెలలు పోను మిగిలిన 31 నెలలలో పనులు పూర్తి చేస్తారా లేక మళ్ళీ ఓట్లేసి గెలిపిస్తేనే పూర్తి చేస్తామంటారో చూద్దాం అని ముకుంద నాగేశ్వర్ ఘాటుగా స్పందించారు.

# హైడ్రా అధికారులకు ధన్యవాదాలు తెలిపిన రాఘవేంద్ర కాలనీ అసోసియేషన్ సభ్యులు

ప్రభుత్వ స్థలాలపై పార్కులపై స్థానిక నాయకులు
జిహెచ్ఎంసి అధికారులు ఆక్రమణల నుండి కాపాడాలి





**శేరిలింగంపల్లి, నవంబర్ 05 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ పరిధిలో రాఘవేంద్ర కాలనీ సి బ్లాక్ వెల్ఫేర్ అండ్ కల్చర్ అసోసియేషన్ కొండాపూర్ ఆధ్వర్యంలో బుధవారం కాలనీ కమ్యూనిటీ హాల్, పార్క్ స్థల పరిరక్షణ కోసం అవగాహన సమావేశం శాంతియుత ప్రదర్శన విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు, మహిళలు, పెద్దలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. పార్క్ స్థల సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందల్‌లో సమావేశం నిర్వహించారు. అనంతరం కాలనీ సామూహిక స్థలా లను ఆక్రమణల నుండి కాపాడాలని పిలుపునిస్తూ శాంతియుత ర్యాలీ జరిగింది. సమావేశంలో అయ్యంగారి సురేందర్ రెడ్డి అధ్యక్షులు, వినీత సింగ్ కార్యదర్శి, ఎన్.రేణుక సౌజన్య ఉపాధ్యక్షు రాలు, జూపల్లి శ్రీనివాసరావు, బి.బాల్ రెడ్డి సలహాదారులు, ఎం.సుచేత నిర్వాహక సభ్యురాలు,ఇతర కాలనీ సభ్యులు కూడా స్పందించి మాట్లాడారు. కమ్యూనిటీ స్థలంపై జరుగుతున్న ముప్పులపై ఆందోళన వ్యక్తం చేస్తూ హైడ్రా,జిహెచ్ఎంసి స్థానిక ప్రజాప్రతినిధుల తక్షణ చర్యలు తీసుకోవాలని నాయకులకు అధికారులకు విజ్ఞప్తి చేశారు.తమ హక్కైన కమ్యూనిటీ హాల్,పార్క్ స్థలం చట్టపరంగా రక్షించబడి ప్రజా ప్రయోజనాల కోసం అభివృద్ధి చేయబడే వరకు తమ కృషి కొనసాగుతుందనీ వారు అన్నారు.ఈ కార్యక్రమం కాలనీ ప్రజల ఐక్యత, చైతన్యం సమాజం పట్ల ఉన్న కట్టుబాటును ప్రతిబింబించింది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అయ్యంగారి సురేందర్ రెడ్డిఅధ్యక్షులు,రాఘవేంద్ర కాలనీ సి బ్లాక్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అసోసియేషన్, కొండాపూర్ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 25లో సోనాలికా రికార్డు స్థాయిలో ట్రాక్టర్ల అమ్మకాలు

**శేరిలింగంపల్లి, నవంబర్ 05 (ప్రజాజ్యోతి):** భారతదేశపు నం బర్ 1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్, సోనాలికా ట్రాక్టర్స్ అక్టోబర్ 2025లో 27,028 ట్రాక్టర్ల ఆల్-టైమ్ హై నెలవారీ అమ్మకాలతో ఐకానిక్ పనితీరును నమోదు చేసింది -జీఎస్టీ తగ్గింపు తర్వాత అతిపెద్ద నెల.ప్రముఖ ట్రాక్టర్ బ్రాండ్లలో 34.8% అత్యధిక వృద్ధి ఈ అద్భుతమైన పనితీరును నడిపిస్తుంది మొత్తం పరిశ్రమ పనితీరులో (అంచనా) 2.3 రెట్లు కూడా. ఈ నెలలో (అంచనా) కంపెనీ 2.2 శాతం పాయింట్ల అత్యధిక మార్కెట్ వాటా లాభా లను నమోదు చేసింది,ఇది జట్లు డీలర్‌షిప్‌లలో ఆవిష్కరణ, రైతు-కేంద్రీకృతత క్రాస్-ఫంక్షనల్ సహకారంపై కంపెనీ దృష్టిని ప్రతి ఫలిస్తుంది. ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనే జింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ తన అభిప్రాయాలను పంచుకుంటూ, అక్టోబర్'25 ట్రాక్టర్లపై జీఎస్టీ తగ్గింపు తర్వాత అతిపెద్ద నెలగా నిలుస్తుంది, మేము 27,028 ట్రాక్టర్ల రికార్డు స్థాయిలో అమ్మకా లతో మా అద్భుతమైన ప్రయాణంలో ఒక అద్భుతమైన కొత్త అధ్యాయాన్ని లిఖించాము.ట్రాక్టర్ పరిశ్రమలో అత్యధికంగా 34.8% వృద్ధిని సాధించడం ద్వారా,మేము పరిశ్రమ పనితీరును 2.3%ఒ% అధిగమించాము,2.2 శాతం పాయింట్ల అత్యధిక మార్కెట్ వాటా లాభాలను పొందాము. ఇటువంటి మెగా విజయాలు మా నిబద్ధత,సహకారానికి నిదర్శనం,మా జజ్బా కలిసి గెలిచే మా ప్రత్యేక స్ఫూర్తిని నొక్కి చెబుతున్నాయి,ఇది ఐటిఎల్ యొక్క తిరుగులేని శక్తిని నిజంగా నిర్వచిస్తుంది. మేము ఒక ఏకీకృత బృందంగా కలిసి నిలబడినప్పుడు, మేము అందించే ప్రతి హెవీ డ్యూటీ ట్రాక్టర్ సాధికారతకు చిహ్నంగా ఉంటుంది. భారతదేశాన్ని ముందుకు నడిపించే విజయగాథలను స్క్రిప్ట్ చేయడానికి రైతులకు మద్దతు ఇస్తూనే ఉంటాము.సోనాలికా మా రైతుల నిజమైన అవస రాలు ప్రతి రంగానికి పరిష్కరించ బడుతున్నాయని నిరంతరం నిర్ధారిస్తుంది.ప్రపంచంలోనే నంబర్ 1 ట్రాక్టర్ ప్లాంట్‌లో అన్నీ ఖచ్చితమైన ప్రణాళిక, అభిరుచి మరియు దాని సమిష్టి బలాలపై నమ్మకం ద్వారా సాధ్యమయ్యాయి.స్వచ్ఛమైన సాంకేతిక విజయం కంటే,కొత్త విజయం కంపెనీ పొలాలకు శక్తినిచ్చే చేతులతో ఎంత లోతుగా సమకాలీకరణలో ఉందో, సంకల్పం,కృషికి నిజమైన చిహ్నంగా నిలుస్తుందో ప్రతిబింబిస్తుంది.



# శ్రీ కృష్ణ దేవరాయ కాపు యువసేన విద్యార్థులకు ఆర్థిక సహాయం

అందజేసిన జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**కూకట్ పల్లి, నవంబర్ 05 (ప్రజాజ్యోతి) :** శ్రీకృష్ణ దేవరాయ కాపు యువసేన ఆధ్వర్యంలో ఏడిద సుబ్రహ్మణ్యం, మణి దంపతుల కుమారుడు పవనకుమార్, కుమార్తె దీపిక విద్యాభ్యాసం కొరకై 20 వేల రూపాయలు కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ చేతులమీదుగా వారి నివాసం లో అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మట్లాడుతు సేవ దృప్రదంతో ఎస్‌కేడికె యువసేన గత కొని సంవత్సరాలుగా పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తున సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు యల్. రాజ, గోగిశెట్టి భాస్కర్, బావిశెట్టి గోపి, హెచ్ ఎన్.చైతన్య, జనసేన నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ మాటలకందని భాష మాట్లాడితే ప్లాటినం లవ్ బ్యాండ్స్‌తో శాశ్వతం

వివాహ సీజన్‌లో ప్లాటినం కొత్త కలెక్షన్ ఆవిష్కరణ



**శేరిలింగంపల్లి,నవంబర్ 05 (ప్రజాజ్యోతి):** ప్రేమ ఇది మాటలకం దని ఒక అనుభూతి. అది తల్లిదండ్రుల మీద కావచ్చు, అన్నదమ్ముల మీద కావచ్చు, అక్కచెల్లెళ్ళ మీద కావచ్చు అది ఒక తీయని భావన. జంటల మధ్య ఉన్న ప్రేమను ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఎందుకంటే, వీళ్ల మధ్య ఉన్న ప్రేమకు మాటలుండవు. వాళ్ల మనస్సులు మాత్రమే మాట్లాడతాయి.ఆ నిశ్శబ్ద భావాలను చెరగని గుర్తుగా ప్లాటినం'తో చేసుకోవచ్చు. ప్లాటినం లవ్ బ్యాండ్స్ కొత్త కలెక్షన్ రూపొందించింది. ఇవి కేవలం ఉంగరాలు మాత్రమే కాదు.ఇద్దరి హృదయాల భాష. బయట ప్రపంచానికి అర్థం కాకపోయినా, ఇద్దరికే అర్థమయ్యే ప్రత్యేక కథలకు ప్రతీక. ఈ కలెక్షన్ ప్రేమలోని ఆ మౌన సంకేతాల నుంచి స్ఫూర్తి పొందింది.మాటల కంటే నిశ్శబ్దం ఎక్కువగా మాట్లాడే ఆ క్షణాలు,కళ్ళలో పలికే భావాలు, ప్రతి డిజైన్‌లో ఆ మౌనమైన అనుబంధం కనిపిస్తుంది. ఎంత మాటలు లేకపోయినా అర్థం అయ్యే ప్రేమకు ఈ ఉంగరాలు ఒక అందమైన ప్రతీక. 95 శాతం శుద్ధమైన ప్లాటినంతో తయారు చేసిన ఈ లవ్ బ్యాండ్స్ ప్రేమలోని అచంచల మైన నిబద్ధతకు నిదర్శనం. ఈ లోహం ఎంత దృఢంగా కాలానికి అందని స్వభావంతో ఉందో మీ బంధం కూడా అంతే మన్నికైనదని ఇవి చెబుతాయి. రెండు మార్గాలు ఒకటిగా మారే జీవనయాత్రను సూచించే ఎంట్వైన్డ్ మోటిఫ్స్ నుంచి ప్రతి ప్రేమలో ఉండే భిన్న భావాలు, అయినా వాటిలోని సమతుల్యయను చూపించే ద్యుయల్-టోన్ డిజైన్స్ వరకు ప్లాటినం లవ్ బ్యాండ్స్ కళాత్మకతను, భావోద్వే గాన్ని అందంగా అందిస్తుంది.మృదువైన,నాజూకైన, మెరిసే వజ్రాల అలంకారంతో కూడిన ఈ డిజైన్లు ఆధునికమైనా,శాశ్వతమైన అందాన్ని కలిగి ఉంటాయి.ఇవి కొత్త ఆకృతులు,కొత్త అర్థాలను ప్రతిబింబిస్తాయి.ఈ కొత్త సీజన్ కలెక్షన్‌లోని ప్రతి ప్లాటినం లవ్ బ్యాండ్ జంటల మధ్య ఉన్న అపూర్వమైన ప్రేమ భాషను అదే ప్రత్యేకతతో ప్రతిబింబించగలదు. ఈ కలెక్షన్‌లో జంటలు తమ మన స్సుకు దగ్గరగా ఉండేది ఎంచుకోవచ్చు. కొన్ని బంధాలు అకస్మాత్తుగా ఏర్పడవు.ఈ ప్లాటినం లవ్ బ్యాండ్స్ కూడా అంతే.జంటల మధ్య బంధం అనేక విషయాల్లో భిన్నంగా ఉన్నా.. ఒకరికొకరు తిరిగి కలుస్తారు.అలల స్ఫూర్తితో రూపొందిన ఈ డిజైన్లు ప్రేమయాత్రను ప్రతిబింబిస్తాయి. చలించేది, పెరిగేది, ప్రవహించేది. అయినా, చివరకు ఇంటికి తిరిగి వచ్చి చేరేదే ప్రేమ. ప్రతి ప్రేమ కథకు తనదైన మార్గం ఉంటుంది. ఈ ప్లాటినం లవ్ బ్యాండ్స్ ఇద్దరి మధ్య ఉండే ప్రేమను ప్రతిబింబిస్తాయి. జీవితం ఎన్ని మలుపులు తిరిగినా, ఒకరికి ఒకరు అండగా నిలబడతామనే ఒక వాగ్దానాన్ని ఇస్తాయి. రెండు రింగులు కలిసినప్పుడు పూర్తయ్యే ఇన్ఫినిటీ గుర్తు ప్రేమ యొక్క అనంతత్వం, దృఢత్వం, అపూర్వతకు చిహ్నంగా నిలుస్తుంది.ఇద్దరి స్వభావాన్ని ప్రతిబింబిస్తాయి. గౌరవించడానికి ప్లాటినం కంటే గొప్ప లోహం లేదు. నక్షత్రాల గర్భంలో పుట్టిన ఈ అపురూప లోహం, ప్రపంచంలో కొద్ది ప్రదేశాల్లో మాత్రమే లభిస్తుంది. 95 శాతం శుద్ధతతో, సహజసిద్ధంగా తెల్లని కాంతితో, కాలం గడిచినా రంగు మసకబారని స్వభావంతో, వజ్రాలను అత్యంత సురక్షితంగా పట్టుకుని ఉంచే బలం కలిగి ఉంటుంది.

# తాండూరు ప్రజల ఆత్మీయ బంధువు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

– బస్సు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు తక్షణ సహాయం
– ఒక్కో కుటుంబానికి రూ 7 లక్షల పరిహారం చెక్కుల పంపిణీ



**తాండూరు నవంబర్ 5 ప్రజాజ్యోతి :** తాండూర్ నియోజకవర్గ ప్రజలకు ఆపద్బాంధవుడిలా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కొనసాగడం ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ బాల్ రెడ్డి గుర్తు చేశారు. ఈనెల 3న జరిగిన బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన తాండూరు నియోజకవర్గ ప్రజల ఆపద్బాంధవుడులా కంటి మీద కునుకు లేకుండా శ్రమించడమే కాకుండా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంతో పాటు మృతి చెందిన కుటుంబాలను ఆదుకుంటామని ప్రకటించిన రెండు రోజుల్లోనే ఆ మాట నిలబెట్టుకున్న నాయకుడు అని చెప్పారు. మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఏడు లక్షల పరిహారం అందిస్తామని చెప్పిన విదంగానే అట్టి పరిహారం డబ్బులను అందించడం కోసం ఆ కుటుంబ పెద్దగా బాధ్యత తీసుకున్నారని చెప్పారు. బస్సు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబ సభ్యులను ఓదార్చడంతో పాటు ఆ కుటుంబాలకు రావలసిన పరిహారం డబ్బులను బుధవారం రోజు చెక్కుల రూపంలో అందజేశారని గుర్తు చేశారు. ఇంతటి మనసున్న మా ఎమ్మెల్యేకు మేము ఎల్లవేళలా రుణపడి ఉంటామని తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి ప్రజల తరపున కృతజ్ఞతలు చెప్పారు.

# ఆటో బైక్ ఢీ ఒకరి మృతి

– మరో ఇద్దరికి తీవ్ర గాయాలు



**తాండూరు నవంబర్ 5 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం చంద్రవంచ గ్రామ సమీపంలో ఆటో బైకు ఢీకొన్న ఘటనలో ఓ బాలుడు మృతి చెందాడు. కరన్ కోట్ ఎస్సై రాథోడ్ వినోద్ తెలిపిన వివరాల ప్రకారం చంద్రవంచ గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు ఆటోలో వెళుతుండగా ఎదురుగా వస్తున్న ఓ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో ఆటోలో ప్రయ ణిస్తున్న చింతలకాడి దత్తు అనే బాలుడు అక్కడి క్కడే మృతి చెందినట్లు చెప్పారు. అదేవిదంగా కుమ్మరి కాలేష్ అనే వ్యక్తి తాండూరు పట్టణంలోని శ్రీ బాలాజీ హాస్పిటల్ చికిత్స పొందగ, గణపురం జగదీష్ అనే వ్యక్తిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించిన్నట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై వివరించాడు.

# కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ గెలుపు కోసం పనిచేయాలి

– శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి,నవంబర్ 05 (ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహ్మత్ నగర్ సర్కిల్ లో ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,మాజీ పార్లమెంట్ సభ్యులు వి హనుమంత్ రావు సమక్షంలో జరిగిన భారీ రోడ్డు షో లో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి నవీన్ యాదవ్ గెలుపు ఖాయం అని అన్నారు.కాలనీలలో,బస్తీలలో అందరి నోట హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలుపించుకుంటామని తెలిపినట్లు అన్నారు.విద్యావంతుడు యువతలో మంచి పేరు ఉన్న వ్యక్తి, జూబ్లీహిల్స్ నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నిలబెట్టే సత్త ఉన్న నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలుపుంచుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. అందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సమన్వయంతో పని చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ యాదవ్,సిటీ యూత్ అధ్యక్షులు విజయ్ యాదవ్, కోయ్యడ లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా హనుమాన్ ఆలయంలో అన్నదానం.

– అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జంపన ప్రతాప్, పాండు యాదవ్.




**బోయిన్‌పల్లి, నవంబర్ 5 (ప్రజా జ్యోతి) :** కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని కంటోన్మెంట్ బోర్డు 6వ వార్డు సీతారాంపురం లోని శివ పంచాయతన హనుమాన్ ఆలయంలో బుధవారం భక్తి శ్రద్ధలతో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ..కార్తీక పౌర్ణమి ఎంతో విశేషమైనది. ఈ రోజున దీపదానం చేయడం, పేదలకు ఆహారదానం చేయడం ద్వారా అపార మైన పుణ్యఫలం లభిస్తుంది అని తెలిపారు. ప్రతి పౌర్ణమి రోజు ఆలయ పరిసరాల్లో అన్నదా నం నిర్వహించే కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సాయిబాబా యాదవ్, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, నవంబర్ 05 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ లోని అపోస్టోలిక్ ఫైర్ వర్షిప్ మినిస్ట్రీస్ చర్చిలో క్రిస్టియన్ సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన శేరిలింగంపల్లి పాస్టర్స్ ఫెలోషిప్ సమావేశానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ క్రిస్టియన్ ఫెలోషిప్ సమావేశంలో పాస్టర్స్ అందరిని ఒకే వేదికమీద కలవడం ఆనందంగా ఉందని అన్నారు. విచ్చేసిన పాస్టర్లకు, సమావేశాన్ని ఏర్పాటుచేసిన నిర్వాహికులకు శు భాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోశెట్టిగౌడ్, రాందాస్ గౌడ్, యాదగిరి, సంగమేష్, రాజుగౌడ్, పాస్టర్స్ శామ్యూల్ కోకిల, ఆర్.డి ప్రసాద్, టి.ఆర్.రాజు, ఎమ్. సత్యరాజు, నాగభూషణం, దేవదాస్, శామ్యూల్, ముకేశ్, కమలాకర్, జెర్మయ్య, నూతనబాబు, జాన్ ఆంథోనీ తదితరులు పాల్గొన్నారు.

# వనభోజన మహోత్సవానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్‌ను ఆహ్వానించిన ఏఎంసీ డాక్టర్ మధు



**కూకట్ పల్లి, నవంబర్ 20 ప్రజాజ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి డివిజన్ కమ్మ సంఘం ఆధ్వర్యంలో కూకట్ పల్లి ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు కమ్మ సంఘాలకు కన్వీనర్ బండి రమేష్ కి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ (స్టేట్ వారెహౌసెస్ చైర్మన్) రాయల్ నాగేశ్వరావు, బిక్కసారి నాగేశ్వర్ కి మన సంఘ సభ్యులకు ఏ.ఎం.సి డాక్టర్ మధు, పిన్నమనేని రాధాకృష్ణ, నిమ్మగడ్డ తిలక్, కిలారి శ్రీనివాస్ బాబు, గాదెల అనిల్ కుమార్, వేజెండ్ల కిషోర్, కందుల సందీప్ కలిసి డివిజన్ లో జరగబోయే వనభోజనం మహోత్సవముకు ఆహ్వానించారు.

## కరాటే ఛాంపియన్షిప్ 2025 పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, నవంబర్ 05,ప్రజాజ్యోతి
జగిత్యాల పవన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో డిసెంబర్ 7న సెకండ్ స్టేట్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 పోస్టర్ ను జగిత్యాల లో



ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.ఈ కార్యక్రమం లో జగిత్యాల కరాటే చైర్మెన్ యం లింగయ్య ఆర్గనైజర్ ఆరుముల్ల పవన్ కో ఆర్గనైజర్ గంగాధర్ ఆకాష్ మహేందర్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని సమర్పించిన వీఆర్ఏలు

జగిత్యాల టౌన్, నవంబర్ 05,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని కలిసి వీఆర్ఏ వ్యవస్థను పునరుద్ధరించాలని వినతి పత్రం అందజేసిన వీఆర్ఏ లు.జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోని గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ మరింత బలోపేతం చేయడానికి రెవెన్యూ రికార్డ్స్ అమలుకు సంబంధించి గాని గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పరంగా పర్యవేక్షణ చేపట్టడానికి రెవెన్యూ అధికార యంత్రాంగం బలోపేతం అవుతుంది అని చెప్పక తప్పదు గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వం అంటే రెవెన్యూ అధికార యంత్రాంగం ప్రకృతి వైపరీత్యాలు అకాల వర్షాలు అకాల వర్షాలతోని పంటలు నేలకొరిగిపోవడం తుఫాన్ ప్రభావితం తోని ప్రజానీకం గ్రామీణ ప్రాంత ఇబ్బందులు కలవడం ఇటువంటి పరిస్థితులలో గ్రామ ప్రజలను ఆదుకోవడానికి అండగా ఉండవలసింది రెవెన్యూ యంత్రాంగం గత ప్రభుత్వం రెవెన్యూ అధికార



యంత్రాంగాన్ని సమీక్షించడంలో భాగంగా ధరణి తెరపైకి తేవడం జరిగిందో ధరణితో భూ రికార్డులు అన్నీ కూడా తారు మారు అయ్యాయి.భూ రికార్డులు తారు మారు అవడంతోని ఎవరి యాజమాన్యం హక్కు ఎవరు కలిగి ఉన్నారు అని కూడా అది వివాదాస్పదం అయింది గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి రెవెన్యూ అధికార యంత్రాంగం విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ గాని విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లు కానీ మీరు ఒక విధంగా రెవెన్యూ శాఖ అనే కాకుండా ప్రభుత్వానికి మూల స్తంభాలు గ్రామస్థాయిలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ పాలనకు మూల స్తంభాలు ఎవరికి ఆపద వచ్చినా కండ్ల ముందు కనబడేది వి ఆర్ ఏ విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్.ఈ రోజు వీఆర్ఏ పోస్టులు రద్దు కావడంతోని గ్రామస్థాయిలో ప్రభుత్వపరంగా బాధ్యత అనేది ఎవరికి లేకుండా అయ్యింది.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం తోనే రాష్ట్ర ప్రభుత్వం ఏ ధరణితో రెవెన్యూ రికార్డ్స్ తారు మారు అయిపోయి వాటిని అన్నిటి కూడా సమీక్షించి పున పరిశీలించి తిరిగి యాజమాన్య హక్కులను కూడా వారి హక్కులకు అనుగుణంగా కల్పింప చేయాలని భావనతోని భూ భారతి తెరపైకి తేవడం భూ భారతి ద్వారా కొంతమేరకు ధరణి ద్వారా హక్కులు కోల్పోయిన వారందరికీ కూడా తిరిగి వారి యాజమాన్యం హక్కులు కల్పింపచేయడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుంది.అది కూడా పూర్తిస్థాయిలో అమలు జరగడం కాలేదు ప్రభుత్వం భూభారతి చట్టం రూపొందించింది భూభారతి చట్టం అమలుకు ఇంకా రెవెన్యూ అధికార యంత్రాంగం అన్ని సమీక్షించి సరిచేయాల్సిన అవిష్కత ఉన్నది అని అన్నారు.

## నవీన్ యాదవ్ విజయం ఖాయం కనమేని చక్రధర్ రెడ్డి.

జూబ్లీహిల్స్ లో జోరుగా ప్రచారం.

ముస్తాబాద్: నవంబర్ 5 ( ప్రజా జ్యోతి )
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం భాగంగా జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ మద్దతుగా మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు పాల్గొన్నారు వారితోపాటు కరీంనగర్ పార్లమెంట్ కో.కన్వీనర్.కనమేని చక్రధర్ రెడ్డి. ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ యొక్క సంక్షేమ పథకాల వివరిస్తూ జూబ్లీహిల్స్ లో నవీన్



యాదవ్ భార్య మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు.అనంతరం ప్రజలతో చర్చిస్తూ, ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ మద్దతు ఇవ్వాలని ఓటర్లు ను కోరారు ,కాంగ్రెస్ పార్టీ మాత్రమే జూబ్లీహిల్స్ అభివృద్ధి, పారదర్శకత, ప్రజా సంక్షేమం కోసం కట్టుబడి ఉందని తెలిపారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,

## నిరుపేద కుటుంబానికి సాయం

చొప్పదండి, నవంబర్ 5(ప్రజా జ్యోతి):
చొప్పదండి పట్టణానికి చెందిన నిరుపేద వృద్ధుడు ఏలుగు లచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి చేయూత వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల తరపున బుధవారం 50 కిలోల రైస్ బ్యాగ్ ను అందించారు. ఈ సందర్భంగా అసోసి యేషన్ సభ్యులు మాట్లాడుతూ మృతుని ఆత్మకు శాంతి



చేకూరాలని, వారి కుటుంబానికి ఈ బాధను తట్టుకునే శక్తిని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిట్ట కుమార్, రామడుగు స్వామి, మహమ్మద్ చాంద్ పాషా , ఎలిగేటి చంద్రశేఖర్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# మైనర్లు డ్రైవింగ్ మానవ ప్రాణాలతో ఆటలు

### వాహన నిబంధనలు ఉల్లంఘిస్తున్న మైనర్లపై తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులదే

జగిత్యాల టౌన్, నవంబర్05,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లాలో వయస్సు నిండని పిల్లలు వాహనాలు నడుపుతూ ట్రాఫిక్ ఉల్లంఘనలు పక్కన పెడుతూ ఇష్ట రాజ్యంగా వాహనాలు నడుపుతున్నారు ఇలా వాడటంలో తల్లిదండ్రులు బాధ్యత కూడా ఉంది ఎలా అంటే చిన్నపాటి వస్తువు తేవడానికి, కాలేజి కి వెళ్లాడనికి కూడా వాహనాలు సమకూర్చడంలో తల్లిదండ్రులు ముందుంటున్నారు అలాగే కాలేజి ల యజమానులు కూడా పట్టించుకోక పోవడం కూడా కారణం అవుతుంది ముందుగా ఆలోచిస్తుంటే ప్రతిరోజు కాలేజీల్లో ఆధ్యాపకులు పిల్లలు ఎలా వస్తున్నారు అనేది చూసి వారి వారి తల్లిదండ్రులకు తెలియ పరచాలి కానీ వారు అలా చేయడం లేదు కానీ పిల్లలు తెచ్చిన వాహనాలకు పార్కింగ్ ను సమకూరుస్తున్నారు ఇలా చూస్తుంటే ఎన్నో కాలేజీల ముందు వాహనాలు పిల్లలు పార్కింగ్ చేసినవి మనకి కనబడుతోంది జగిత్యాల నడిబొడ్డున కల ఒక కాలేజి ముందు పిల్లలు వాహనాలు నిలిపినవి కనిపిస్తుంది అసలు విషయానికి వెళ్ళితే వాహన నిబంధనలు ఉల్లంఘిస్తున్న మైనర్లపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులదే అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వర్తి స్తున్నట్టు ప్రతీ ఒక కాలేజి వద్దకు వెళ్లి పరిశీలించినటీ లైతే ఇలాంటివి జరగకుండా ఉంటాయి ఇలా చేయడం మూలంగా ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి చెడు మార్గంలో వెళ్లకుండా ఉండటానికి మనం ఒక దిక్సూచి అయినవారం అవుతాము అలాగే విధి నిర్వర్తనలో నిర్లక్ష్యం ప్రదర్శించినవారిపై బీఎన్ఎస్ చట్టం ప్రకారం శిక్షలు తప్పవు అని తెలిపాలి ప్రజా భద్రత కాపాడటం ప్రభుత్వ ధర్మం, దానిని విస్మరించడం నేరం జగిత్యాల పట్టణంలో, పట్టణ పరిధిలో, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇటీవల మైనర్లు వాహనాలను నిర్లక్ష్యంగా, అధిక వేగంతో నడపడం పెద్ద సమస్యగా మారింది. స్కూల్ లేదా జూనియర్ కాలేజీ విద్యార్థులు తల్లిదండ్రుల అనుమతితోనో లేక రహస్యంగా వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు పెరుగుతు





న్నాయి. వీరికి రహదారి నియమాలు తెలియకపోవడం, ట్రాఫిక్ సిగ్నల్స్ గమనించకపోవడం, అజాగ్రత్తగా వాహనాలు మలుపు తిప్పడం వలన నిరపరాధుల ప్రాణాలు బలవుతున్నాయి. ఒకరి నిర్లక్ష్యం మరొకరి జీవితాన్ని చిద్రం చేస్తున్న ఈ పరిస్థితి ఇకపై సహించరానిది. మోటార్ వాహన చట్టం ప్రకారం, డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి కనీస వయసు 18 సంవత్సరాలు కావాలి. కానీ కొన్ని సంవత్సరాల క్రితం 16 సంవత్సరాలు నిండినవారికి 50 సీసీ కన్నా తక్కువ సామర్థ్యం ఉన్న బైక్‌లను నడపడానికి పరిమిత అనుమతి ఉండేది. ప్రస్తుత బైక్లు అన్నీ 100 సీసీ కంటే ఎక్కువ సామర్థ్యంతో ఉన్నాయి. అందువల్ల ఆ పాత నిబంధన అమల్లో లేదు. అయినప్పటికీ కొన్ని విద్యాసంస్థలు జూనియర్ కాలేజి ల సమీపంలో 16, 17 సంవత్సరాల వయసు గల విద్యార్థులు హెల్మెట్ లేకుండా, రిజిస్ట్రేషన్ లేకుండా, లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతూ కనిపిస్తున్నారు. ఇది చట్టపరంగా నేరం మాత్రమే కాదు, ప్రజా భద్రతకు కూడా తీవ్రమైన ముప్పు.ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలపై ప్రేమ చూపడంలో భాగంగా వాహనం ఇచ్చినా, అది ప్రాణహానికీ కారణమవుతుందని గుర్తించాలి. పిల్లల భద్రత కంటే పెద్ద బాధ్యత తల్లిదండ్రులదే. వారు వాహనాలు ఇవ్వడం, రాత్రివేళల్లో బయటకు పంపించడం, పాఠశాల సమయాల తర్వాత గుంపులుగా రోడ్లపై తిరగనివ్వడం వంటి నిర్లక్ష్యాలు ప్రమాదాలకు వేదికవుతున్నాయి.

ఈ పరిస్థితిని నియంత్రించాల్సిన బాధ్యత పోలీస్ శాఖ, రవాణా శాఖ, విద్యాసంస్థల యాజమాన్యాలపై ఉంది. మైనర్లు వాహనాలు నడపకుండా కఠిన చర్యలు తీసుకోవడం, స్కూళ్లు కాలేజీల వద్ద వాహన తనిఖీలు నిర్వహించడం, తల్లిదండ్రులకు నోటీసులు ఇవ్వడం వంటి చర్యలు సమయానుసారం చేపట్టకపోవడం ప్రజా హక్కుల ఉల్లంఘనకు దారితీస్తుంది.భారత న్యాయసంహిత ప్రకారం, ప్రభుత్వ విధులు నిర్వర్తించ డంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకునే అధికారం ఉంది.రవాణా శాఖ అధికారులు, పోలీసు విభాగం, విద్యాసంస్థల యాజమాన్యాలు తమ విధుల్లో నిర్లక్ష్యం చూపితే, వారు కూడా చట్టపరంగా బాధ్యత వహించక తప్పదు.ప్రజా భద్రతను కాపాడటం ప్రభుత్వం మరియు ప్రతి అధికారి యొక్క ప్రాథమిక ధర్మం. మైనర్లు వాహనాలు నడపకుండా కట్టడి చేయడం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, నియమాల ఉల్లంఘనపై తక్షణ చర్యలు తీసుకోవడం ఈ బాధ్యతలో భాగం. చిన్న వయసులో వాహనం నడపడం పిల్లల అజ్ఞానంగా కనిపించినా, అది చట్ట దృష్టిలో నేరం. తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా నేరానికి సమానమే.ఈ సమస్యను సమాజం మొత్తం బాధ్యతగా తీసుకోవాలి. ప్రతి స్కూల్, కాలేజీ యాజమాన్యం విద్యార్థుల వాహనాల పర్యవేక్షణ చేయాలి. పోలీసులు రోజువారీ తనిఖీలు కఠినతరం చేయాలి. రవాణా శాఖ క్రమం తప్పకుండా లైసెన్స్ పరిశీలన, వాహన పట్టణ తనిఖీలను నిర్వహించాలి. ప్రజలు కూడా సామాజిక బాధ్యతగా ఇటువంటి ఘటనలను నిర్లక్ష్యం చేయకుండా ఫిర్యాదు చేయాలి. ప్రజా ప్రాణాలు విలువైనవి వాటి రక్షణలో నిర్లక్ష్యం చేసిన ప్రతి ఒక్కరు బీఎన్ఎస్ చట్టం కింద సమానంగా శిక్షార్హులు. చట్టం కఠినంగా ఉన్నా, అమలు ఇంకా కఠినంగా ఉండాలి. ఇది ప్రజల జీవిత భద్రత కోసం, సమాజం క్రమబద్ధత కోసం, భవిష్యత్ తరాల రక్షణ కోసం.

# నారాయణపూర్ లో దళితులకు దక్కని రిజర్వేషన్

- ఒక్కసారైనా ఛాన్స్ రాకపాయె...
- ఎంపీటీసీ, సర్పంచ్ ఏదైనా మొండిచెయ్యే..
- కనీసం ఉప సర్పంచి కైనా దిక్కు లేదు..
- ప్రతీసారి వార్డు మెంబర్తోనే సరి..

సుల్తానాబాద్ నవంబర్ 5 (ప్రజా జ్యోతి)
పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పడి ఏళ్లు గడిచినా.. సమైక్య రాష్ట్రం పోయి తెలం గాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చినా.. అక్కడి దళితులకు మాత్రం ఒక్కసారి కూడా అవకాశం దక్కిన దాఖలాలు లేవు.. రిజర్వేషన్ కలిసి రాకసర్పంచ్, ఎంపీటీసీ ఇలా ఏ పదవికి పోటీ చేసే ఛాన్స్ దక్కడం లేదు.. కనీసం ఉపసర్పంచ్ పదవి కూడా దక్కక కేవలం వార్డు మెంబర్ పదవితోనే సరిపె ట్టుకోవాల్సి వస్తుందని ఎస్సీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఇది సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ ఎస్సీల పరిస్థితి..

నాటి నుంచి నేటి వరకు..

నారాయణపూర్ సపరేట్ గ్రామపంచాయతీ ఏర్పడిన తరణం నుండి ఇప్పటివరకు గ్రామంలో ఏనాడు కూడా సర్పంచ్ పదవి, ఎంపీటీసీ పదవికి రిజర్వేషన్లు కలిసి రాలేదు. గ్రామంలో కీలకమైన పదవిని చేపట్టే అదృష్టం దళితులకు దక్కలేదు

. కొట్లాడితే తెలంగాణ రాష్ట్రమైన వచ్చింది గాని మాకు ఇంతవరకు సర్పంచ్, ఎంపీటీసీ రిజర్వేషన్ మాత్రం రాలేదంటున్నారు. ఎందరో పాలకులు మారినా రిజర్వేషన్ మాత్రం మారడం లేదని వాపోతున్నా రు. సర్పంచ్, ఎంపీటీసీ వ్యవస్థ మొద లైన నాటి నుండి సర్పంచ్ ఎంపీటీసీ స్థా నాలకు రిజర్వేషన్లు అనుకూలించని నారాయణపూర్ ఎస్సీలకు గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో పాలకులు కనీసం ఉపసర్పంచ్ పదవిని కూడా కట్టబెట్టిన దాఖలాలు లేవు.





ఏళ్లు గడిచినా కలిసి రాని రిజర్వేషన్..

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచిం చిన భారత రాజ్యాంగంలో వెనుకబడిన వర్గాలకు రాజకీయ, విద్య, ఉపాధి రంగా లలో రిజర్వేషన్ ఉండాలని పొందుపరిచారు. రిజర్వేషన్లు ఉంటే వెనుకబడిన వర్గాలకు సమాన న్యాయం హక్కులు కల్పించడమేనని అర్థం. కానీ నారాయణపూర్ లో మాత్రం రాజకీయ రిజర్వేషన్లు ఎందుకు భిన్నంగా ఉంటున్నాయని సందే హాలు వ్యక్తమవు తున్నాయి. సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలకు మాకు అదృష్టం లేదేమోనని గ్రామ ఎస్సీలు మదన పడుతున్నారు. కనీసం ఉప సర్పంచ్ పదవికి కూడా తమకు అవకాశం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ ఎంపీటీసీ పదవులకు రిజర్వేషన్ దక్కికపోయినా ఎస్సీలకు కనీసం ఉప సర్పంచ్ పదవి అన్న ఇద్దాములే అన్న ఆలోచన గత టిఆర్ఎస్ పాలకులకు రాలేదని ప్రశ్నిస్తున్నారు. కేవలం ఓటు బ్యాంకుగా..!

దళితులు అంటే ఇప్పటికి ఓటు బ్యాంకు గానే పరిగణిస్తున్నారని ఇక్కడి వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కసారి కూడా ఎస్సీలకు అనుకూలంగా రిజర్వేషన్ రాలేదు.

ఒక్కసారి సర్పంచ్ లేదా ఎంపీటీసీ స్థానాల్లో జనాభా ప్రాతిపదికన దృష్టి సారించి లేదా రొటేట్ పద్ధతిలోన రిజర్వేషన్ కల్పించాలి. ఆ దిశగా జిల్లా కలెక్టర్ తోపాటు ఉన్నతాధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే నాయకులు అధికారం చేపట్టక ముందు ఒక మాట గద్దెనెక్కిన తర్వాత దళితులను విస్మరిస్తున్నారని వాపోతు న్నారు. ఇది రాజకీయ గ్రహణమా.. దళితుల దురదృష్టమా.. అంటున్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గం పదవుల లో విపక్షకు గురవుతున్న దళితులు ఉన్న త పదవులకు అర్హులు కారా.. అంటూ నిలదీస్తున్నారు.

ఈసారైనా..? ఎదురుచూపులు..

నారాయణపూర్ గ్రామంలో సుమారు 272 వరకు ఓటు బ్యాంకు కలిగి ఉన్న దళిత లకు రిజర్వేషన్లు ఎందుకు కలిసి రావడం లేదని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈసారైనా రిజర్వేషన్ కలిసి రాకపోదా.. తమకు అవకాశం దక్కక పోదా.. అంటూ వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నా రు. సర్పంచ్, ఎంపీటీసీ పదవికి మేము అర్హులం కాదా.. ప్రతిసారి నాయకులు మాతో ఓట్లు వేయించుకుంటున్నారు గాని మాకు సర్పంచ్, ఎంపీటీసీ పదవు లు రావాలని ఏమాత్రం కోరుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా దళితులకు అవకాశం దక్కేన నారాయణపూర్ లో ఎస్సీలు సుమారు 60 నుండి 70 కుటుంబాలు ఉన్నప్పటికి ఒక్క సారి కూడా సర్పంచ్, ఎంపీటీసీలుగా అవకాశం రాలేదు. ఏళ్లు గడుస్తున్నా.. పాలకులు మారుతున్నా.. రిజర్వేషన్లలో మాత్రం ఎలాంటి మార్పులేదు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా నారాయణపూర్ దళితుల రిజర్వేషన్ దక్కుతుంది కావచ్చు అని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

# కార్తీక పౌర్ణమి కాంతుల పర్వదినం

### --సనాతన ధర్మం ఆవిష్కరించిన పవిత్ర రాత్రి మహాత్యం

జగిత్యాల టౌన్, నవంబర్ 05, ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా లోని ప్రతి హిందు బందువులు సాంప్రదాయుతంగా కార్తీక పూర్ణమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి విశిష్టత విశేషాలను తెలుసుకుంటే కార్తీక మాసం పౌర్ణమి హిందువుల జీవితంలో అత్యంత పవిత్రమైన, ధార్మికమైన, ఆధ్యాత్మిక మైన దినాలలో ఒకటి. ఈ రోజు సనాతన ధర్మంలో దేవదీపోత్సవం గా పరిగణించబడు





తుంది. విశ్వం మొత్తానికీ కాంతి ప్రసరించే రాత్రి ఇది. ఈ రాత్రి భగవంతుడిని స్మరించడం, దీపాలను వెలిగించడం, దానం చేయడం ద్వారా మన లోపలి అజ్ఞానాంధకారాన్ని తొలగించడమే ప్రధాన తాత్పర్యం.వేదాలు, పురాణాలు, ఇతి వృత్తాలు అన్నీ ఈ దినాన సత్యస్వరూపుడైన శివుని ఆరాధనకు ప్రాధాన్యం ఇచ్చాయి. ఈ రోజు శ్రీమహావిష్ణువు శివుని రుద్ర రూపాన్ని దర్శించి, ఆ మహిమను స్మరించి, త్రిపురాసుర సంహారం జరిగిన దినంగా గుర్తింపు ఇచ్చాడు. అందుకే ఈ రోజు "త్రిపుర పౌర్ణమి"గా కూడా పిలుస్తారు. త్రిపురాసురులు దైవ మార్గం మరిచి అధర్మానికి లోనైనపుడు, భగవంతుడు శివుడు పాశుపతాస్త్రంతో వారి మదాన్ని భస్మం చేశాడు. ఆ సంహారం అనంతరం భగవంతుడు శాంత స్వరూపుడై, ప్రపంచాన్ని కాపాడిన క్షణమే కార్తీక పౌర్ణమి.

ఈ రోజు దీపారాధన, గంగస్నానం, రుద్రాభిషేకం, విరాట్ హారతి వంటి ఆచారాలు అత్యంత పవిత్రంగా జరుపు కుంటారు. భక్తులు నదీతీరాలు, ఆలయాలు, గోపురాలు, ఇళ్ళను దీపాలతో అలంకరిస్తారు. ప్రతి దీపం ఒక ఆత్మలోని జ్ఞానకాంతిని సూచిస్తుంది. ఈ దీపాలు వెలిగించడం అంటే అజ్ఞానం, లోభం, మోహం అనే మూడు తిమిరాలను తొలగించడం. విశ్వానికి కాంతి ఇచ్చిన సూర్యుడు ఒక దివ్య శక్తి అయితే, మన అంతరాత్మలోని దీపం మరొక శక్తి. సనాతన ధర్మం మనకు నేర్పినది – బయట వెలుగు కంటే లోపల వెలుగు గొప్పది. కార్తీక పౌర్ణమి రోజున నది స్నానం, తులసి పూజ, దీపదానం చేయడం వల్ల పాపాలు నశించి, పుణ్యఫలం లభిస్తుంది. ఆ రోజు భక్తులు ఉపవాసం ఉండి, శివాలయాలలో జాగరణ చేయడం ద్వారా దేహాన్ని పవిత్రం చేసుకుంటారు.పురాణముల ప్రకారం ఈ రాత్రి చంద్రుడు సంపూర్ణ కాంతితో ప్రకాశిస్తాడు. ఆ కాంతి మన మనసుకు, మన చిత్తానికి, మన జీవన తాత్పర్యానికి ప్రతీక. కార్తీక పౌర్ణమి మనిషికి ఆత్మసాక్షాత్కారం చేసే అవకాశమిచ్చే రాత్రి. మనసులోని ఆందోళన, భయము, స్వార్థము తొలగించి, సమానతా భావాన్ని



నింపుతుంది.ఈ రోజు దానం చేయడం అత్యంత శ్రేష్ఠమైన కర్మ. అన్నదానం, వస్త్రదానం, దీపదానం ఇవన్నీ మన సమాజానికి సమానత్వం నేర్పే పావన విధులు. సనాతన ధర్మం ప్రకారం దానం అంటే కేవలం ఇవ్వడమే కాదు, మన లోని మదాన్ని, స్వార్థాన్ని విడిచిపెట్టడము కార్తీక పౌర్ణమి రోజున భగవంతుని స్మరించి, ప్రతి ఇల్లు ఒక ఆలయమై, ప్రతి దీపం ఒక మంత్రమై, ప్రతి మనసు ఒక భక్తియాగమై వెలగాలి. ఈ రోజు వెలిగించే దీపం మనలోని ఆత్మజ్యోతి శాశ్వతంగా ప్రకాశించాలన్నదే సనాతన ధర్మం బోధ.మన పూర్వీకులు చెప్పినట్లుగా, ఈ పవిత్ర రాత్రి భగవంతునికి సమర్పించిన ప్రతి దీపం మన పాపాలను నశింపజేస్తుంది, ప్రతి ప్రార్థన మనలోని అహంకారాన్ని కరిగిస్తుంది, ప్రతి శివనామస్మరణ మనను మోక్షపథంలో నడిపిస్తుంది. కాబట్టి, ఈ కార్తీక పౌర్ణమిని కేవలం పండుగగా కాకుండా, ఒక ఆత్మపరిశీలన దినంగా భావిద్దాం. మనలోని చీకట్లను వెలుగుతో నింపుదాం. మన కర్మలతో సమాజాన్ని ప్రకాశింపజేద్దాం. ఇదే సనాతన ధర్మం సారాంశం వెలుగు పంచడం, చీకట్లను తొలగించడం, శాంతి, సమానత్వం, ప్రేమతో జీవించడం ఇదే కార్తీక పౌర్ణమి విశిష్టత.

## సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు

చొప్పదండి, నవంబర్ 5 (ప్రజా జ్యోతి):
చొప్పదండి పట్టణంలోని సాయిబాబా మందిరంలో పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 6:30 గంటలకు అభిషేకం, 12 గంటలకు మధ్యాహ్నం హారతి, అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు ప్రత్యేక పల్లకి సేవ, మధ్యాహ్నం 1గం.కు అన్న ప్రసాద వితరణ చేశారు.



కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులతోపాటు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.

## జూబ్లీహిల్స్ లో జోరుగా ప్రచారం

### కోనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

కొనరావుపేట: నవంబర్.05(ప్రజా జ్యోతి)
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి కొనరావుపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం



నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు జూబ్లీహిల్స్ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు వివరించారు ఇందులో కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా సింగిల్ విండో చైర్మన్ బండ నరసయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా ఏఎంసి వైస్ చైర్మన్ ప్రభాకర్ మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు సీనియర్ నాయకులు రవీందర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మానుక సత్యం సుంకరి రెడ్డి పాల్గొన్నారు

# సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు పిలుపునిస్తాం

## ఈ నెల 6,8న జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి

## ఎస్ సి సి డబ్ల్యూ అదనపు ప్రదాన కార్యదర్శి మిరియాల రంగయ్య

సత్తుపల్లి నవంబర్05(ప్రజా జ్యోతి)
సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని,లేకుంటే సమ్మెకు పిలుపునిస్తామని అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య యాజమాన్యాని హెచ్చరించారు.
సింగరేణి గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ,సత్తుపల్లి కేంద్రంగా నడుస్తున్న సింగరేణిలో కార్మికులు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని,వాటిని తక్షణమే పరిష్కారం చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ లో చాలాకాలంగా ఉన్న డిపెండెంట్ లకు ఉద్యోగ నియామకాల పత్రాలు వెంటనే జారీ చేయాలని కోరారు.,అదేవిధంగా మెడికల్ బోర్డు పెట్టకుండా యాజమాన్యం కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. రీజియన్ లో ఉన్న వికె కోల్ మైన్ లో సింగరేణి కార్మికుల ద్వారానే బొగ్గును వెలికి తియ్యాలని తెలిపారు, పెండింగ్ లో ఉన్న మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని,సి అండ్ ఎండి స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో ఒప్పుకున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈ 6న అన్ని మైన్స్, డిపార్ట్మెంట్స్ వద్ద జరిగే నిరసన కార్యక్రమాలతో పాటు , 8న జీఎం కార్యాలయాల వద్ద జరిగే భారీ ధర్నాకు కార్మికులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. సింగరేణి కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సొంతింటి కల నెరవేర్చి ప్రతి కార్మికుడికి 200వందల గజాల స్థలం తో పాటు రూ.30లక్షలు వడ్డీలేని రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిస్మిస్ అయిన ఉద్యోగులకు మళ్లీ ఒక అవకాశంగా ఉద్యోగాలు కల్పించాలని,సింగరేణి యాజమాన్యం ఇచ్చిన 150 మస్టర్లు చెయ్యాలనే నిబంధన సర్క్యులర్ ను వెంటనే ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిచిన నాటి నుండి కార్మికుల పక్షాన నిలబడి అనేక కార్మికుల సమస్యలు పరిష్కరించిందన్నారు. రానున్నరోజుల్లో కూడా



సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కార్మికులు హక్కుల సాధనలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు,అనంతరం సత్తుపల్లి కి మొట్టమొదటగా జీఎం గా పదవి బాధ్యతలు చేపట్టిన చింతల శ్రీనివాస్ ని గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆధ్వర్యం లో పుష్పగుచ్చం అందజేసి ,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి,సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, సత్తుపల్లి కార్యదర్శి సుధాకర్ సముద్రాల, సీనియర్ నాయకులు దండు ఆదినారాయణ,బీమయ్య,సూర్యప్రకాష్,నర్సింహా రావు,భరణి, చారి, నరేందర్, బి సుధాకర్,బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులు కృషి చేయాలి

## ప్రెస్ క్లబ్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ అనుమోలు భాస్కరరావు రిటైర్డ్ ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరరావు.

మధిర ప్రజా జ్యోతి
ప్రజాక్షేత్రంలో నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నీతి నిజాయితీ నిబద్ధత తో జర్నలిస్టులు పనిచేయాలని అప్పుడే ప్రజాక్షేత్రంలో జర్నలిస్టులకు గౌరవ ఉంటుందని రిటైర్డ్ ఎంఈఓ అనుమోలు భాస్కరరావు రిటైర్డ్ ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరరావు







పేర్కొన్నారు. బుధవారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జీవి అధ్యక్షతన జరిగిన ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సమాజంలోని ఫోర్త్ ఎస్టేట్ గా జర్నలిస్టులకు కీలకమైన పాత్ర ఉందని ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై ప్రశ్నించి ప్రజల సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులు కృషి చేయాలని సూచించారు. అదే విధంగా రిటైర్డ్ ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టులు నిరంతరం ప్రజా సమస్యల గురించి తెలుసుకోవాలని, కొంతమంది జర్నలిస్టులు జర్నలిజం డిప్లమా లాంటి కోర్సులు చేసి జర్నలిజం పట్ల మరింత అవగాహన పెంచుకోవాలని సూచించారు. మధిర నియోజకవర్గ కేంద్రంలో జర్నలిస్టులకు ఒక కార్యాలయం ఏర్పాటు చేసి ప్రజా సమస్యల కోసం పనిచేస్తున్న మధిర మెయిన్ ప్రెస్ క్లబ్ కమిటీ ని ఈ సందర్భంగా అభినందించారు. ముందుగా మధిర ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ ను రిటైర్డ్ ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.అనంతరం ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభోత్సవానికి వచ్చిన ముఖ్య అతిథులను ప్రెస్ క్లబ్ కమిటీ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సెక్రెటరీ అరుణ్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు నాళ్ల శ్రీనివాసరావు గౌరవ సలహాదారులు తమ్మారపు బ్రహ్మం ప్రెస్ క్లబ్ కోశాధికారి కాకరపర్తి శ్రీనివాస రావు ఉప కోశాధికారి శ్రీధర్ ప్రచార కార్యదర్శి అర్జున్ ఉపాధ్యక్షులు వంగూరు గోపి లిక్కి రవీందర్ సహాయ కార్యదర్శిలు చల్ల నరసింహారెడ్డి వాసు సుధీర్ మహంకాళి వెంకట శ్రీనివాసరావు చారుగొండ్ల నరసింహ మూర్తి బాణాల శంకరాచారి, గౌతమ్ మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు భవిష్యత్‌పై ఉత్కంఠ

## నేటి విచారణ కీలకం

భద్రాచలం ,నవంబర్ 5,ప్రజాజ్యోతి :
భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు రాజకీయ భవిష్యత్తు ఏ దిశలో పయనించనుందన్న దానిపై ఆసక్తికర చర్చ సాగుతోంది.స్పీకర్ ఎదుట నవంబర్ 6న (ఈరోజు) ఆయన విచారణకు హాజరుకానుండటంతో, ఆయన ఇవ్వబోయే వివరణ కీలకంగా మారింది.బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ, గత కొద్ది రోజులుగా కాంగ్రెస్ సమావేశాల్లో చురుకుగా పాల్గొనడం, ప్రభుత్వ కార్యక్రమాల్లో యాక్టివ్‌గా కనిపించడం ఆయన రాజకీయ నిర్ణయాలపై సందేహాలను రేకెత్తిస్తోంది. తెల్లం వెంకట్రావు మాత్రం “ఇవి అన్నీభద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి కోసం మాత్రమే” చేస్తున్నానని స్పష్టం చేసినప్పటికీ, బీఆర్ఎస్ వర్గాలు మాత్రం ఇది పార్టీ వ్యతిరేక చర్యలకు సంకేతంగా అభిప్రాయ పడుతున్నారు .ఇదే సమయంలో, బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారన్న ఆరోపణలపై స్పీకర్ ఎదుట జరుగుతున్న విచారణ మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాల్సి ఉండటంతో, విచారణ వేగం పుంజుకుంది.తెల్లం వెంకట్రావు విచారణలో ఏ వివరణ ఇస్తారు?
ఆయన ఎమ్మెల్యే పదవి నిలుస్తుందా? లేక అనర్హత వేటు పడుతోందా ? అన్న ప్రశ్నల చుట్టూ రాజకీయ వర్గాల్లో ఊహాగానాలు



ఊపందుకున్నాయి.
కాంగ్రెస్ వర్గాలు ఆయనకు మద్దతు పలుకుతుండగా, బీఆర్ఎస్ వర్గాలు మాత్రం తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి.రాజకీయ విశ్లేషకుల అంచనా ప్రకారం
పదవి కోల్పోయినా, కాంగ్రెస్‌లో ఆయనకు కీలక స్థానమొకటి దక్కే అవకాశం ఉంది.దీని దృష్ట్యా తెల్లం వెంకట్రావు రాజకీయ లెక్కలు మార్చుకునే ప్రయత్నంలో ఉన్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ రాజకీయ సమీకరణల నేపథ్యంలో భద్రాచలం ప్రజలు మాత్రం “అభివృద్ధి నిలిచిపోతుందేమో”, “జిల్లాలో రాజకీయ అస్థిరత వస్తుందేమో” అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మొత్తానికి తెల్లం వెంకట్రావు తీసుకోబోయే నిర్ణయమే
ఆయన రాజకీయ భవిష్యత్తుకే కాకుండా,భద్రాచలం రాజకీయ ప్రగతికి టర్నింగ్ పాయింట్‌గా నిలవనుంది.

# నవంబర్ 7న జాబ్ మేళా నిర్వహణ

- జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్
- భారత్ హ్యుండాయ్ ప్రై. లిమిటెడ్,ఖమ్మం లో 24 ఖాళీలకు ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం భారత్ హ్యుండాయ్ ప్రై.లిమిటెడ్,ఖమ్మం నందు సేల్స్ కన్సల్టెంట్స్(మేల్)– 22, సర్వీస్ అడ్వయిజర్– 2 ఉద్యోగాలు కల్పించుటకు నవంబర్ 7న శుక్రవారం ఉదయం 10.00 గంటల నుండి మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కొండపల్లి శ్రీరామ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం,మధిర,సత్తుపల్లి, కొత్తగూడెం లలో పని చేసే విధంగా సేల్స్ కన్సల్టెంట్స్ (మేల్) పోస్టుకు ఏదేని డిగ్రీ, టూ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ గల 22 నుండి 30 వయస్సు కలిగిన యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 18 వేల రూపాయలు ఉంటుందని అన్నారు.సర్వీస్ అడ్వయిజర్ ఉద్యోగాల ఖాళీలకు డీజిల్ మెకానిక్/ బిటెక్ మెకానిక్ అర్హత గల 22 నుండి 30 సంవత్సరాల వయస్సు గల యువతీ,యువకులు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 12 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు.మొత్తం 24 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు అర్హత గల యువతీ, యువకులు హాజరు కావాలని, ఇతర వివరాలకు 7036902902 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలే నవీన్ యాదవ్ ను గెలిపిస్తాయి ఎమ్మెల్యే రాగమయి

## చేతి గుర్తుకే ఓటేద్దాం కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం ఎమ్మెల్యే

సత్తుపల్లి నవంబర్05(ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలు నవీన్ యాదవ్ ను గెలిపిస్తాయని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో భాగంగా ఆమె వెంగళరావు నగర్ డివిజన్లో కాంగ్రెస్ అభ్యర్థి అయిన నవీన్ యాదవ్ గెలుపునకు ప్రచారం మొదలుపెట్టారు. షాప్ టు షాప్ తిరుగుతూ, ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ,కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే భవిష్యత్తు బంగారమేనని వివరించారు. షాపులలో యజమానుల దగ్గరికి వెళ్లి అభివృద్ధికి కాంగ్రెస్ తిరిగి లేదని ప్రతి ఒక్కరు చేతి గుర్తుపై ఓటు వేసి నవీన్ యాదవ్ ని గెలిపించాలని ప్రచారం చేశారు. ఈనెల 11న





జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేయాలని ముమ్మరంగా ప్రచారం చేశారు. పార్టీ ఏర్పడి అనతి కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ జడ్పీ చైర్మన్ సరిత, కామారెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ ఇందుప్రియ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో ఉన్నారు.

# జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :
జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు సరికాదని, సమాజంలో అవినీతి వ్యతిరేకంగా, అక్రమాలకు వ్యతిరేకంగా రాసే హక్కు జర్నలిస్టులకు ఉందని ఆ హక్కును కాలరాసే హక్కు ఏ ఏ శక్తులకు లేదని సీపీఐ 28వ డివిజన్ సెక్రెటరీ బియ్యాల రాజు అన్నారు. విలేకరులు వార్తలొస్తే వారి చేతులు కాళ్లు



నరికేస్తామని కొంతమంది కుసంస్కారహీనులు మాట్లాడిన తీరును పలువురు మేధావులు, రాజకీయ పార్టీలు నాయకులు తో పాటు అధికారులు సైతం ఖండిస్తున్నారు. బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ నందు సిపిఐ, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులపై వ్యాఖ్యలకు నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ... ‘మీడియా స్వేచ్ఛను హరించడాన్ని , ప్రతి ఒక్కరు ఖండించాలని ఆయన అన్నారు. సమాజంలో జర్నలిస్టులకు నాలుగవ స్థానం ఉందని అటువంటి స్థానం ఉన్న విలేకరులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం కొత్త తరహా విధానానికి దారితీస్తుందని ఆయన విమర్శించారు. ‘దాడులకు పాల్పడేలా వ్యవహరించిన వారిపై కఠినంగా శిక్షించాలన్నారు. ప్రభుత్వాలు విలేకరుల హక్కులకు రక్షణ కల్పించాలనీ ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన లో ఏఐవైఎఫ్ యువజన సంఘం 28,29,30వ డివిజన్ నాయకులు మిరియాల నరుణ్ తేజ్, అక్కినపల్లి దేవయ్య, పానమాకుల కృపాకర్, యువజన సంఘం సభ్యులు హనే, టేకుమట్ల ప్రభాకర్, బాబి, నాగేంద్రబాబు, సంపత్, సిపిఐ సోషల్ మీడియా ఇంచార్జ్ రెబ్బగొండ్ల గోపి తదితరులు ఉన్నారు.

# పత్తిపై ఆంక్షలు ఎత్తివేయాలని రైతుల డిమాండ్.

## “చలో కలెక్టరేట్” నవంబర్ 10న సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పిలుపు.

పాల్వంచ రూరల్,నవంబర్ 5(ప్రజా జ్యోతి):
పత్తిపై ప్రభుత్వం విధించిన ఆంక్షలను తక్షణమే ఎత్తివేయాలని, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 10న భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్ వద్ద “చలో కలెక్టరేట్–ధర్నా” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పాల్వంచ మండలం రేగులగూడెం, చంద్రాలగూడెం గ్రామాల్లో కరపత్రాలతో విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాన్ని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ రాములమ్మ,డివిజన్ నాయకుడు ఎం. వెంకటేశ్వర్లు నేతృత్వం వహించారు.
వీరు మాట్లాడుతూ “సామ్రాజ్యవాద దేశమైన అమెరికాతో ఒప్పందాల పేరుతో కేంద్ర ప్రభుత్వం మన దేశ రైతులను నష్టపరుస్తోంది.పత్తిపై ఆంక్షలు పెట్టడం వల్ల ఎకరానికి ఐదు క్వింటాలకే కొనుగోలు పరిమితి విధించడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము” అని తెలిపారు.
తుఫానులతో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి ₹25,000 నష్టపరిహారం చెల్లించాలని,పత్తి చింతాకు ₹10,000,వరికి ₹3,000,మొక్కజొన్నకు ₹3,000 ధర నిర్ణయించి ప్రభుత్వ మార్కెట్లలోనే కొనుగోలు



చేయాలని డిమాండ్ చేశారు.అలాగే,పత్తి కొనుగోలుకు బ్లాక్‌లవారీగా ఏర్పాటు చేసిన కౌంటర్లను రద్దు చేయాలని, తూకం–తరుగు–హమాలీ పేర్లతో రైతులను మోసం చేసే దళారులను నియంత్రించాలని కోరారు.పంటలు నష్టపోయిన రైతుల సొసైటీ రుణాలు రద్దు చేసి,తిరిగి కొత్త రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.
“అన్నం పెట్టే రైతు నేడు అప్పుల బారిన పడి తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాడు.రైతాంగ సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగుతుంది” అని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాజయ్య, నరసింహ,సుగుణ,మల్లేష్,రాములు, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు

# గిరిజన ఉద్యమ నేత గుగులోత్ ధర్మనాయక్ ద్వితీయ వర్ధంతి.

## విగ్రహ స్థూప ఆవిష్కరణ,ఘనంగా నివాళులు.

పాల్వంచ టౌన్,నవంబర్ 5 (ప్రజా జ్యోతి):
గిరిజన సంఘ ఉద్యమ నేత,సిపిఎం నాయకుడు అమర జీవి కామ్రేడ్ గుగులోత్ ధర్మనాయక్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా సుజాతనగర్



మండలం మంగపేట బంజారాల విజయ స్తూపం చౌరస్తా వద్ద ఆయన విగ్రహ స్థూపాన్ని ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా నంగారభేరి లంబాడి హక్కుల పోరాట సమితి భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ కుశ నాయక్, ఎర్త్ గ్రీన్ వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య రమేష్ రాథోడ్,సేవాలాల్ సేన యువజన జిల్లా అధ్యక్షుడు బానోత్ భరత్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు గుగులోత్ బద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.వీరు మాట్లాడుతూ గుగులోత్ ధర్మనాయక్ లంబాడీ,గిరిజన హక్కుల కోసం పార్టీలకు అతీతంగా ఎన్నో ఉద్యమాలు చేశారు.ఆయన నడిచిన దారిలో మేము సైతం జాతి కోసం నిలబడతాం అని సంకల్పబద్ధంగా తెలిపారు.

**ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాలు, లంబాడీ యువజన నాయకులు, ప్రజాప్రతినిధులు,స్థానిక ప్రజలు భారీగా పాల్గొన్నారు.**

# 5బి బోర్ హోల్స్ పరిశీలించిన ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్

కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 5 – ప్రజాజ్యోతి:



పీవీకే 5 గని పరిధిలో గని నుండి సుమారు మూడు నుండి నాలుగు కిలోమీటర్ ల దూరంలో దట్టమైన అడవిలో నాలుగు బోర్ హోల్స్ ను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ బోర్ హోల్స్ నుండి ఫిల్టర్ బెడ్ కు నీటిని తీసుకొని కాలనీలకు సరఫరా చేస్తారు. ఆ బోర్ హోల్స్ వద్ద సరిపడ సిబ్బందిని ఏర్పాటు చేయకపోవడం వల్ల ఒంటరిగా పనిచేసే కార్మికులు బిక్కు బిక్కుమంటూ భయం భయంగా డ్యూటీలు చేయవలసి వస్తున్నది. గని యాజమాన్యం గాని, ఎస్ &పీసీ డిపార్ట్మెంట్ వారు గాని సరిపడ మ్యాన్ పవర్ ను ఏర్పాటు చేయాలనీ ఐ ఎన్ టీ యు సి యూనియన్ ద్వారా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్ ను కోరడం జరిగినది. అదేవిదంగా గనిలో కార్మికులు ఎదురుకొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మేనేజర్ ను కోరడం జరిగినది. అదేవిదంగా1 పీవీకే 5పరిధిలో అడవిలో ఏర్పాటు చేసిన 5బి బోర్ హోల్స్ పరిశీలించిన ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్.
పీవీకే 5 గని పరిధిలో గని నుండి సుమారు మూడు నుండి నాలుగు కిలోమీటర్ ల దూరంలో దట్టమైన అడవిలో నాలుగు బోర్ హోల్స్ ను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ బోర్ హోల్స్ నుండి ఫిల్టర్ బెడ్ కు నీటిని తీసుకొని కాలనీలకు సరఫరా చేస్తారు. ఆ బోర్ హోల్స్ వద్ద సరిపడ సిబ్బందిని ఏర్పాటు చేయకపోవడం వల్ల ఒంటరిగా పనిచేసే కార్మికులు బిక్కు బిక్కుమంటూ భయం భయంగా డ్యూటీలు చేయవలసి వస్తున్నది. గని యాజమాన్యం గాని, ఎస్ &పీసీ డిపార్ట్మెంట్ వారు గాని సరిపడ మ్యాన్ పవర్ ను ఏర్పాటు చేయాలనీ ఐ ఎన్ టీ యు సి యూనియన్ ద్వారా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్ ను కోరడం జరిగినది. అదేవిదంగా గనిలో కార్మికులు ఎదురుకొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మేనేజర్ ను కోరడం జరిగినది. వెంటనే స్పందించిన మేనేజర్ ట్రామింగ్ పనులకు వెళ్ళే కార్మికుల సమస్యలు, అదేవిదంగా బోర్ హోల్స్ వద్ద సరిపడ మ్యాన్ పవర్ ను త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగినదిఅదేవిదంగా 5బి బోర్ హోల్స్ వద్ద పనిచేసే ఆపరేటర్స్ కు పని ప్రదేశాలకు వెళ్లే రోడ్ ను మరమ్మతులు చేయాలనీ, ఆపరేటర్స్ వుండే షెల్టర్ లో గేట్ లు ఫ్యాన్ లు ఏర్పాటు చేయాలనీ కోరడం జరిగినది.వెంటనే స్పందించిన మేనేజర్ ట్రామింగ్ పనులకు వెళ్ళే కార్మికుల సమస్యలు, అదేవిదంగా బోర్ హోల్స్ వద్ద సరిపడ మ్యాన్ పవర్ నుమరియు వారికి వసతులకేను త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఐ ఎన్ టీ యు సి నాయకులు ఎండీ రజాక్ వైస్ ప్రెసిడెంట్, చిలక రాజయ్య, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# సరిహద్దు మార్గాల్లో గంజాయి రవాణాపై నిఘా

## 51.900 కిలోల సీజ్

భద్రాచలం ,నవంబర్ 5,ప్రజాజ్యోతి :
రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్, మత్తు పదార్థాల రవాణాపై నిఘా పెంపులో భాగంగా ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ శ్రీ శాన్వాస్ కాసిం, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు నవంబర్ 4 నుండి 8 వరకు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్–ఒడిశా–ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు మార్గమైన భద్రాచలం ప్రాంతంలో గంజాయి రవాణాను అడ్డుకునేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎన్ఫోర్స్‌మెంట్ బృందం విస్తృత నిఘా పెట్టింది. జిల్లా ఎన్ఫోర్స్‌మెంట్ టీమ్ హెడ్ శ్రీ జి. గణేష్, అసిస్టెంట్ కమిషనర్, మరియు డిప్యూటీ కమిషనర్ శ్రీ జి. జనార్ధన్ రెడ్డి గారి పర్యవేక్షణలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీ కె. తిరుపతి, ఎస్సై శ్రీహరి రావు ఆధ్వర్యంలోని బృందం కూనవరం రోడ్డులోని ప్రాంతీయ రవాణా కార్యాలయం ఎదుట వాహన తనిఖీలు నిర్వహించింది.ఈ తనిఖీల్లో కేరళ రాష్ట్రానికి చెందిన నజీర్ పుతియా వేటిల్, జకారియా పారాయిల్ టాటా పంచ్ కారులో అక్రమంగా 30.600 కిలోల ఎండు గంజాయి తరలిస్తుండగా పట్టుబడ్డారు. వారి వద్ద మూడు మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు.అంతేకాక, మరో వ్యక్తి కె. రవి (పరారీలో ఉన్నాడు) యమహా బైక్‌పై 21.300 కిలోల గంజాయి రవాణా చేస్తూ ఆపరేషన్‌ను గమనించి వాహనం, గంజాయి వదిలేసి పరారయ్యాడు.మొత్తం 51.900 కిలోల గంజాయి స్వాధీనం చేసినట్లు ఎస్సై శ్రీహరి రావు తెలిపారు. ఈ తనిఖీల్లో సిబ్బంది బాలు, సుధీర్, హరీష్, వెంకట్, హనుమంతరావు, విజయ్ కుమార్ పాల్గొన్నారు.సంబంధిత కేసు తదుపరి విచారణను భద్రాచలం పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ శ్రీమతి రహిమునిస బేగం చేపడుతున్నట్లు పేర్కొన్నారు



# డొనాల్డ్ ట్రంప్ పార్టీకి గట్టి షాక్

మొదటిపేజీ తరువాయి..

అభ్యర్థిగా నిలిచారు. తాజాగా జరిగిన మేయర్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ గవర్నర్ ఆండ్రూ క్యూమోపై మమ్దానీ విజయం సాధించారు. ఒక ఉన్నత కుటుంబం నుంచి స్వయం



ప్రకటిత ప్రజాస్వామ్య సోషలిస్ట్ అయిన మమ్దానీ భారత సంతతికి చెందిన తల్లిదండ్రులకు ఉగాండాలో జన్మించాడు. ఏడేళ్ల నుంచి అమెరికాలో ఉంటున్నారు. 2018లో సహజ పౌరసత్వం పొందారు. మరోవైపు వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్ రేసులో భారత సంతతికి చెందిన డెమోక్రటిక్ అభ్యర్థిని గజాలా హాష్మీ విజయం సాధించారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి జాన్ రీడ్‌పై భారీ మెజారిటీతో గెలుపొందారు. హాష్మీ 15వ సెనెటోరియల్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వర్జీనియా సెనేట్‌లో పనిచేసిన మొదటి ముస్లిం, తొలి దక్షిణాసియా అమెరికన్ గజాలా. ఇలా న్యూయార్క్ నగర మేయర్ పదవికి జరిగిన ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీకి చెందిన జొహ్రాన్ మమ్‌దానీ గెలిచి చరిత్ర సృష్టించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎత్తులను చిత్తు చేస్తూ 34 ఏళ్ల జొహ్రాన్ మేయర్ గా విజయం సాధించారు. ఈ పదవి దక్కించుకున్న తొలి భారత–అమెరికన్ ముస్లిం ఈయనే. భారతీయ మూలాలున్న మమ్‌దానీ మరెవరో కాదు.. బాలీవుడ్ ప్రముఖ దర్శకురాలు మీరా నాయర్ కుమారుడే. జొహ్రాన్ మమ్‌దానీ 1991 అక్టోబరులో ఉగాండాలోని కంపాలాలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులిద్దరూ భారత మూలాలున్న వ్యక్తులే కావడం విశేషం. తల్లి మీరా నాయర్ పంజాబీ హిందూ మహిళ. భారత దిగ్గజ దర్శకుల్లో ఆమె ఒకరు. 'సలామ్ బాంబే', 'మాన్‌సూన్ వెడ్డింగ్' వంటి ప్రముఖ చిత్రాలతో అంతర్జాతీయంగా గుర్తింపు పొందారు. తండ్రి మహ్మద్ మమ్‌దానీ గుజరాతీ ముస్లిం. బాంబేలో జన్మించిన మహ్మద్ మమ్‌దానీ ఆ తర్వాత ఉగాండాకు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. ఈయన విద్యావేత్త. జొహ్రాన్ మమ్‌దానీకి ఐదేళ్ల వయసు ఉన్నప్పుడు ఆయన కుటుంబం దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్‌కు మారింది. ఆ తర్వాత రెండేళ్లకే న్యూయార్క్‌కు మకాం మార్చి అక్కడే స్థిరపడింది. సైన్స్, ఆఫ్రికన్ స్టడీస్‌లో జొహ్రాన్ మమ్‌దానీ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. జొహ్రాన్ మమ్‌దానీ రాజకీయ విజయాల వెనుక తల్లిదండ్రుల పాత్రే ఎక్కువ. ముఖ్యంగా తల్లి మీరా నాయర్ జీవితం నుంచే ఆయన ఎన్నో పాఠాలు నేర్చుకున్నారు. నాలుగు దశాబ్దాల తన సుదీర్ఘ కెరీర్‌లో ఆమె ఎన్నో ఎత్తుపల్లాలు చూశారు. సంప్రదాయ వాద, మూస సిద్ధాంతాలను సవాల్ చేస్తూ ముందుకుసాగారు. తన జీవిత అనుభవాలను ఒక్కగానొక్క కొడుకు జొహ్రాన్‌కు పాఠాలుగా చెప్పారు. 'మన కథలను తర్వాతి తరానికి మనం చెప్పకపోతే ఇంకెవరు చెబుతారు' అనేది ఆమె సిద్ధాంతం. ఆమె చెప్పిన కథలే జొహ్రాన్ రాజకీయ ప్రయాణానికి మూలస్తంభాలుగా నిలిచాయి. అణచివేతకు గళమెత్తాల్సిందే అనే నినాదంతో జొహ్రాన్ రాజకీయాల్లోకి వచ్చారు. 2020లో తొలిసారి న్యూయార్క్ అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఇప్పుడు న్యూయార్క్ నగర మేయర్‌గా విజయం సాధించి మరో చరిత్ర సృష్టించారు. మమ్‌దానీ విజయం అధ్యక్షుడు ట్రంప్ పాలనకు గట్టి ఎదురుదెబ్బగా మారింది. ఈ ఎన్నికల్లో ఆయనను అడ్డుకునేందుకు రిపబ్లికన్ నేతలు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించ లేదు. రిపబ్లికన్ల విధానాలను తీవ్రంగా వ్యతిరేకించే మమ్‌దానీ.. తన ప్రచారంలో పదునైన విమర్శలతో ఓటర్లను ఆకట్టుకున్నారు. దీంతో ట్రంప్ స్వయంగా రంగంలోకి దిగాల్సి వచ్చింది. మమ్‌దానీ ఎన్నికల్లో గెలిస్తే న్యూయార్క్ సిటీకి ఫెడరల్ సాయం అందదని ఓ దశలో అధ్యక్షుడు హెచ్చరించారు కూడా..! యూదు వ్యతిరేకి అంటూ రిపబ్లికన్లు ఆయనపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. వాటన్నింటికి ఎదురొడ్డి నిలిచిన మమ్‌దానీ.. ఓటర్ల దృష్టిని ఆకర్షించడం పైనే ప్రధానంగా దృష్టిపెట్టారు. ఉచితాలు, హామీలతో ప్రచారం చేశారు. అవన్నీ కలిసొచ్చి మమ్‌దానీ విజయం సాధించారు.

## బాటిల్ ధర 100 రూపాయలా!?

మొదటిపేజీ తరువాయి..

కాఫీ ధర 700 రూపాయలు ఉంటోంది. సాధారణ, మధ్య తరగతి కుటుంబాలు మల్టీప్లెక్స్‌లకు వెళ్లే పరిస్థితి కనిపించటం లేదు. దీన్ని దృష్టిలో పెట్టుకుని మల్టీప్లెక్స్‌లపై భారత అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. అత్యధిక ధరలు ఇలానే కొనసాగితే సినిమా హాళ్లు మూసుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది. మల్టీప్లెక్స్‌లలోని టికెట్ రేట్లు 200 రూపాయల వద్ద ఉండాలని



కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిపై మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాతో పాటు మరికొంతమంది హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ప్రభుత్వ నిర్ణయంపై స్టే విధించింది. కానీ.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా అమ్మే ప్రతీ టికెట్‌కు సంబంధించిన ఆడిటబుల్ రికార్డ్స్ మెయిన్‌టేన్ చేయాలని ఆదేశించింది. అంతేకాదు.. ఆఫ్‌లైన్‌లో టికెట్ కొనే వారి నుంచి ఐడీ ప్రూఫ్ తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు నిర్ణయంపై ఓ పిటిషన్ వేసింది. ఆ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహ్తా బెంచ్ తాజాగా విచారణ జరిపింది. ఇఃుచారణ సందర్భంగా జస్టిస్ విక్రమ్ నాథ్ మాట్లాడుతూ.. 'మీరు వాటర్ బాటిల్‌కు 100 రూపాయలు, కాఫీకి 700 రూపాయలు తీసుకుంటున్నారు' అని అన్నారు. ఇందుకు మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తరఫున కేసు వాదిస్తున్న అడ్వకేట్ ముకుల్ రోహత్గీ స్పందిస్తూ.. 'తాజ్ హోటల్‌లో కాఫీకి 1000 రూపాయలు తీసుకుంటున్నారు. మరి మీరు ఆ రేట్‌ను ఫిక్స్ చేస్తారా?' అని అడిగారు. ఇందుకు విక్రమ్ నాథ్ బదులిస్తూ.. 'ఈ రేట్లు స్థిరంగా ఉండాలి. సినిమా రంగం రోజురోజుకు దెబ్బ తింటోంది. ఇలాంటి సమయంలో జనం వచ్చి సినిమాను ఎంజాయ్ చేసేలా రేట్లు ఉండాలి. లేకపోతే సినిమా హాళ్లు ఖాళీగా ఉండాల్సి వస్తుంది' అని అన్నారు. ముకుల్ స్పందిస్తూ..'కర్ణాటక హైకోర్టు తీసుకున్న నిర్ణయం సరైనది కాదు. ఆఫ్‌లైన్‌లో టికెట్ కొనే వారి నుంచి ఐడీ ప్రూఫ్ తీసుకోమంటే ఎలా?. ఐడీ కార్డులు పెట్టుకుని థియేటర్లకు ఎవరు వస్తారు?' అని ప్రశ్నించారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## కోర్టు తీర్పుల సాకుతో కొర్రీలు పెట్టడం సరికాదు
## ప్రభుత్వానికి గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 05: ( ప్రజా జ్యోతి)
కోర్టు తీర్పులతో సంబంధం లేకుండా జర్నలిస్టులకు ప్రభుత్వం వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ విజ్ఞప్తి చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వకపోవడం విచారకరమని పలువురు సీనియర్ జర్నలిస్టులు అన్నారు. బుధవారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలు, సుప్రీం కోర్టు తీర్పు, ప్రభుత్వ వైఖరి తదితర అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీకి స్థలం




కేటాయించాలని సమావేశం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతూ తీర్మానించింది. ఈ సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, సీనియర్ జర్నలిస్టులు షోయబుల్లా ఖాన్, సారంగపాణి, పులిపలుపుల ఆనందం,వల్లాల జగన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య చాలా ఏళ్లుగా పెండింగ్ లో ఉందని,గత ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించకుండా తీరని అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. గ్రేటర్ సొసైటీలో ఉన్న దాదాపు 1350 మంది జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం చాలా ఏళ్ళుగా ఎదురుచూస్తున్నారని, ఇంటి స్థలం పొందకుండానే చాలా మంది చనిపోతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, పలువురు మంత్రులను కలిసి పలుమార్లు విన్నవించినప్పటికీ స్థలం కేటాయింపునకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా ప్రభుత్వం చేతులెత్తేసిందని అన్నారు. ప్రత్యామ్నాయ జీవోల ద్వారా జర్నలిస్టు సొసైటీలకు స్థలాలు ఇవ్వాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. అంతకుముందు సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ నివేదిక సమర్పించారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు తీగవరపు శాంతి, నాగవాణి, సొసైటీ కోశాధికారి తన్నీరు శ్రీనివాస్, డైరెక్టర్లు యర్రమిల్లి రామారావు, భాస్కర్ రెడ్డి, గజ్జల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్ డబ్ల్యూజే స్ఫూర్తితో జర్నలిస్టుల సమస్యలపై పోరాటం

## హైదరాబాద్ లో ఘనంగా వజ్రోత్సవ వేడుకలు

హైదరాబాద్,నవంబర్ 05:ఐ ( ప్రజా జ్యోతి)
దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల




కోసం పోరాడిన ఘన చరిత్ర ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ డబ్ల్యూజే) సంఘానిదే అని పలువురు వక్తలు అన్నారు. ఈ సంఘం దేశంలోనే మొటమొదటి జర్నలిస్టు సంఘం అని వారన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే ఆవిర్భవించి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా బుధవారం హైదరాబాద్ లో చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వజ్రోత్సవ వేడుకలు జరిపారు. ఈ వేడుకల్లో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం,ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు చిర్రా శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొట్లపల్లి అశోక్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘం గత 75 సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై చేస్తున్న పోరాటాలను, సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ... ఐఎఫ్ డబ్ల్యూజే దేశంలోనే తొలి జర్నలిస్టు యూనియన్ అని 1950 అక్టోబర్ 28న ట్రేడ్ యూనియన్ గా ఏర్పడిందని అన్నారు. దేశవ్యాపితంగా 30 వేలకు పైగా జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని, దేశంలోనే 28 రాష్ట్రాలతో పాటు శ్రీలంక, నేపాల్, భూటాన్ తదితర పొరుగు దేశాల జర్నలిస్టు సంఘాలతో సంబంధాలు కలిగి జర్నలిస్టుల సమస్యలపై అంతర్జాతీయ స్థాయిలో కూడా పోరాటాలు చేస్తుందని తెలిపారు. జర్నలిస్టుల శ్రేయస్సు కోసం ఐఎఫ్ డబ్ల్యూజే కొన్ని ప్రధాన డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తున్నదని, ప్రధానంగా జర్నలిస్టుల రక్షణ చట్టం, జర్నలిస్టులకు అవసరమైన సంక్షేమ పథకాలు, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం వంటి డిమాండ్ల సాధనకు పోరాటం చేస్తుందని అన్నారు. అమలు చేయాలి. దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యతను కొనసాగిస్తూ కనీస వేతనం కోసం వేజ్ బోర్డు అమలు చేయాలని కూడా డిమాండ్ చేస్తుందని చెప్పారు. అదేవిధంగా రాష్ట్రంలో జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులను అందించి అన్ని కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రులలో జర్నలిస్టులకు వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. రాష్ట్రంలో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్ డబ్ల్యూజే స్ఫూర్తితో డిమాండ్ల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఫెడరేషన్ నాయకులు పాండురంగారావు, బొల్లం శ్రీనివాస్,నాగవాణి, శ్రీనివాస్ గౌడ్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరి విద్యా..! ఎవరి నిధి..! ఎవరి పెత్తాలు..?

## నిబద్ధత ముసుగులో నిర్లక్ష్యానికి కొత్త నిర్వచనం! విద్యా నిధి సహాయం కోసం విద్యార్థుల ఎదురుచూపులు

మహబూబ్ నగర్ నవంబర్ 05 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )
జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి పేరు వినగానే “శాంతంగా, చట్టపరంగా, రూల్ ప్రకారం” పనిచేస్తుందని చెబుతారు.
కానీ ఆ నిబద్ధత వెనుక “నిర్లక్ష్యం” అనే నీడ దాక్కున్నదని పాలమూరు ప్రజల మాట! తన కెరీర్‌లో ఒక్క మచ్చకూడా పడకూడదనే క్రమంలో అడుగు వేస్తున్న కలెక్టర్ గారి ఈ జాగ్రత్త, ప్రజల సమస్యల పరిష్కారానికి మాత్రం జాప్యం అనే దెబ్బ కొడుతోందంటూ చర్చ మొదలైంది.

### విద్యా నిధి... కాగితం మీదే నిధి..!?

కస్టమ్స్ డిపార్ట్ మెంట్ లో గ్రూప్ 1 అదికారిగా పని చేసిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి విద్య కున్న ప్రాముఖ్యత ను గుర్తించి ఎంతో



ప్రతిష్టాత్మకంగా ఆలోచించి తన నియోజక వర్గంలో ప్రారంభించిన “విద్యానిధి పథకం” ఇప్పుడు “విద్యా నిరాశ నిధి”గా మారిపోయింది.
దాతలు డబ్బులు ఇస్తున్నారు, ప్రచారం పత్రికలలో మెరుస్తోంది,
కానీ విద్యార్థుల చేతికి మాత్రం ఒక్క రూపాయి చేరడం లేదు. “పేరుకే నిధి%ౄ% పనికే నిద్ర” అనే స్థితి నెలకొంది కలెక్టర్ గారి పెత్తరికం వల్ల.




ఇందుకు తాజా ఉదాహరణ జర్నలిస్టు శ్యాముల్ కూతురు ప్రియా మెడికల్ సీటు సాధించింది. ఇంటి ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్ చొరవతో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముందుకు వచ్చి రూ. 25,000 సహాయం ప్రకటించాడు. ఇంకా ఎంబిబిఎస్ పుస్తకాలు, హాస్టల్ ఫీజులు కోసం మరికొంత సహాయం కోరగా, “రెండు లక్షలు ఉంటే పది మందికి సహాయం చేయొచ్చు!” అంటూ ప్రకటన చేశాడు. ఇరవై అయిదు రోజులు దాటిపోయాయి కానీ “చెక్కు కనిపించదు, చెమట మాత్రం పడుతుంది!” అన్నట్లు అయిపోయింది. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది మాత్రం సూటిగా “కలెక్టర్ చేతికి వెళ్ళాలి సార్, సెక్షన్ సెక్షన్ దాటుతుంది, టైమ్ పడుతుంది” అంటున్నారు. అందుకే ఇప్పుడు ప్రజల నోటి మాట “అమ్మ పెట్టదు, అడక తినానియదు!” అన్నట్లు అయిపోయింది అని అనుకుంటున్నారు.

### విజయేందిర విజన్..!

మహబూబ్‌నగర్ జిల్లాలో పాలనా పరంగా ‘నిబద్ధత’ అనే పదం వినిపిస్తే వెంటనే గుర్తొచ్చే పేరు విజయేంద్ర బోయి. భవిషత్ విజన్ నిర్మాణం కోసం తన కెరీర్ అనే రోడ్డు మీద ఒక్క గులకరాయి కూడా ఉండకూడదనే జాగ్రత్తతో అడుగులు వేస్తున్నా, దానికి ప్రజల ప్రగతి రోడ్డు దెబ్బతింటోందంటే దానికి సమాధానం ఎవరు చెప్పాలి..? “తనకు మచ్చ రాకుండా చూసుకునే ప్రయత్నంలో ప్రజలకు మచ్చతెచ్చిన పాలన” అనేది ఇప్పుడు జిల్లా సర్కిల్‌లో చర్చ. ఎక్కడా “రిమార్క్” రాకూడదని, ఎక్కడా “రిపోర్ట్” చెడ్డగా ఉండకూడదని ఆచితూచి అడుగులు




వేస్తున్న కలెక్టర్ గారు, ప్రజల సమస్యల దారిలో మాత్రం ముళ్లు పెడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎలాంటి కాంట్రా వర్సిటీలకు సందు లేకుండా చట్ట ప్రకారం పని చేస్తున్న అని జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం పట్ల కుడా ఆచి తూచి అడుగులు వేస్తున్న విజయమ్మ తాను అనుకున్న పనులు మాత్రం కరెక్ట్ గా చేస్తుందననే విమర్శనాత్మక మైన ఆరోపణ కూడా కలెక్టర్ పైన ఉంది... కొన్ని ‘బరువున్న ఫైల్స్’ అధికారికంగా తన దగ్గరికి వచ్చినప్పటికీ అందులో తన కింద ఛాంబర్ లో పనిచేస్తున్న సిబ్బంది ఫైల్ పై ఒక గుర్తు పెట్టి పంపిస్తే ఆ పనులు శీఘ్రంగా జరుగుతున్నాయనే బాధిత కలెక్టరేట్ వర్గాల ఆరోపణలు సైతం ఉన్నాయి.

“బరువున్న ఫైల్స్” వేగంగా సంతకం అవుతున్నాయంటారు,
కానీ పేదవారి ఫైల్స్ అయితే “సమయం పడుతుంది” అన్న జవాబు రెడీగా ఉంటుంది. “వెన్నెల వసంతం వచ్చినా వేప చెట్టు తీపి ఇవ్వదు!” అదేలా%ౄ% మంచి పదవి వచ్చినా మంచి పరిపాలన వస్తుందనే గ్యారంటీ లేదు కదా! ప్రజల ప్రగతికి అడ్డం, పదవి రక్షణకే కడ్డం! నిబద్ధత పేరుతో ఆచితూచి అడుగులు వేస్తూ “ప్రజల పనులు ఆపి ఉంచే పాలన” నడుస్తున్నట్టు కనిపిస్తోంది. ఆచితూచి కాకుండా ఆపి ఉంచి అనే స్లోగన్‌నే ఇప్పుడు జిల్లా సిబ్బంది జపిస్తున్నారట. కలెక్టర్ తన పదవీ కాలం “మచ్చలేని పేజీ” కావాలని కోరుకుంటోంది, కానీ ప్రజల జీవితాల్లో మాత్రం “మచ్చలు” వేస్తున్న పాలన అనేది బాధాకరం. “పదవి అనేది ప్రజల సేవ కోసం%ౄ%పబ్లిసిటీ కోసం కాదు!” “విజయ%ౄ% యేందిరా..! ప్రజల పట్ల కాస్త మనసు పెట్టు%ౄ% పదవుల పట్ల అంత పట్టు వద్దు!”అని ప్రజలు ఇప్పుడు సూటిగా అడుగుతున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967